ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్ కార్యకలాపాలు

ANDHRA PRADESH
LEGISLATIVE COUNCIL DEBATES

అధికార నివేదిక

# OFFICIAL REPORT

**బుధ వారం, ఫిబ్రవరి 27, 2008**

**నాలుగవ సమావేశము, సంపుటము 3 నంబరు 1**

**సర్వజిత్ నామ సంవత్సర మాఘ బ. 6.**

**WEDNESDAY, THE 27th FEBRUARY, 2008**

**FOURTH SESSION, VOLUME 3, NO.1**

**8 PHALGUN, 1929 SE**

* * * * *

శాసన పరిషత్తు సచివాలయము
పబ్లిక్ గార్డెన్స్,
హైదరాబాద్ - 500 004.

**LEGISLATURE SECRETARIAT,
PUBLIC GARDENS,
HYDERABAD - 500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| చైర్మన్ | : | డా. ఎ. చక్రపాణి |
| డెప్యూటీ చైర్మన్ | : | శ్రీ మహ్మద్ జానీ |
| ఉపాధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ వాసిరెడ్డి. వరద రామారావు |
| | | శ్రీ బి. కమలాకర రావు |
| | | డా. రాయపాటి శ్రీనివాస్ |
| | | డా. మసాల పద్మజ |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| ప్రత్యేక కార్యదర్శి | : | శ్రీ కె. గోపాల కృష్ణయ్య |
| అదనపు కార్యదర్శి | : | శ్రీ ఎస్. రాజ సదారామ్ |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ ఎన్ అంజయ్య |
| | | శ్రీ డి. శివరావు |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ ఎం.వి.వి. సత్యానందం |
| | | శ్రీ పి. సీతారాములు |
| | | శ్రీ కె.ఎ. నరసింహరాజు |
| | | శ్రీ డి. నర్శింహులు |
| | | శ్రీ పి. సత్యనారాయణ |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ కె. సుభాష్ చంద్రబోస్ |
| | | శ్రీ డి. సత్యనారాయణ |
| | | శ్రీ ఎ. రాంరెడ్డి |
| | | శ్రీ టి. రాంచందర్ |
| | | శ్రీమతి వి. గిరిజాసుందరి |
| | | శ్రీ ఎస్. జయరాం |
| | | శ్రీ కె. సత్యనారాయణరావు |
| | | శ్రీ కె. జగన్నాధరావు |
| | | శ్రీ మహ్మద్ జహీరుద్దీన్ |
| | | శ్రీమతి ఎ. సాయి లక్ష్మి |
| | | శ్రీ ఎం. నాగూరామ్ |
| | | శ్రీమతి పి. సుబ్బమ్మ |
| | | శ్రీమతి ఎస్.ఎ. జ్యోతి |
| | | శ్రీ జి. వెంకట కృష్ణ |
| | | శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు |
| మార్షల్ | : | శ్రీ కె . సత్యనారాయణ రావు |
| చీఫ్ రిపోర్టర్ | : | ఎన్ . స్వతంత్ర కుమార్ |

* * * *

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు కార్యకలాపములు
# అధికార నివేదిక

## బుధ వారం, ఫిబ్రవరి 27, 2008

### విషయ సూచిక

1. సభా కార్యక్రమము :
వాయిదా తీర్మానము అనుమతి గురించి.

2. నక్షత్రపు గుర్తు గల ప్రశ్నలు – వాగ్రూప సమాధానాలు :

3. సభా కార్యక్రమము(కొనసాగింపు) :

4. నక్షత్రపు గుర్తు గల ప్రశ్నలు – వాగ్రూప సమాధానాలు(కొనసాగింపు) :

5. స్వల్ప వ్యవధి ప్రశ్నలు :

6. 311 వ నియమం క్రింద సభ దృష్టికి తేబడిన అంశములు
విషయం: I. నిజాం చెక్కెర ఫ్యాక్టరీని స్వాధీనం చేసుకోవడం గురించి
II. చేనేత కార్మికుల స్థితిగతుల గురించి

7. సభా సమక్షంలో ఉంచిన పత్రము :

8. 2008-09 సం. సాధారణ బడ్జెటు పై చర్చ (కొనసాగింపు) :

* * * * *

**ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు**

**బుధవారం, తేది 27 ఫిబ్రవరి, 2008**

**నాలుగవ సమావేశపు 13 వ రోజు**

**......**

( సభ ఉదయం 10 గంటలకు ప్రారంభమైనది. గౌరవ ఛైర్మన్ అధ్యక్ష స్థానం వహించారు.)

**సభా కార్యక్రమము**

**వాయిదా తీర్మానముల అనుమతి గురించి.**

శ్రీ పువ్వాడ నాగేశ్వర రావు : సార్, మేము అడ్జర్నుమెంటు మోషను ఇచ్చాము. రైల్వే బడ్జెటులో ఆంధ్రప్రదేశ్‌కు అన్యాయం జరిగింది. క్వశ్చనవర్ తర్వాత రైల్వేస్ గురించి స్పెషల్ మెన్షన్ ఇవ్వండి. అడ్జర్నుమెంటు మోషను ఇచ్చాం. ఈ సంవత్సరం రైల్వే బడ్జెటులో ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించినంత వరకూ ఏ ప్రాంతంలోనైనా కొత్తగా రైల్వే లైను వెయ్యడంలో గాని, కొత్త ట్రెయిన్ వేయడంలో గాని, స్పీడు పెంచడంలోగాని అన్యాయం జరిగిందని అన్ని పార్టీలూ ముక్త కంఠంతో చెబుతున్నాయి. అందువల్ల మీ ద్వారా ఆంధ్రప్రదేశ్‌కు న్యాయం జరగాలని ఒక రిజల్యూషన్ చేసి, ఒక రిప్రజెంటేషన్ చేస్తే బాగుంటుదనే అభిప్రాయం సార్.

(ఈ దశలో తెలుగుదేశం పక్షానికి చెందిన గౌరవ సభ్యులు అందరూ నోటికి అడ్డంగా నల్ల గుడ్డలు కట్టుకుని, ఛైర్మన్ పోడియం ముందుకు వచ్చి నేలపై కూర్చున్నారు.)

**నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు వాగ్రూప సమాధానాలు**

Qn.Nos. 121, 123, 124 &125

First question is postponed at the request of the Member.

MR.CHAIRMAN: Question No. 123 (782). As the Hon'ble Minister is not available in the House, it is postponed. Question No. 124 is postponed as the Member is not available in the House. Question No. 125 is withdrawn by the Member.

**సభాకార్యక్రమము (కొనసాగింపు)**

శ్రీ సిహెచ్. సీతారాములు : సార్, గౌరవ ప్రతిపక్ష సభ్యులు నిరశన తెలియజేస్తూ కూర్చున్నారు తమ ముందు.

MR.CHAIRMAN: Now Question No. 126 and 127 (965).

శ్రీ సిహెచ్. సీతారాములు: గౌరవ సభ్యులు నిరశన తెలియజేస్తూ అక్కడ కూర్చుంటే, ఎవరైనా చొరవ తీసుకోవాలి.

MR.CHAIRMAN: Whether you want me to proceed or not. I said that I have noticed it. మీరొచ్చి సాల్వ్ చెయ్యండి ప్రాబ్లెమ్‌ని. I will be happy if you can solve this problem.

శ్రీ సిహెచ్. సీతారాములు : పరిష్కారం ఆలోచించాలి కదా! వాళ్ల అభిప్రాయం ఏమిటో చెప్పమనండి.

శ్రీ నేతి విద్యాసాగర్ : 15 నిముషాల టైమిచ్చినా మాట్లాడలేదు వారు.

మిస్టర్ ఛైర్మన్ : ఏం చేయాలో చెప్పండి. I can understand the feelings of everyone here. We will have to discharge our duties and responsibilities.

శ్రీ సిహెచ్. సీతారాములు : మీరే ఏదైనా ఆలోచించండి.

MR.CHAIRMAN: We are equally concerned with the problems of the people of the state.

శ్రీ సిహెచ్. సీతారాములు : నాకున్న అభిప్రాయంలో, మీరు సీనియర్ నాయకులను సెలక్టు చేసి, చొరవ చేసి, సభ సజావుగా జరపడానికి ప్రయత్నం చేయాలి. ఏం పొరబాటు జరిగిందో చర్చ జరిగితే తెలుస్తుంది. ప్రధాన ప్రతిపక్షం నిరశన తెలియజేస్తూ వుంటే ఒక పక్క, మనం సభ నడుపుకుంటూ పోతే ఏం వాల్యూ?

మిస్టర్ ఛైర్మన్ : మనం జీతాలు తీసుకుంటున్నాం. సభ జరగాలి కదా! I can forego my salary. For yesterday and today. సీతారాములు గారూ, మీరు చెప్పండి ఏం చేయాలో.

శ్రీ సింగం బసవ పున్నయ్య: వాళ్లు నోటికి గుడ్డలు కట్టుకున్నారు. వాళ్లేం మాట్లాడరిక్కడ. కాబట్టి సీతారాములు గారిని బయటకు వెళ్లి వారితో మాట్లాడి వచ్చి చెప్పమనండి. అప్పుడు ఆలోచిద్దాం. పాపం వాళ్లిక్కడ నోరు తెరవలేరని బాధ.

శ్రీ సిహెచ్. సీతారాములు : మనకు బాధ్యత లేదా? ప్రధాన ప్రతిపక్షం నిరశన తెలియజేస్తూ వుంటే వారిని కన్విన్సు చేయడానికి సభ ప్రయత్నం ఏమిటి? ఎందుకిట్లా నిరశన చేయాల్సి వచ్చింది? వారు ప్రధాన ప్రతిపక్షం.

శ్రీ జి. వెంకట రమణా రెడ్డి : నిన్న తమరు మాట్లాడమన్నా మాట్లాడకుండా బయటకు పోవడం, పోయి పత్రికల వారితో ఏదో చెప్పాల్సింది చెప్పారు. అయిపోయింది. మళ్లీ ఈ రోజు నోటికి గుడ్డలు కట్టుకోవడం ఎందుకు? సభ సమయ వృధా అవుపోతోంది.

మిస్టర్ ఛైర్మన్ : టైను వృధా కాకూడదు. నిన్న మాట్లాడమన్నపుడు మాట్లాడొచ్చు కదా? వారిని గురించి చెప్పడం మీ ధర్మం. వినడం ధర్మం. దానికీ ఒక పద్ధతి ఉంది. నీతి ఉంది. సమయం, సందర్భం లేకపోతే ఎట్లా? మీరు కూడా వచ్చి నాకు బాగా లేదని చెప్పవచ్చు. I can absolve and

digest the things. దేనికైనా ఒక లక్ష్మణ రేఖ ఉంటుంది. నాకు, మీకు, సభకు అందరకూ లక్ష్మణ రేఖ ఉంది.

(అంతరాయం)

ఉ.10. 10

మిస్టర్ ఛైర్మన్ : సీతారాములుగారు సభా సాంప్రదాయాలను పాటించాలి. సభలో ఏదైనా సమస్యను చర్చించుకోవచ్చు. వాటికి మార్గాలు ఉన్నాయి. Certainly I am a party man, But when I am more than a Judge. ఇక్కడ కూర్చొన్నప్పుడు ఇదొక న్యాయస్థానంగా నేను భావిస్తాను. Where I go, I do remember my limitations. ఏ ఫోరమ్‌లో ఏ సందర్భంలో ఏమి మాట్లాడాలో నాకు తెలుసు.

శ్రీ సిహెచ్. సీతారాములు : సభలో సభ్యులకు మాట్లాడే హక్కు ఉంటుంది. వారికి, వారి వారి అభిప్రాయాలు చెప్పుకొనే అధికారం ఉంది

మిస్టర్ ఛైర్మన్ : ఉంది కాబట్టే వారి వారి అభిప్రాయలు చెప్పుకొంటున్నారు.

శ్రీ బి. మోహన్‌రెడ్డి : సభ సక్రమంగా జరగడానికి తోడ్పడాల్సిన బాధ్యత మన పైన ఉంది. మీరేమో ఆ ప్రక్కనే చూస్తారు. నిన్న మీరు ఎంతో ఓపికతో సభా కార్యక్రమాలను నిర్వహించారు. నిన్న రోశయ్య గారు మాట్లాడుతూ, సభ్యులందరూ టైమ్ తీసుకొని, ఎంతసేపు మాట్లాడతారో మాట్లాడండి అని చెప్పారు. 15 నిమిషాలు ఒక్క వర్డ్ మాట్లాడకుండా నిలబడే ఉన్నారు. ఆఖరుకి, ఇదే లాస్ట్ బడ్జెట్ సమావేశం అంటే ఎవరికైనా కోపం రాకుండా ఉంటుందా?

మిస్టర్ ఛైర్మన్ : ఎవరైనా ఏదైనా సందర్భంలో ఒక మాట ఎక్కువ అనవచ్చు. తప్పు లేదు. ఒక మాట అన్న తరువాత, రెండవ మాట అంటే సరిపోతుంది. ఏమీ లేకుండానే అయ్యా ప్రొసీడ్ కాండీ, అంటేనే దాని వల్ల స్పందించారు. వారు ఒకటి అంటారు. వీరు రెండు అంటారు. అలా మాటలు దొర్లుతాయి. అక్కడవారికి ఇక్కడి వారికి చెపుతున్నాను. మనందరం ఆత్మ పరిశీలన చేసుకోవాలి.

శ్రీ సిహెచ్. సీతారాములు : దాడి వీరభద్రరావు గారు నాతో ఏమన్నారంటే, నాకు గంట సమయం ఇస్తామని ఛైర్మన్ గారు అన్నారు, అధికారులతో ఈ రోజు ఆ సమయం సరిపోదేమో అని అంటే, వారు, ఈనాడు అవకాశం ఉన్నంత వరకు మాట్లాడండి, మిగతా సబ్జక్ట్ రేపు మాట్లాడండి, అభ్యంతరం లేదని మొదటే తెలియజేశారుట. దాంతో వారు ఒక గంటసేపు మాట్లాడానికి కావాల్సిన ప్రసంగాన్ని తయారు చేసుకొన్నారు. ఈ రోజు సమయం సరిపోదని అన్నారు. వారు మాట్లాడడం మొదలుపెట్టి పది నిమిషాలు కాగానే మీరు బెల్ కొట్టడం మొదలు పెట్టారు.

మిస్టర్ ఛైర్మన్ : సీతారాములు గారు ఇది కాదు. మీరు ఆఫీసర్స్ గురించి కోట్ చేస్తున్నారు. నేను చెప్పదలచుకొలేదు. కానీ, ఆఫీసర్స్ నాతో ఏమి చెప్పారంటే, 'ఎంత వరకు మెటీరియల్ ఉందో అంత వరకు వారు మాట్లాడారు'. ఒక వేళ మెటీరియల్ తయారౌతోందని వీరభద్రరావు గారు నాకు

చెప్పి ఉంటే, తప్పకుండా certainly I would have given to Sri Veerabhadra Rao రేపు మాట్లాడితే తప్పేమి ఉంది. మనం అడ్జస్టు చేసుకొంటున్నాము. మీరు అధికారులను కోట్ చేశారు కాబట్టి I am also quoting. Otherwise జరిగిందేదో జరిగింది. మీరంతా కూర్చోండి నేను సమయం ఇస్తాను. I will give time to Sri Veerabhadra Rao. ప్రతిపక్షంలో ఉన్న వాళ్లు ఎదో ఒకటి చెపుతారు. ఎందుకు చెపుతారో అందరికి తెలుసు. మన గురించి జడ్జ్ చేసే వారు బయట ఉన్నారు. వారిని కూడా దృష్టిలో పెట్టుకోవాలి కదా.

(అంతరాయం)

I appeal to Sri Veeerabahadra Rao and other members that you please meet me in my chambers so that you can discuss with me your issues and thereby we can sort out the same.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి : అధ్యక్షా, I request the Leader of the Opposition, నిన్న జరిగిన విషయాలన్నీ మననం చేసుకొన్నారు. దాడివీరభద్రరావు గారు సమయం కావాలని అడిగారు. కమ్యునికేషన్ గ్యాప్ వల్లో, ఆయన ప్రిపేర్ కాకపోవడం వల్లో, మొత్తం మీద అనుకొన్న మేరకు సమయం ఇవ్వలేదేమో. ఈ రోజు సమయం ఇస్తామన్నారు. సమస్య ప్రొలాంగ్ చేసుకోకుండా చూసుకోవాలి. వారు నిన్న సభ నుండి బయటకు పోయిన తరువాత, ఛైర్మన్ గార్ని ఏ కొంచెమైనా ఇన్ డైరెక్టుగా అనడం కూడా భావ్యంగా లేదు. Let us forget. ఏదైనా చిన్న విషయాలను పట్టించుకొకుండా, అయిందేదో అయిపోయిందని పట్టించుకోకుండా వారు సంయమనంతో వ్యవహరించాలి. ఛైర్మన్ గారు ఒక విషయాన్ని చెప్పినప్పుడు, దాన్ని ఫాలో చేయాల్సిన అవసరం ఉంటుంది. సభ సక్రమంగా జరగా లంటే, ఛైర్మన్‌గారి word will have to be totally adhered to. ఏదైనా సమస్య ఉంటే, ఛైర్మన్ దృ ష్టికి మళ్లీ తీసుకువెళ్లవచ్చు. మన అదృష్టం కొద్ది, ఛైర్మన్ గారు కౌన్సిల్ వ్యవహారాల్లో ఆరితేరిన వారు. ప్రధాన ప్రతిపక్షానికి ప్రజాస్వామ్యంలో ప్రత్యేకమైన స్థానం ఉంటుంది. ప్రధాన ప్రతిపక్షం యొక్క గొంతు నొక్కాలని ఏ ఒక్కరికి ఉండదు. నేను సభలో ఉన్నాను. కాబట్టి వారికి కావాల్సిన సమయం ఇవ్వాలని I request the Opposition Partyme Members to kindly go back to their seats.

Mr. Chairman : I appeal the Members to kindly resume your seats and cooperate with the Chair.

DR.Y.S.RAJASEKHARA REDDY : I further appeal to them to desist from making any further protests. Please cooperate with the Chair and with the Government.

శ్రీ బి. మోహన్‌రెడ్డి : ముఖ్యమంత్రిగారి ప్రతిపాదనను అంగీకరించాలని ప్రతిపాదిస్తున్నాను.

శ్రీ సిహెచ్. సీతారాములు : గౌరవ ముఖ్యమంత్రి గారు చెప్పినట్లుగా, ఈ రోజు వారికి సమయం ఇచ్చి మాట్లాడడానికి అవకాశం ఇస్తే, వారి అభిప్రాయాలు చెపుతారు. గౌరవ ముఖ్యమంత్రి గారి మాటలను దృష్టిలో పెట్టుకొని, తమరి ఆదేశాలు దృష్టిలో పెట్టుకొని, వారు ఇంకా నిరసనను తెలి యజేయకుండా సభా కార్యక్రమాలు సజావుగా సాగడానికి సహకరించాలని కోరుతున్నాను.

శ్రీ మహమ్మద్ జానీ (మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్ ): అధ్యక్షా, ప్రజాస్వామ్య సాంప్రదాయంలో నిన్న జరిగిందో సంఘటన. అప్పుడప్పుడు అలా జరుగుతూ ఉంటాయి. దాని కోసం సభను ఆపడం సరికాదు. డెప్యూటీ ఛైర్మన్‌గా అన్ని పార్టీల వారిని కోరుతున్నాను. ప్రజాస్వామ్యం వర్ధిల్లాలంటే, మీరంతా మీ మీ స్థానాల్లోకి వెళ్లి మాట్లాడాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ డి. రామిరెడ్డి : అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు చేసిన విజ్ఞప్తిని మేము కూడా బలపరుస్తు న్నాము. ఈ రోజు సభా కార్యక్రమాలకు అంతరాయం కలగడం వల్ల, కొంత సమయం వృథా అయి నందున, సాయంత్రం కూడా సభని పెట్టి వారికి కావాల్సిన సమయాన్ని కేటాయిస్తే బాగుంటుంది.

ఉ. 10.20

శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డి : అధ్యక్షా, గౌరవ ప్రతిపక్ష సభ్యులకు, నిన్న జరిగిన దానిని గురించి ముఖ్యమంత్రి గారు చెప్పారు కాబట్టి, ప్రజాస్వామ్య పరిధిలో వారు వెళ్లి తమ తమ స్థానాలలో కూర్చోవా లని విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ పువ్వాడ నాగేశ్వర రావు : సార్, నేను రావడంతోబాటే నా అభిప్రాయాన్ని చెప్పాను. సభను జరిపించుకోవాలి. డెమోక్రసీలో ఛైర్‌ని ఆనర్ చేయాల్సిందే. అధికార పక్షమైనా, ప్రతిపక్షమైనా. ఎవరి రోల్ వారు పోషించవలసిందే. అక్కడ ఉండి వారు వారి పాత్ర పోషించలేరు కాబట్టి మా తర పున, ఛైర్ తరపున, ముఖ్యమంత్రి గారి తరపున అందరి తరపున విజ్ఞప్తి చేస్తున్నాం సార్. Let them come here. Time will be given. సార్. మీ ద్వారా మరొక సారి అపీల్ చేస్తున్నాను. ముఖ్య మంత్రి, ఛైర్, కోఅపోజిషన్ పార్టీల తరపున కూడా అపీల్ చేశారు కనుక వారు దానిని ఖాతరు చేయా ల్సిన అవసరం ఉంది. Otherwise, people will understand it in a different way. It is not correct sir.

డా. పి.వి. రంగారావు : అధ్యక్షా, నిన్న జరిగిన దానికి అందరం సాక్షులం. దానిని మరిచిపో వాలని సాక్షాత్తూ ముఖ్యమంత్రి గారే, లీడరాఫ్ ద హౌస్, అపీల్ చేశాక, తర్వాత ఛైర్మన్ గారు పెద్ద మన సుతో వారికి తగినంత సమయం ఇస్తామని చెప్పేక, వారి ప్రవర్తన ఎలా వుందంటే, '' మౌనేన కలహం నాస్తి''. వారిప్పుడు ఎలాగూ మౌనంగా ఉన్నారు కాబట్టి కలహం లేదు. కలహం లేనపుడు వారి వారి స్థానాలలోకి వెళ్లి శాశ్వతంగా అక్కడ కూర్చుంటే బాగుంటుందని భావిస్తున్నాను.

శ్రీమతి గల్లా అరుణ కుమారి : అధ్యక్షా, ఇది పెద్దల సభ. పెద్దల సభ అంటే మేమెంతో ఊహించుకుంటూ వచ్చాము. అందరూ టీచర్సు, గ్రాడ్యుయేట్సు వంటి మంచి మంచి కమ్యూనిటీస్ నుంచి సభ్యులు వచ్చారు. కాని సభ జరగకుండా ఈ విధంగా ఉండటం బాగా లేదు. ఏదైనా ఉంటే కూర్చుని చర్చించుకుంటే బాగుంటుంది. పెద్దల సభ కాబట్టి దాని కుండే గౌరవాన్ని నిలబెట్టుకుంటే బాగుంటుంది.

శ్రీ బి. రాధాకృష్ణయ్య : అధ్యక్షా, యాక్చ్యువల్‌గా హర్ట్ అయింది మేము. హర్ట్ చేసింది మమ్మల్ని. బయట మాట్లాడింది మీ గురించి. లోపల కూడా మిమ్మల్ని డిఫర్ చేస్తూ హర్ట్ చేశారు.

ముఖ్యమంత్రి గారిని, మిమ్మల్ని, ప్రభుత్వాన్ని అందరినీ హర్ట్ చేసి మళ్లీ ఉల్టా. ముఖ్యమంత్రి గారు రిక్వెస్టు చేశారు. మీరు టైము ఇస్తామన్నారు. ఇంకా ఏం కావాలి? What is the remedy? What remedy they want? ఇది ప్రజాస్వామ్యమా? ఇది బాగా ఇన్‌సల్ట్‌గా ఉంది.

శ్రీ జె. రత్నాకర రావు : వీరభద్రరావు గారు, మేము గత శాసనసభలో కలిసి ఉన్న వారం. ముఖ్యమంత్రి గారు, తమరూ చెప్పేక కూడా మౌనం వీడి మన అందరితో కలిసి వారు కూర్చుంటే బాగుంటుంది సార్. నేను దేవాదాయ శాఖ తరపున క్వశ్చనుకు జవాబు చెప్పాల్సి ఉంది. వారు కూడా కూర్చుని వింటే పుణ్యం వస్తుంది.

డా.వై.ఎస్. రాజశేఖర రెడ్డి : అధ్యక్షా, అందరు సభ్యులూ మాట్లాడేక, అందరూ చెప్పేక వారి ఆలోచన మారితే బాగుంటుంది అధ్యక్షా. ఎందుకంటే గౌరవ సభ్యులు చెప్పినట్లు హౌసులో నిన్న ఒక వేళ వారికి అనుకున్న సమయం వచ్చిందో రాలేదో, ఛైర్మన్ గారు గమనించారో లేదో, వారికి సంబంధించిన ప్రిపరేషన్సు వారికి కావలసినంత సమయం రాలేదని అనుకున్నారు. అనుకున్నంత మాత్రాన బయటకు పోయి, ఛైర్మన్ గారి మీద యాస్పిరేషన్సు అట్రిబ్యూట్ చేయడం తప్పు. చేసి కూడా మళ్లీ హౌసులోకి వచ్చి, హౌసు ప్రొసీడింగ్సు జరగకూడదనే ప్రయత్నం చేయడం ప్రజాస్వామ్యం అనిపించుకోదు. కాబట్టి మీరు పర్మిట్ చేస్తే ..

మిస్టర్ ఛైర్మన్ : అప్పటికే సమయం 1.40 అయింది. రెండింటి వరకూ అన్నాం. లెజిస్లేటివ్ ఎఫైర్స్ మినిస్టరు గారు మరో 15 నిమిషాలు పొడిగిద్దామంటే హౌసు కూడా ఒప్పుకుంది. I think the House was unanimous. మాట్లాడమని చెప్పేము, మాట్లాడి వుంటే సరిపోయేది. ఇప్పుడు కూడా మాట్లాడమంటున్నాం. I can give the time.

శ్రీ పువ్వాడ నాగేశ్వర రావు : ఛైర్మన్ సార్. ఇటువంటి దురదృష్టకరమైన ఘటన చూడటానికి మనం ఇక్కడకు రాలేదు. ఏదైనా మళ్లీ ప్రజాస్వామ్య బద్ధంగా మనం పని చేసే పరిస్థితి రావాలి. కారణం ఏమైనా ప్రధాన ప్రతిపక్షం వారికి ఆవేదన కలిగింది. మీరు అవకాశం ఇస్తామంటున్నారు చెప్ప డానికి. బయట ఏదో జరిగింది. అందరికీ ఆవేదన కలిగింది, వదలెయ్యండి దానిని. దీనిని సరిచేయ డానికి మార్గాలు ఆలోచించాలి. ఇట్లా వారక్కడ కూర్చున్నాక హౌసు ఆర్డరులో ఉన్నట్లు కాదు. With your permission, నేను రికార్డుల్లోకి వెడుతున్నాను. నేను మరొకసారి వారికి విజ్ఞప్తి చేస్తున్నాను. మీకు కూడా విజ్ఞప్తి చేస్తున్నాను. వారేదో తీర్మానం మూవ్ చేయడానికి ప్రయత్నిస్తున్నారు. I think so. I request the Chief Minister to wait for some more time. I would like the Chairman to adjourn the House for 5 minutes. Let us discuss on that. We will come back to the House with flying colours, much to the satisfaction of the opposition as well as the ruling party. That is my suggestion.

MR. CHAIRMAN: Now, the House is adjourned for ten minutes.

**(The House then adjourned at 10.31 A.M. for Tea break for ten minutes)**

ఉ.11.00

The House Re-assembled at 11-09 a.m. with the Hon'ble Chairman in the Chair.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానాలు

MR.CHAIRMAN: All the answers to the Starred questions are postponed to a later date and now we are taking short notice questions. Short notice question No.1 Civil Supplies Minister Rs. 2 per k.g. is postponed at the request of the Member. Short notice question No.2 Mr. Prof.K.Nageshwar.

## స్వల్ప వ్యవధి ప్రశ్నలు

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం.10-ఎల్.

సర్వశ్రీ డా.కె.నాగేశ్వర్, బాలసుబ్రమణ్యం విటపు, దాచూరి రామిరెడ్డి:

గౌరవ నీయులైన పాఠశాల విద్యా, గ్రంధాలయ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ) రాష్ట్రంలో పౌర గ్రంధాలయాలు దయనీయ స్థితిలో ఉన్న మాట వాస్తవమేనా?

ఆ) అయతే, వాటి పరిస్థితిని మెరుగుపరచడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి?

గౌరవ నీయులైన పాఠశాల విద్యా, గ్రంధాలయల శాఖ మంత్రి (శ్రీ యం.హనుమంతరావు)

అ) లేదండీ.

ఆ) అయితే, పౌరగ్రంధాలయాలను తదుపరి అభివృద్ధి పరచడానికి ఎప్పుడు ఆస్కారం ఉంది. ఈ దిశగా ప్రభుత్వం ఈ క్రింది చర్యలను తీసుకుంటుంది.

(1) ప్రభుత్వం జిల్లా గ్రంధాలయాల సమితులకు ప్రణాళికేతర సహాయ గ్రాంటుగా 2005-06లో రూ.32.85 కోట్లు, 2006-07లో 32.58 కోట్లు, 2007-08లో 35.57 కోట్లను సమకూర్చింది.

(2) భవనాల నిర్వహణ కంప్యూటర్లు పుస్తకాలను సమకూర్చడం కోసం ప్రణాళికా సహాయం క్రింద 2005-06 సంవత్సరంలో రు.2.90 కోట్లు, 2006-07లో 4.28 కోట్లు, ప్రస్తుత సంవత్సరంలో రూ.4.28 కోట్ల మొత్తాన్ని సమకూర్చింది.

(3) 7 ప్రభుత్వ గ్రంధాలయాలలో, జిల్లా గ్రంధాలయ సంస్థల క్రింద 230 గ్రంధాలయాలలో పోటీ పరీక్షల రిఫరెన్సు సెక్షన్లను ఏర్పాటు చేయడమయింది.

(4) పౌర గ్రంధాలయాలలోని 19 రీడింగ్ హాళ్లను ఎయిర్ కండీషన్ చేయడమయింది.

(5) ఔట్‌సోర్సింగ్ ద్వారా పౌర గ్రంధాలయాలలో 492 ఖాళీలను భర్తీ చేసుకోవడానికి ఇటీవలే అనుమతి ఇవ్వడం జరిగింది.

(6) 10 గ్రంధాలయాలలో ఇంటర్‌నెట్ సౌకర్యాలను కల్పించడమయింది. ప్రస్తుత సంవత్సరంలో మిగిలిన జిల్లా స్థాయి గ్రంధాలయాలలో ఈ సౌకర్యాన్ని కల్పించడమవుతుంది.

(7) 50,142 పాత, అరుదైన పుస్తకాలను డిజిటైజ్డ్ చేయడమయింది. 36,409 పుస్తకాలను డిజిటల్ లైబ్రేరీ ఆఫ్ ఇండియా వెబ్‌సైట్‌లో లభ్యంగా వుంచడమయింది.

ఉ.11.10

శ్రీ కె. నాగేశ్వర్:- అధ్యక్షా, మంత్రిగారు దుస్థితిలో ఉన్నాయా అంటే లేదు అని చెప్పారు . మంత్రిగారు ఏయే గ్రంధాలయానికి వెళ్లి వచ్చారో మాకు వివరణ ఇస్తే మేము అర్థం చేసుకుంటాం . మీరు స్టేట్, సెంట్రల్ లైబ్రరీ వెళ్లి చూడండి అక్కడ లేడీస్ టాయిలెట్సు కూడా సరిగ్గా లేవు . అక్కడ లేడీస్ టాయిలెట్ లేకపోవడం మంచి స్థితి అని ప్రభుత్వం భావిస్తుందా? అసలు టాయిలెట్ సదుపాయం లేక జనం బాధ పడుతుంటే దుస్థితిలో లేదండీ అని అంటే ఏమని చెప్పాలి అధ్యక్షా . మేము బడ్జెట్‌లో ఎన్ని నిధులు కేటాయిస్తున్నారు అని అడుగ లేదు . స్టేట్, సెంట్రల్ లైబ్రరీకి వెళ్లి పుస్తకాలు చదివిన వాళ్లందరికీ తెలుసు, చీకట్లో పుస్తకాలు చదువుకోవలసి వస్తుంది . పుస్తకాన్ని చదివాము అని అనుకోవలసి వస్తుంది . అక్కడ 1940 ఫర్నీచర్ ఉంది అధ్యక్షా, దానికి వార్నీసు లేదు, చెక్కలు లేచిపోయి ఉన్నాయి . మీరు కనుక కొత్త ప్యాంట్ వేసుకొని వెళ్లి అందులో కూర్చుంటే గ్యారంటీగా చిరుగుతుంది . అందువల్ల నేను ఎప్పుడు అక్కడికి వెళ్లినా పాత ప్యాంటు వేసుకొని వెళ్లవలసిన దుస్థితి వస్తుంది . అక్కడ సిబ్బంది లేదు, మంచి సదుపాయం కూడా లేదు . మీరు స్టేట్, సెంట్రల్ లైబ్రరీ రిఫరెన్సు సెక్షనుకు వెళ్లి కూర్చోండి, అక్కడ మంచి నీటి సదుపాయం లేదు . మరి దుస్థితిలో ఉందా అని అంటే లేదండీ అని సభకు సమాధానం ఇస్తే నేను అడిగేదేమిటంటే మంత్రిగారు మా వెంబడి వస్తారా? మేము ఏయే లైబ్రరీకి వెళ్లాం, మంత్రిగారు ఏయే లైబ్రరీ చూశారో ఎంత అద్భుతంగా ఉందో నాలుగు, అయిదు లైబ్రరీల పేర్లు చెప్పమని అడుగుతున్నాను అధ్యక్షా .

శ్రీ వి. బాలసుబ్రహ్మణ్యం :- అధ్యక్షా, ఇప్పుడు లైబ్రరీలు ఈ స్థితిలో ఉండటానికి కారణం ఈరోజు పిల్లలకు అవసరమైన ఆధునికి సౌకర్యాలు, ఆధునిక మెటీరియల్ లేకపోవడం, పాతకాలపు పుస్తకాలన్నీ మళ్లీ మళ్లీ బైండింగు చేసి ఆ నవలలతోనే గ్రంధాలయాలు నడపాలంటే అది కాదు . గ్రూప్-II పరీక్షలకు హాజరయ్యే పిల్లలు ఈ యొక్క లైబ్రరీలు కనుక బాగున్నట్లయితే కొన్ని వందల కోట్ల రూపాయలు మిగిల్చుకునేటటువంటి పరిస్థితి . కేవలం పది గ్రంధాలయాలలో ఇంటర్‌నెట్ సౌకర్యం ఉంది అని చెప్పారు . ఇంటర్‌నెట్ సౌకర్యం పది గ్రంధాలయాలలో ఉంటే అవి ఆధునికం ఎట్లా అవుతాయి? వాటిని ప్రజలు ఉపయోగించుకోవడానికి ఎట్లా సాధ్యమవుతుంది? అదే విధంగా 492 లైబ్రేరియన్ పోస్టులు ఖాళీలు ఉంటే వాటిని out-sourcing ద్వారా భర్తీ చేశామని అంటున్నారు . పుస్తకాన్ని బిడ్డలాగా కాపాడుకుంటే నే ఆ యొక్క పుస్తకాలను చదివి వాటి గురించి చెప్పగలిగిన వాళ్లు ఉంటేనే గ్రంధాలయం బాగుంటుంది . గ్రంధాలయంలో ఉండే లైబ్రేరియన్, స్వీపరు ఒకటి కాదు . మరి out-sourcing ద్వారా వచ్చిన వాళ్లు ఎట్లా చేయగలరు అధ్యక్షా? కాబట్టి గ్రంధాలయాలను గురించి పట్టించుకుంటే బాగుంటుంది . మంత్రిగారు ఇచ్చిన జవాబు మాకు సంతృప్తిగా లేదు అధ్యక్షా.

శ్రీ వై.వి.బాబు రాజేంద్రప్రసాద్:- అధ్యక్షా, ఇవ్వాళ గ్రామాల్లో గ్రంధాలయాల పరిస్థితి చాలా దారుణంగా ఉంది . వాటిలో కనీసం లైబ్రేరియన్సు కూడా లేకుండా ఉంది అధ్యక్షా . ఉదాహరణకు మా క్రిష్ణా జిల్లా మా ఉయ్యూరు స్వగ్రామంలో NRIలు ఫండ్సు ఇస్తే పది లక్షల రూపాయలు పెట్టి AC లైబ్రరీ కట్టించాము . అక్కడ కనీసం అటెండరు లేడు, ఉన్న లైబ్రేరియన్ సరిగ్గా రాడు . మార్చమంటే కూడా వేరే లైబ్రేరియన్ లేడు అంటున్నారు . ఇటువంటి దుస్థితిలో కనీసం ఆ గ్రామాల్లో ఉన్న లైబ్రరీలు అన్నా గ్రామ పంచాయతీలకు అప్ప చెబితే వాటిని సక్రమంగా చూసుకునే అవకాశం ఉంటుంది కాబట్టి అది కూడా 73వ రాజ్యాంగ చట్టంలో ఉంది కాబట్టి ఆ విషయంలో ఏమైనా ఆలోచిస్తుందేమో చెప్పండి .

శ్రీ చుక్కా రామయ్య:- లైబ్రరీలో అందరికన్నా నోటి మాట రానటువంటి వాళ్లు పిల్లలు . ప్రతి లైబ్రరీకి చిన్న లిటరేచర్ ఉండటం సహజం . ఏ లైబ్రరీలో కూడా పెద్ద వాళ్లకు కావలసిన పుస్తకాలే చిన్న వాళ్లకు కూడా ఇస్తున్న విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా? కనీసం పిల్లల గురించి ఆలోచన చేశారా అని అడుగుతున్నాను . క్వాలిఫైడ్ లైబ్రేరియన్సును పెట్టుకోవడానికి ఏమైనా ప్రతిపాదన ఉన్నదా? లేకపోతే ఇలాగే కొనసాగిస్తారా?

శ్రీ కె.యస్.లక్షణరావు:-అధ్యక్షా, ఇటీవల ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ Group-I, Group-II notification వెలువడించింది . సుమారు ఆరు లక్షల మంది అభ్యర్థులు పరీక్ష వ్రాయబోతున్నారు . దాంట్లో ఇటీవల సిలబస్ మార్పు చేశారు . అది సంతోషించాల్సిన విషయం . ప్రత్యేకించి ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థ అనే ఒక అంశాన్ని ప్రవేశ పెట్టారు . వాటికి ఎటువంటి పుస్తకాలు మన లైబ్రరీలలో లేవు . నేను మంత్రి గారిని మీ ద్వారా అడుగుతున్నది ఈ యొక్క Group-I, Group-II మారిన సిలబస్‌కు అనుగుణంగా అకాడమీ పుస్తకాలు కానీ ఇతర పబ్లికేన్సు కానీ మన లైబ్రరీలలో పెట్టించే ఆలోచన ఉందా?

శ్రీ పి. సుధాకర్ రెడ్డి:- అధ్యక్షా, రంగారెడ్డి జిల్లాలో జిల్లా గ్రంధాలయ సంస్థ అనేటటువంటిది వికారాబాదులో ఏర్పాటు చేయడం జరిగింది . అది చాలా పురాతనమైన గ్రంధాలయం . అయినప్పటికీ కూడా ఆ గ్రంధాలయానికి సంబంధించి సుమారు 19 రీడింగు హాల్సును Air condition చేసినట్లుగా మంత్రిగారు చెప్పారు . కానీ పురాతనమైన రంగారెడ్డి జిల్లా గ్రంధాలయంలో ఇంతవరకు అధునాతనం చేయలేదు, అభివృద్ధి చేయలేదు కాబట్టి దాంట్లో Air condition చేసేటటువంటి ప్రపోజల్ ఏమైనా ఉన్నదా?

రెండవది రంగారెడ్డి జిల్లాలో పాత తాలూకా హెడ్ క్వార్టర్సులో చాలా భవనాలు ఉన్నాయి కానీ ఆ రోజు ఏ విధంగా ఉన్నాయో ఈ రోజు కూడా అదే విధంగా ఉన్నాయి . ఆ భవనాలకు సరియైనటువంటి పుస్తకాలు సమకూర్చే ప్రతిపాదన ప్రభుత్వం వద్ద ఏమైనా ఉన్నదా? దానికి సరియైన సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ బి . నారాయణరావు:-స్వంత భవనాలు లేని గ్రంధాలయాలు ఎన్ని? ఆ గ్రంధాలయాలకు స్వంత భవనాలు ఏర్పాటు చేసే ఆలోచన ప్రభుత్వానికి ఏమైనా ఉన్నదా? మనకు ఒక సామెత ఉంది

వనితా, విత్తం, పుస్తకం . వీటికి రక్షణ లేకపోతే అది హస్తం, గతం గత: అథవా తిరిగి వచ్చినా పుస్తకం చిరిగిపోయి వస్తుంది, వ్యక్తిత్వాన్ని కోల్పోయి వస్తుంది . డబ్బు ముక్కలు ముక్కలై వస్తుంది లేకపోతే రాకపోవచ్చు . అందువల్ల గ్రంధాలయాలకు స్వంత స్థలాలు చాలా అవసరం . దాని మీద ప్రభుత్వం యొక్క ఆలోచనా విధానాలు ఏమిటో చెప్పండి.

శ్రీ దాచూరి రామిరెడ్డి:- అధ్యక్షా, గ్రంధాలయాలకు స్వంత స్థలాలు ఉండి, బిల్డింగులు కూలిపోయి ఉన్నచోట మీరు వాటికి బిల్డింగులు కట్టడానికి సిద్దమా? సిద్దపడే పని అయితే మా స్వంత గ్రామం సింగరాయికొండలో మంచి విలువైన స్థలం ఉంది, దాన్ని ఇతరులు ఆక్రమిస్తున్నారు . లైబ్రరీని తీసుకు వెళ్లి ఎక్కడో మారుమూల ప్రాంతంలో పెట్లారు . కనీసం అక్కడ బిల్డింగు కట్టడానికి ఏమైనా సిద్దపడతారా?

శ్రీ చిగురుపాటి వర ప్రసాద్:-అధ్యక్షా, మీ ద్వారా మంత్రిగారికి గ్రంధాలయాల మీద నాకున్న ఒక అభిప్రాయాన్ని మీ దృష్టికి తీసుకురావాలని చూస్తున్నాను. అసలు గ్రంధాలయాలు మన చిన్నప్పటినుంచి ఇప్పటి వరకు పెరిగిన అవసరాలు, పెరిగిన గ్రంధాలయాల అవసరాలు కనుక చూస్తే ఎంత వెనుకబడి ఉన్నామో మనకు తెలుస్తుంది . ఇది ప్రభుత్వాన్నో, పార్టీనో నిందించే విషయం కాదు . ఎడ్యుకేషన్‌కు సంబంధించింది ఏదైనా సరే లక్షల సంఖ్యలో, కోట్ల సంఖ్యలో పిల్లలు పెరుగుతుంటే వారి అవసరాలను ప్రభుత్వం దృష్టిలో ఉంచుకొని ఏ సీజన్‌లో ఎప్పుడు ఏం కావాలో చూడాలి . ఇప్పుడు పబ్లిక్ సర్వీసు కమీషన్ గురించి చెప్పారు . ఇంకో సీజన్‌లో EAMCET, ఇంకో సీజన్‌లో మరొకటి ఎన్ని రకాల అవసరాలు ఉన్నయో, దానికి కావలసిన సంచార గ్రంధాలయాలను ఎక్కువ ఏర్పాటు చేసి కోట్ల మంది పిల్లలకు అవసరమైన విషయాన్ని అవసరమైతే అక్కడికక్కడే xerox copy కూడా తీసి ఇచ్చే స్థితికి గ్రంధాలయాలు ఎదగాలి కానీ ఎప్పుడో ఇరవై ముప్పై సంవత్సరాల క్రింద ఉన్న గ్రంధాలయాలు ఇప్పుడు కోట్ల మంది పిల్లలకు కానీ కోట్ల మంది ప్రజలకు కానీ అవసరాలు తీర్చే స్థితిలో లేవు . ఇవ్వాళ ఇంటర్‌నెట్ పెరిగిన కాలంలో మీడియా ద్వారా ఎన్నో విషయాలు తెలుస్తున్నాయి. మా చిన్నప్పుడు ఏ పత్రిక చూసినా చాలా తక్కువ ఇన్‌ఫర్‌మేషన్ ఇచ్చేవారు . మరి ఇప్పుడు ఒక్కొక్క పత్రిక ఒకటి, రెండు పేజీలు కేటాయిస్తున్నది . విద్యార్థులకు సంబంధించిన ఇన్‌ఫర్‌మేషన్ ఇవ్వాలని, ఆడవాళ్లకు కావలసిన ఇన్‌ఫర్‌మేషన్ ఇవ్వాలని, వాళ్లకు ఉద్యోగ అవకాశాల గురించి సమాచారం ఇవ్వాలనే ప్రయత్నం చేస్తున్నాయి. వీటి పట్ల గ్రంధాలయాలు కూడా శ్రద్ధ వహించాలి. ఇప్పుడు ఆరోగ్యశ్రీ పథకం పెట్టాం . వాళ్ల ఇంటికి వెళ్లి వైద్యం చేసే సిస్టమ్ పెడుతున్నాము. అలాగే స్టూడెంట్సుకు గానీ అన్ని రకాల వాళ్లకు కానీ వాళ్ల అవసరాలకు తగ్గట్లుగా సంచార గ్రంధాలయాలు ఏర్పాటు చేసి అక్కడికక్కడే photostat machine తో వారికి అవసరమైన విషయాన్ని అందించే ఏర్పాటు చేయాలి . ప్రైవేట్ విద్యా సంస్థలు, ప్రైవేట్ రంగంలో వ్యక్తులు మాత్రమే ఈ విధంగా ఇవ్వగలుగుతున్నారు . గవర్నమెంటు సంస్థలలో చదువుకుంటున్న వారు, గవర్నమెంటు పాఠశాలలో చదువుకుంటున్న వారు ఇవి లేక చాలా ఇబ్బంది పడుతూ వాళ్లు అన్ని అవకాశాలు కోల్పోతున్నారు. గవర్నమెంటు పాఠశాలలో, కాలేజీలలో చదువుకుంటున్న వారికి పెద్ద పెద్ద అవకాశాలు రాకపోవడానికి గల కారణాలు వాళ్లకు lack of information కూడా ఒక భాగం . కాబట్టి గ్రంధాలయాల వ్యవస్థను పటిష్టం చేయాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని నేను కోరుతున్నాను .

ఉ.11.20

మిస్టర్ ఛైర్మన్ : Time maintenance అనేది చాలా సమస్య గా వుంది. నేను ఆ సమస్యను పదేపదే సభ్యులకుచెబుతూ వున్నాను.

శ్రీ జి. శ్రీనివాసులు నాయుడు: అధ్యక్షా, ఈ గ్రంథాలయాలల్లో పేద విద్యార్థులు పుస్తకాలు కొనుక్కోలేనటువంటి వాళ్లు, విజ్ఞానం సంపాదించడం కోసం ప్రభుత్వ పరంగా ఏర్పాటు చేసిన ఈ గ్రంథాలయాలకి ఛైర్మన్‌లు కూడా వున్నారు. దయచేసి ఏ గ్రంథాలయానికి ఏమేమి requirements వున్నాయనేది రిపోర్టు మన ఛైర్మన్ గారు తెప్పించుకొని ఒక మీటింగు పెట్టి అధ్యయనం చేసి అభివృద్ధి చేస్తే గ్రంథాలయాలు పరిపుష్టిగా వుంటాయని నా సూచన.

మిస్టర్ ఛైర్మన్: శ్రీ పల్లె ర ఘునాథరెడ్డి, నీదీ ఉపన్యాసమేనా?

శ్రీ పల్లె ర ఘునాథరెడ్డి: సార్, మధురకవి నాలం కృష్ణారావు గారు ఒక మాట చెప్పారు సార్. గాలి, నీరు లేక గడపవచ్చు. గ్రాసం లేక ఎట్టెట్టో గడపవచ్చు. గడవ వచ్చునే ఒక గడియ అయిన గ్రంథాలయం లేని గ్రామమందు. అంటే గాలి లేకైనా బ్రతుకవచ్చు. నీళ్లు లేకైనా బ్రతకవచ్చు. ఆహారం లేకైనా బ్రతుకవచ్చు . కానీ గ్రంథాలయం లేని గ్రామము నందు బ్రతుకలేమని మధురకవి నాలం కృ ష్ణారావు గారు చెప్పారు . కాబట్టి ప్రభుత్వాన్ని ఒకే ఒక ప్రశ్న. మీరు ప్రతి ఒక్క మండలానికి ఒక గ్రంథాలయాన్ని ఏర్పాటు చేసే ఆలోచన ఏమైనా చేస్తున్నారా.

మిస్టర్ ఛైర్మన్ : మిస్టర్ మస్కతి.

శ్రీ ఇబ్రహిం బిన్ అబ్దుల్లా మస్కతి :

جناب ابراہیم بن عبداللہ مسقطی: جناب چیرمین صاحب! حیدرآباد میں کتب خانہ آصفیہ میں جو کتابیں آج موجود ہیں، پورے ہندوستان میں ایسی کتابیں کہیں بھی نہیں ہیں۔ ایسی اعلیٰ سے اعلیٰ، قیمتی اورلاجواب کتابوں کی حالت یہ ہورہی ہے کہ ان کوردی دان میں نیچے پھینک دیا گیا ہے۔ آج باہر سے لوگ آکران کتابوں کوڈھونڈنا چاہ رہے ہیں، مگران کی وہ کتابیں نہیں ملتیں۔ ہمارے اس کتب خانہ کوصرف زبان کی دشمنی میں ختم کرکے رکھ دیا جارہا ہے۔ اردو کے اندراس میں جونسخے موجود ہیں، وہ سارے ہندوستان میں کہیں بھی نہیں ہیں۔ تومیں یہی کہنا چاہتا ہوں کہ کتب خانہ آصفیہ، جونظام کے زمانہ سے قائم ہے، اس کی حفاظت کرنا حکومت کافرض ہے۔

మిస్టర్ ఛైర్మన్ **:** మిస్టర్ కమలాకర రావు,

శ్రీ బి. కమలాకరరావు : అధ్యక్షా, చినిగిన చొక్కనైనా తొడుక్కోండి. కాని ఒక్క పుస్తకానైనా కొనుక్కోండి అని వీరేశలింగం పంతులు గారు గ్రంథాలయ సంస్కరణ ఉద్యమకారుడు అన్న స్ఫూర్తి మన వాళ్లందరికి మరల ఒకసారి గుర్తు చేస్తూ ఇప్పుడు చిరిగిన చొక్కాలు తొడుకునే కాలం లేదు. యాభై రూపాయలకు ఒక చొక్క దొరుకుతుంది. పుస్తకం మాత్రము 800/-, 900/- రూపాయలు అయినా దొరకదు. ఈ సందర్భంగా మనం ఈ మధ్యనే మాట్లాడుకున్నాం . మనం లైబ్రరి సెస్

గురించి. మున్సిపాలిటీలల్లో లైబ్రరీ సెస్ గురించి, పంచాయితీల్లో లైబ్రరీ సెస్ గురించి అలాగే గవర్నమెంటు గ్రాంట్స్ ఎక్కువగా ఇచ్చేసి, సొసైటిని involve చేసి, పబ్లిక్, ప్రైవేటు సంస్థల ద్వారా లైబ్రరీస్‌ను ఏర్పాటు చేస్తేకాని, పుస్తకాలు సామాన్యులకు అందుబాటులో ఉండవని మీ ద్వారా గవర్నమెంటుకు అప్పీలు చేస్తూ, సాధ్యమైనంత వరకు ఎక్కువ పుస్తకాలు గ్రామాలలో, టౌన్స్‌లలో పెట్టాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ యం. మాణిక్‌రావు : సార్, రంగారెడ్డి జిల్లాలో లైబ్రరీస్‌లో పాత పుస్తకాలు అట్టే వున్నాయి. దానిని గురించి పట్టించుకునే వారే లేరు. మునిసిపాలిటిల పరిధిల్లో లైబ్రరీ సెస్ వసూలు అవుతున్నాయి. అన్ని మునిసిపాలిటిలల్లో లైబ్రరీ సెస్ ఎంత వసూలు అవుతుంది. ఇది Greater Hyderabad Municipal Corporation క్రిందకు వస్తుంది కాబట్టి హైదరాబాద్‌కు చెందిన పాత కట్టడమయిన కుతూబ్‌మినార్ నుండి, పాత నిజాం లైబ్రరీస్ వరకూ కూడా ఎవ్వరూ పట్టించుకోవడంలేదు. గోడలకు సున్నాలు కూడా వేయటం లేదు. పుస్తకాలు లేనే లేవు. నేను ఒకసారి అడ్రస్సు తీసుకుని లోపలికి వెళ్లి చూడగా ఏమి కనబడ లేదు. ఇప్పుడు దానికేమైనా చేయగలరా? గ్రేటర్ హైదరాబ్రాదు వచ్చింది కాబట్టి దానికేమైనా నిధులు వెచ్చించి బాగు చేసే ఆలోచన ఏమైనా ప్రభుత్వానికి వుందా.

శ్రీ బి. చెంగల్ రాయుడు : అధ్యక్షా, అంటే గర్భాలయం, వైద్యాలయం, విద్యాలయం, పఠనాలయం, గ్రంథాలయం. ఈ పంచాలయాలలో ఈరోజుల్లో చాలా costly అయినటువంటి ఆలయం గ్రంథాలయం అవుతుంది. ఎందుకంటే ఈ IAS., IPS., వాళ్లకు పుస్తకాలు అక్కడ దొరకక, అవి ఇప్పుడు 20,000/- రూపాయల నుండి 25,000/- రూపాయల వరకు పెట్టుబడి పెడితే గాని, ఆ కావల్సినటువంటి మొత్తం పుస్తకాలు దొరికే పరిస్థితి లేదు. బీద, బిక్కీ చదువుకోవడానికి ఆ పుస్తకాలే ఆధారం . కాబట్టి నేను మంత్రి గారిని మీద్వారా మనవి చేసుకుంటున్నాను. ఈ సర్వీసు కమిషన్‌కు కావల్సినటువంటి పుస్తకాలన్నింటిని కూడా లైబ్రరీల్లో పెట్టె ఆలోచన వుందా లేదా? ఉంటే పెట్టవల్సిందిగా కోరుతున్నాను. ఇంకొకటి ఇంత విలువైన సమయం మాకిస్తున్నారు. మన గ్రంథాలయం చాలా పెద్దది వుంది. సభ్యులందరూ రోజుకు ఐదు నిమిషాలైనా సరే అక్కడ చదివే విధంగా మీరు ఆదేశాలివ్వాలని నేను కోరుతున్నాను. దాంట్లో తెన్నేటి విశ్వనాథంగారు, గౌతు లచ్చన్న గారు, పుచ్చులపల్లి సుందరయ్య గారు, సూర్యప్రకాశ రెడ్డి గారు వీరందరూ కలిసి ప్రతిపక్షంలో, పాలక పక్షంలో వున్నటువంటివిఅన్ని కూడా అక్కడ మాట్లాడి వున్నారు. అవి అన్ని కూడా మనకు అలవాటు పడి, ఈ గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకునే విధంగా మీరు సూచనలు ఇవ్వవలసిందిగా కోరుతున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : సర్వేశ్వర రావు,

శ్రీ కె. సర్వేశ్వరరావు : అధ్యక్షా, గిరిజన ప్రాంతాలలో గ్రంథాలయాలు ఏర్పాటు చేసే ఆలోచన ప్రభుత్వం దగ్గర ఏమైనా వుందా.

శ్రీ యస్ .ఇంద్రసేన్ రెడ్డి : అధ్యక్షా, మీకే చిన్న సూచన. అసెంబ్లిలో లైబ్రరీ కమిటి వున్నది. అందులో అసెంబ్లీ మెంబర్స్ వున్నారు. కౌన్సిల్ మెంబర్సు ఎవ్వరూ కమిటిలో లేరు. మీద్వారా మేము

కోరేదేమంటే కౌన్సిల్‌లో వున్న మెంబర్లలలో ఎవరైతే interest ఉన్న వారు వున్నారో వాళ్లను కమిటిలో వేసే బాగుంటుందని మీకు మనవి.

మిస్టర్ ఛైర్మన్ : మీరు ఇంద్రసేన్ రెడ్డి గారు, లైబ్రరీ కమిటీని అంత చిన్న చూపు చూడొద్దు. మెంబర్సును వేశాం. ఇద్దరు మెంబర్సు కమిటీ లో వున్నారు. కమిటీ వున్నది. మనోహర్‌రావు గారు కమిటీకి ఛైర్మన్. చాలా effective గా కమిటి పనిచేస్తున్నది. ఇక్కడకు వచ్చి మన లైబ్రరీని చూసి వెళ్లడం కూడా చేశాడు. అక్కడ లైబ్రరీ ఏర్పాట్లు కూడా జరుగుతున్నాయి. దీని గురించి వర్రీ కావద్దు. Now, the Hon'ble Minister for Libraries.

శ్రీ యం . హనుమంతరావు, సర్వశిక్ష అబయాన్, మరియు పబ్లిక్ లైబ్రరీస్ మంత్రి : అధ్యక్షా, ప్రశ్న ఏమంటే గ్రంథాలయాలు దయనీయ స్థితిలో ఉన్నాయనే దానిపై చాలా విషయాలు మెంబర్స్ అంతా కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకురావడం జరిగింది. చాలా సంతోషం. మరి ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత జి.ఓ.యం .యస్ .నెంబరు. 57 ద్వారా కొన్ని మార్పులు చేశాం. దాని ద్వారా గతంలో పుస్తకాలు కొనుగోలు కోసం ఐదుగురు సభ్యులతో రెండు కమిటీలు ఉంటాయి. ఇప్పుడైతే సబ్జక్టు వారిగా కమిటీలో ఐదుగురు సభ్యుల చొప్పున 15 కమిటీలు వున్నాయి. ఈ కమిటీలు అన్ని గూడా ఆ యా పుస్తకాల కొనుగోళ్లలో నిష్ణాతులైనటువంటి వారిని అందరిని గూడా ఎంపిక చేసి వారి ద్వారా కావల్సిన పుస్తకాలన్ని గూడా competitive exams కు సంబంధించిగాని, IAS., IPS., కు సంబంధించినవి గాని, సర్వీసు కమిషన్‌కు సంబంధించినవి గాని, 60 శాతం ఆ రకమైనటువంటి పుస్తకాలు కొనుగోళ్లు చేయడానికి ఒక జి.ఓ. issue చేయడం జరిగింది. గతంలో ఇవి అన్నీ కూడా ఉండేవి కాదు. ఐదుగురే కావల్సినటువంటి పుస్తకాలు కొనేవాళ్లు . ప్రస్తుతం ఇప్పుడు ఆ కమిటి ఎంపిక చేసిన అన్ని పుస్తకాలిస్తు కూడా రేపు 29 వ తేది నాడు కూడా ప్రభుత్వ దృష్టికి వస్తుంది. ఆ రోజున మొత్తం అన్ని పుస్తకాల కొనుగోలు విషయమై చర్చ జరుగుతుంది కాబట్టి పుస్తకాలన్నీ మీరు చెప్పినటువంటి, కావల్సినటువంటివి కూడా, IPS., IAS., Service Commission కు సంబంధించిన అన్ని పుస్తకాలను గూడా కొనుగోలు చేయడానికి అవకాశం వుంటుందనే విషయాన్ని కూడా మీ దృష్టికి తీసుకువస్తున్నాను. అలానే ఇంకొకటి, గతంలో బడ్జెట్ ఎలా వుండేదంటే గత ప్రభుత్వంలో 15 కోట్ల రూపాయిలు జీతభత్యాల క్రింద ఇచ్చే వాళ్లు.

ఉ. 11.30

అలాగే ఇంకొకటి, గతంలో బడ్జెట్ ఎట్లా వుండేదంటే, గత ప్రభుత్వం రూ.15 కోట్లు జీతభత్యాలు ఇచ్చేవారు. వారికి నిజానికి జీతభత్యాలకు, పెన్షన్సుకు కావలసింది రూ.30 కోట్ల నుంచి రూ.35 కోట్ల వరకూ. సెస్సు రూపేణా వచ్చేవాటిని గతంలో వాడుకునేవారు. ఐదారు నెలల కొకసారి లైబ్రరీస్‌కు జీతాలు ఇచ్చేవారు. ఈ ఇబ్బందులన్నీ ముఖ్యమంత్రి గారి దృష్టికి వచ్చేక ప్రభుత్వం బడ్జెటు రిలీజు చేసి, దానిలో రూ.35 కోట్లు జీతభత్యాలకు ప్రభుత్వమే చెల్లిస్తోంది. ఈ సెస్సు ద్వారా వచ్చే దానిని మొత్తం అభివృద్ధి కార్యక్రమాలకు ఉపయోగించుకోవాలనే ఆలోచనతో ప్రభుత్వం ఉంది. దాదాపు రూ.23 కోట్లు సెస్సు వస్తోంది. అంటే జిల్లాకు కోటి రూపాయలు అభివృద్ధి కార్యక్రమాలకు చేసుకునే అవకాశం ఉంది. దానికి సరిపడే ప్రాతిపదికకు నిర్ణయం తీసుకుంది ప్రభుత్వం. గతంలో నాన్‌ప్లాను కింద రూ.4 కోట్లు వరకూ ఇచ్చేవారు. కాని రూ. 30 లక్షలు వరకూ మాత్రమే రిలీజు చేసే వారు గత ప్రభుత్వంలో. ఈ ఇబ్బందులను గమనించి ప్రభుత్వం ఈ గ్రంథాలయాలను అభివృద్ధి

చేయడం కోసం అందులో భాగంగా 2004-07 వరకూ 95 కొత్త భవనాలను నిర్మించడం జరిగింది. అలాగే ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి గారు జిల్లా గ్రంథాలయాలన్నింటినీ కంప్యూటరీకరించి, ఆన్‌లైన్ ద్వారా అనుసంధానం చేసే ఆలోచనతో ఉన్నారని మీ దృష్టికి తెస్తున్నాను.

సభ్యులు అడిగేరు ఎన్ని గ్రంథాలయాలున్నాయని. స్టేట్ లైబ్రరీ ఒకటి హైదరాబాదులో ఉంది. ప్రాంతీయ గ్రంథాలయాలు మొత్తం 6 ఉన్నాయి. సిటీ లైబ్రరీ ఒకటి ఉంది. జిల్లా గ్రంథాల యాలు అన్ని జిల్లాలలో 22 ప్లస్ 1 మొత్తం 23 ఉన్నాయి. శాఖా గ్రంథాలయాలు 1449 ఉన్నాయి. గ్రామాలలో గ్రంథాలయాలు 363 ఉన్నాయి. మొబైల్ లైబ్రరీస్ కొన్ని సరిగా పని చేయడం లేదు. అని 99 ఉన్నాయి. అలాగే ఎయిడెడ్ గ్రంథాలయాలు 1959 ఉన్నాయి. ఇవి కాక బుక్ డిపాజిట్ సెంటర్సు 1402 ఉన్నాయి. మొత్తం అన్నీ కలిపి 5,296 ఉన్నాయి. రాష్ట్రంలో మొత్తం రీడర్సు చూసుకుంటే వారి సంఖ్య ఈనాటికి 1 కోటి 39 లక్షలు మంది గ్రంథాలయాలలో చదువుకోడానికి వస్తున్నారు. మన దగ్గర పుస్తకాలు సుమారు 2 కోట్ల 11 లక్షల 40 వేలున్నాయి. పుస్తకాలు తీసుకువెళ్లి చదివేవారి సంఖ్య 9 లక్షల 47 వేల మంది. అయితే పోస్టుల గురించి అడిగేరు. గ్రంథాలయాల్లో 1500 పోస్టులు ఖాళీగా ఉన్న మాట వాస్తవం. అయితే మొన్న ముఖ్యమంత్రి గారు రెవ్యూ చేశాక జీవో జారీ చేశారు. 492 పోస్టులను అవుట్‌సోర్సింగ్ ద్వారా భర్తీ చేయాలనే ఆలోచనతో ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

అలాగే కొన్ని సౌకర్యాలు లేవు అంటున్నారు. గ్రంథాలయాల్లో లెట్రిన్స్, బాత్రూమ్సు వంటివి లేకపోవడం వల్ల ఇబ్బందులు వస్తున్నాయన్నారు. ఈ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల ద్వారా అభివృద్ధి చేసే అవకాశాలు చాలా ఉన్నాయి. వాటి ద్వారా తప్పనిసరిగా సౌకర్యాలు లేని చోట్ల అన్ని సదుపా యాలూ కల్పించడం కోసం ప్రతి జిల్లాకు రూ.1 కోటి ప్రభుత్వం ఖర్చు చేయాలని ఉద్దేశ్యం. సెస్సు రూపేణా వచ్చే దానితో జీతభత్యాలు ప్రభుత్వం ఇస్తోంది. తప్పనిసరిగా ప్రతి జిల్లాలో అన్ని గ్రంథాలయా లను అభివృద్ధి చేయాలనే ఆలోచన ప్రభుత్వం చేస్తోందన్న విషయాన్ని సభ్యుల దృష్టికి తెస్తున్నాను.

అలాగే కాంపిటీటివ్ బుక్స్ అన్నీ కొనుగోలు చేయాలని అన్నారు. దానికి 60 శాతం ప్రాధా న్యత ఈ సంవత్సరం ఇవ్వడం జరిగింది. పాత గ్రంథాలయాలు చాలా ఉన్నాయి కాబట్టి, అవి కాకుండా ఈ సంవత్సరం ప్రత్యేకంగా, జిల్లాలలో కమిటీల ద్వారా ఏ పుస్తకాలు కావాలో అని సెలక్టు చేయడానికి ఆ కమిటీలు జాయింట్ కలెక్టరు ఆధ్వర్యంలో ప్రతి జిల్లాలో కొనుగోలు చేసే అవకాశం ఉంటుంది. ఆయా ప్రాంతాలలో ఉన్న అవసరాలను బట్టి వాళ్లు కొనుగోలు చేయడానికి ఈ జీవో ద్వారా అవకాశం కలగజేయడం జరిగింది.

جناب ابراہیم بن عبداللہ مسقطی: چیرمین صاحب! آج کتب خانہ آصفیہ کی جو تباہی و بربادی ہو رہی ہے، اس کے بارے میں منسٹر صاحب نے ایک لفظ بھی نہیں کہا۔ کم سے کم اس کے لئے تو آپ کچھ بجٹ دیجئے۔ اس میں جس طرح کی کتابیں ہیں، وہ ہندوستان میں ہی نہیں، ساری دنیا میں کہیں بھی نہیں ہیں۔

MR.CHAIRMAN: Masquati Sab, this is not even your question. You should have raised this matter long back. It is a very very important one. If you had raised a question, you would have got a proper reply.

శ్రీ ఎం. హనుమంతరావు : స్టేట్ సెంట్రల్ లైబ్రరిలో సదుపాయాల కోసం ఆదేశించడం జరిగింది. అలాగే డెవలప్‌మెంటు కోసం రూ.2 కోట్లు కేటాయించడం జరిగింది.

అలాగే స్టేట్ సెంట్రల్ లైబ్రరీలో టాయిలెట్ సదుపాయం లేదని నాగేశ్వర్ గారు చెప్పారు. టాయిలెట్ సదుపాయం గురించి ఆదేశాలు ఇవ్వడం జరిగింది. అలాగే దాని అభివృద్ధి కోసం రూ.2 కోట్లు కేటాయించడం జరిగిందని మీ దృష్టికి తెస్తున్నాను.

కొత్తగా లైబ్రరీలు పెట్టడానికి ఇబ్బంది లేదు. అయితే పుస్తకాలు, ఏ జిల్లాలో ఏ సెంటర్లో కావాలనుకుంటున్నారో తెలియజేస్తే పెట్టడానికి వీలుంది.

డా. కె. నాగేశ్వర్ : అధ్యక్షా, హైదరాబాదును వరల్డ్ క్లాస్ సిటీగా చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. అందువల్ల హైదరాబాదులో వరల్డ్ క్లాస్ డిజిటల్ లైబ్రరీని ఏర్పాటు చేస్తే, ఈ నగరానికి ప్రాధాన్యత వస్తుంది. ప్రభుత్వం అంటే ఈ ప్రభుత్వం అని కాదు. తరతరాలుగా ఇవి నిర్లక్ష్యానికి గురయ్యాయి. ఈ దుస్థితిపై ఒక హౌస్ కమిటీని వేసి, ఒక లాంగ్ టెర్మ్ కార్యాచరణ ప్రణాళికతో అభివృద్ధి చేయాలి. ఆ దుస్థితి లేదని, బాగుందని చెప్పుకోవలసిన అవసరం లేదు.

డా.శ్రీ పి.వి. రంగారావు : అధ్యక్షా, నా అనుభవం కింద చెబుతున్నాను గ్రంథాలయాలకు బహుశా 1914లో గాడిచర్ల హరిసర్వోత్తమ రావు గారి నేతృత్వంలో ఈ ఉద్యమం వచ్చింది. వారు దీనికి పితామహుడు. అదే విధంగా మాడపాటి హనుమంతరావు గారు, బూర్గుల రామకృష్ణారావు గారు, రామచంద్రరావు గారి వంటి పెద్దల సహకారంతో గ్రంథాలయోద్యమం తెలంగాణాలో చాలా గొప్పగా నడిచింది. తెలంగాణాలో స్వాతంత్ర్య ఉద్యమం ఎంత బాగా నడిచిందో గ్రంథాలయోద్యమం కూడా అంత బాగా నడిచింది. హైదరాబాదు భారతదేశంలోనే అగ్రగామిగా ఉంది.

ఉ. 11.40

ఇటువంటి గ్రంథాలయాలు వెనుకబడి ఉండడం మనకు అంత మంచిది కాదు. పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలి. ఇంతకు ముందు నాగేశ్వర్ గారు చెప్పినట్లు world class digital library ఒకటి ఎర్పాటు చేయాలి. Chikkadapally లోని State Central Library ని మంత్రి గారు విజిట్ చేయాలి. అక్కడ కవిసామ్రాట్ విశనాథ సత్యనారాయణ హాలు ఉంది. దాన్ని ఎయిర్ కండీషన్ చేస్తే బాగుంటుంది. ఆ ఏరియాలో మనం కొత్తగా బిల్డింగ్ కట్టాల్సిన అవసరం లేదు. పెద్ద స్థలం ఉంది. అక్కడ పెద్ద హాలు పెట్టి, ఆ హాలు ద్వారా చక్కటి ఆదాయం వచ్చే అవకాశం ఉంటుంది. కనుక, చిక్కడపల్లి సిటీ సెంట్రల్ లైబ్రరీలో ఒక మంచి హాలు ఏర్పాటు చేయాల్సిందిగా కోరుతున్నాను. ఇటువంటి చర్యలు తీసుకొంటే గ్రంథాలయాల ప్రశస్తి మనం కాపాడినట్లు అవుతుంది. దక్షిణ భారతదేశ చరిత్రలో గ్రంథాలయ ఉద్యమంలో ఆంధ్రప్రదేశ్‌కి మంచి చరిత్ర ఉంది. హైదరాబాద్ హెల్త్ క్యాపిటల్‌గా ఎలా అయితే ఉందో, అలాగే లైబ్రరీ క్యాపిటల్‌గా హైదరాబాద్ మారాలని కోరుతున్నాను.

శ్రీ ఎమ్. హనుమంతరావు : అధ్యక్షా, నేను గ్రంథలయాన్ని సందర్శించాను. సిటి సెంట్రల్ లైబ్రరీని తప్పనిసరిగా అభివృద్ధి చేస్తాము. నిధుల కొరత లేదు. లైబ్రరిలన్నింటిని ఆన్ లైన్ చేయాలన్న ఆలోచనలో ప్రభుత్వం ఉంది. సభ్యులందరి కోరికా అదే. తప్పనిసరిగా అభివృద్ధి పథంలో చేయడానికి మీటింగ్ పెడతాను. ఈ సబ్జక్టు పై ఇంట్రస్ట్ ఉన్న వారిని పిలిచి ప్రత్యేకమైన చర్యలు తీసుకొంటాను. నిధుల కొరత లేదు. ప్రభుత్వం నిధులను రిలీజ్ చేస్తుంది. హైదరాబాద్‌లో డిజిటల్ లైబ్రరీ ఏర్పాటు చేయాలని కొంత మంది సభ్యులు సూచించారు. ప్రభుత్వానికి కూడా ఆ ఆలోచన ఉంది. ముఖ్య మంత్రి గారు లోగడ ఒక మీటింగ్‌లో పెట్టడం జరిగింది. తప్పకుండా ఈ లైబ్రరీలన్నింటిని మరో రూ.23 కోట్లతో ప్రతి సంవత్సరం అభివృద్ధి చేసే అవకాశం ఉంది. మీ అందరిని పిలిపించి, చర్చించి అభివృద్ధి పథంలో నడపడానికి ప్రభుత్వం అలోచిస్తోందని మీ దృష్టికి తీసుకు వస్తున్నాను.

MR.CHAIRMAN : Now matter under Rule 311.

**311 వ నియమం క్రింద సభ దృష్టికి తేబడిన అంశము**

**విషయం: నిజాం చెక్కర ఫ్యాక్టరీని స్వాధీనం చేసుకోవడం గురించి**

శ్రీ ఆర్. వెంకట్ రామ రెడ్డి : అధ్యక్షా, నేను చక్కెర శాఖ మంత్రి గార్ని కోరేదేమంటే, నిజాం షుగర్ ఫ్యాక్టరీ ని అమ్మినందుకు హౌజ్ కమిటిని వేశారు. ఆ హౌజ్ కమిటి శాసనసభకు నివేదికను సమర్పించింది. దాన్ని ఆమోదిస్తే బాగుంటుంది. ఫ్యాక్టరీలు చాలా తక్కువ ధరకు అమ్మబడ్డాయి. జహీరాబాద్ ఫ్యాక్టరీ రూ. 60 కోట్లకు అమ్మారు. నాలుగు యూనిట్స్‌ని ఒక్కొక్కటి రూ. 60 కోట్లకు అమ్మడం జరిగింది. మొన్న వీరభద్రరావు గారు మాట్లాడుతూ, గత ప్రభుత్వం పొరపాటు చేసి అమ్మిందని చెప్పారు. మా ప్రభుత్వం తప్పు చేసింది, మీరు తీసుకోండి, మీరు తీసుకోండి అని చెప్పారు. ప్రభుత్వం తప్పు చేస్తే, ఈ ప్రభుత్వానికి సవరించాల్సిన బాధ్యత ఉంది. ఈ వ్యవహారం అంతా క్యాబినెట్ సబ్ కమిటి ద్వారా జరిగింది. క్యాబినెట్ ద్వారా కాలేదు. కాబట్టి ప్రభుత్వానికి రద్దు చేసే అధికారం ఉంది. కాబట్టి ప్రభుత్వం ఈ ఫ్యాక్టరీని తీసుకోవాలని కొరుతున్నాను. మా నిజామాబాద్ ప్రజానీకానికి, నిజాం షుగర్ ఫ్యాక్టరీ అన్నా, నిజాం ప్రాజెక్ట్ అన్నా ఎనలేని ప్రేమ. ఈ షుగర్ ఫ్యాక్టరీ హెరిటేజ్ ఫ్యాక్టరీ. ఇంతకు ముందున్న ప్రభుత్వం రైతు వ్యతిరేక ప్రభుత్వం. ఇప్పుడున్న ప్రభుత్వం ప్రో ఫార్మర్స్ ప్రభుత్వం. రాజశేఖరరెడ్డి గారి హయాంలో దీన్ని తీసుకోకపోతే తెలంగాణా ప్రజలు హర్ట్ అవుతారు. సుప్రీం కోర్టు జడ్జిమెంట్ Fertilizers Corporation of India Vs Union Government లో చూస్తే we want to make it అంటే వారు పబ్లిక్‌కి పెట్టకుండా లోపల లోపల చేశారు. అందుకే అన్యాయం జరిగింది. దీన్ని సవరించాల్సిన బాధ్యత ఉంది. అగ్రిమెంట్ విషయంలో కూడా Sale illegal కాబట్టి తీసుకోవద్దు. అగ్రిమెంట్ చేసుకొన్నప్పుడు we will protect అన్నారు. ఈ రెండు విషయాల్లో కూడా గవర్నమెంట్‌కి సంబంధం ఉంది. డెల్టా పేపర్ మిల్స్ వారు డెక్కన్ షుగర్స్ స్థాపించారు. షుగర్ కేన్ ప్రైస్ మనకు ఎక్కువగా ఇస్తామని చెప్పారు. రూ.1150 బోధన్ వారు ఇస్తే, జహీరాబాద్ వారు రూ.1250లు ఇచ్చారు. అంటే వంద రూపాయలు తక్కువగా ఇచ్చారు. అక్కడ 2400 మంది ఉద్యోగులు ఉంటే వారిని తీసేసి కేవలం నాలుగు వందల మందినే తీసుకొన్నారు. చాలా మంది ఉద్యోగులను గోదావరి జిల్లాల నుండి తెచ్చుకొన్నారు. ఈ విధమైన పరిస్థితులు ఉన్నాయి. కాబట్టి, మీరు వెంటనే ఆ ఫ్యాక్టరీని టేకోవర్ చేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎమ్.డి. ఫరీదుద్దీన్ : అధ్యక్షా, నిజాం షుగర్ ఫ్యాక్టరీకి సంబంధించిన నాలుగు యూనిట్స్‌ని ప్రైవేటీ కరించడం పై సభా సంఘం నివేదిక 2.12.2006న ప్రభుత్వ రంగ సంస్థ శాఖకు అందింది. ఈ ఎన్.ఎస్.ఎఫ్.కి సంబంధించిన నివేదికలో 346 పేజీలతో 28 సిఫార్సులు కలిగి ఉన్నాయి. సంబంధిత పరిశీలన అభిప్రాయాలతో నాటి సభా సంఘం చేసిన సిఫార్సులను, వారి విమర్శలను సంబంధిత శాఖలకు పంపించడం జరిగింది. కార్మిక శాఖ కమీషనర్, నిజామాబాద్ కలెక్టర్, చక్కెర శాఖ కమీషనర్‌గార్కి వారి రిమార్క్స్ కోసం పంపించడం జరిగింది. సభా సంఘ సిఫార్సులు పరిశీలనలో ఉన్నాయి. తుది నిర్ణయం త్వరలో తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ పాల్వాయి గోవర్ధనరెడ్డి : అధ్యక్షా, Nizam Sugar Factory is having a long history. ఇది ఆసియా ఖండంలోనే చాలా పెద్ద ఫ్యాక్టరీ. ఎన్.ఎస్.ఎఫ్ ఫ్యాక్టరీకి నిజాం నవాబు 16వేల ఎకరాల భూమి ఇచ్చారు. నిజాం సాగర్ కట్టిన తరువాత, ఈ ప్రాజెక్టుని కట్టడం జరిగింది. అటువంటి ప్రాజెక్టుని పోయిన తెలుగుదేశం ప్రభుత్వం పప్పు, పుట్నాలకు అమ్మింది. ఈ విషయం అందరికి తెలిసిందే. ఒక్క నయాపైసా కూడా తీసుకోకుండా, మూడు వందల కోట్ల రూపాయల విలువ చేసే ఈ ఫ్యాక్టరిని ఒక ప్రైవేటు వ్యక్తికి ఎట్లా ఇస్తారు? ఐదు సంవత్సరాలు ఫ్యాక్టరీని నడుపుకొన్న తరువాత, ఆయన తన షేరు కడతారుట. ఇంత మంచి వ్యాపారం మరొకటి లేదన్నమాట. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్న కాలంలో, నిజాం షుగర్ ఫ్యాక్టరీ, కో-ఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీలు, స్పిన్నింగ్ మిల్స్‌ని విచక్షణారహితంగా అమ్మేశారు. మా ప్రభుత్వం వచ్చిన తరువాత, దీంట్లో కొన్ని యూనిట్స్‌ని పునరుద్ధరించడం జరిగింది. ఎన్.ఎస్.ఎఫ్.లో గవర్నమెంట్‌కి 49 శాతం వాట ఉంది. ప్రైవేటు వారికి 51 శాతం షేర్ ఉంది. దీన్ని అమ్మడమే ఇల్లీగల్ అని చెప్పి all norms, Legal opinion.

ఉ. 11.50

వరల్డు బ్యాంకు ఒపీనియన్ ప్రకారం అమ్మేమని చెబుతున్నారు. వరల్డు బ్యాంకు తన ఒపీనియన్ చెప్పింది. స్విస్ ఛాలెంజ్ మెథడ్‌లో అమ్మకూడదని ఫైండింగ్స్ కూడా ఇచ్చారు.

తర్వాత నిజాం షుగర్ ఫ్యాక్టరీ షేరు 49 శాతం. ఎవరున్నారక్కడ అంటే, ఎం.డి. లేడు. టెంపరరీ ఎం.డి. ఉంటాడక్కడ. ఆఫీసర్సు అంతా చెవులు వినబడని వాళ్ళు, కళ్లు కనబడని వాళ్లు, 75 ఏళ్లకు పైబడిన వాళ్లు ఉంటారు. వాళ్లు మన గవర్నమెంటు వాళ్లు కాదు. వాళ్ల జీతాలెంత అంటే, చీఫ్ సెక్రటరీ కంటే ఎక్కువ శాలరీ తీసుకుంటారు. వాళ్లు ఎవరి చెప్పుచేతల్లో పని చేస్తున్నారంటే, ప్రైవేటు ఎన్‌డిఎస్‌ఎల్ ఫ్యాక్టరీకి చేస్తున్నారు. కాని ఇక్కడకు వచ్చి కూర్చుంటారు. తర్వాత ఒక ప్రిన్సిపల్ సెక్రటరీని వేశారు దానికి. ఆమె సంగతి చెబితే మీరు ఆశ్చర్యపోతారు. వెంకటరామిరెడ్డి గారు, మేము పోయాము. ఆమెకు ఏమీ తెలియదని దానిలో ఉండే లొసుగులు అన్నీ చెప్పాము. ఆమె అమాయకురాలని మేము అనుకున్నాము. మేము చెప్పిన విషయాలన్నీ రాసుకుని మళ్లీ ప్రైవేటు షుగర్ ఫ్యాక్టరీలకు చెప్పింది. గవర్నమెంటులో పని చేసే ఆఫీసర్సు అందరూ ఎన్.ఎస్.ఎఫ్ సంస్థకు దాసులైపోయారు. అక్కడ గవర్నమెంటు మెషినరీ లేదు. ముఖ్యమంత్రి గారికి తెలియడం లేదు. ఆ డిపార్టుమెంటులో దొంగలున్నారు. వాళ్లు ప్రైవేటు వాళ్లకు అమ్మివేస్తున్నారు.

సంతోషం ఏమిటంటే, ముఖ్యమంత్రి గారి దృష్టికి వచ్చింది ఇపుడు. నేను ఒకటే అడుగుతు న్నాను. నిజాం షుగర్ ఫ్యాక్టరీ కోట్ల రూపాయల ప్రాజెక్టు. మరొక విషయం వింటే మీరు ఆశ్చర్యపో తారు అధ్యక్షా. అదేమిటంటే, అక్కడ మెషినరీ అంతా కొత్తది. ఎన్ఎస్ఎఫ్ వారు తెప్పించారు. షుగర్ ఫ్యాక్టరీకి, గవర్నమెంటుకు తెలియకుండా ప్రైవేటు ఓనరు తీసుకుపోయి వేరే షుగర్ ఫ్యాక్టరీ పెట్టుకు న్నాడు. అది కూడా ఫైండింగ్సులో ఇచ్చారు. తర్వాత సీనియర్ అడ్వకేట్ రామకృష్ణారెడ్డి గారు హౌస్ కమిటీలో చెప్పారు. The sale is illegal అని చెప్పారు. చీఫ్ సెక్రటరీ గారి వద్దకు పోతే పాపం ఆయన ఇంట్రెస్టు తీసుకుని, మా ద్వారా విషయాలు తెలుసుకుని, he has prepared a note. తర్వాత ఎన్నిమార్లు ఇంప్లిమెంటేషన్ సెక్రటేరియట్‌కు పోయినా మమ్మల్ని బేవకూఫ్‌లు గానే చూశారు. ఆమె టెర్మ్ అయిపోయిందట. కర్ణాటక కేడరుకు చెందినది. అయినా అక్కడే కూర్చోవడం. ఇంకా కంటిన్యూ అవుతోంది గవర్నమెంటును ముంచడానికి.

నేను ముఖ్యమంత్రి గారిని ఒకటే కోరేది. నిజామాబాదు, మెదక్ ఏరియాలలోని తెలంగాణా రైతుల ఆశలను వమ్ము చేయకుండా ఈ ఎన్ఎస్ఎఫ్‌ను రాక్షసుల బారి నుంచి కాపాడాలని ముఖ్య మంత్రి గారిని కోరుతున్నాను. ఎందుకంటే, నిజాం షుగర్ ఫ్యాక్టరీని తీసుకున్న వారు ఒక పుస్తకాన్ని ప్రింటు చేశారు. అన్నీ అబద్ధాలే. సుప్రీం కోర్టు సొలిసిటర్ జనరల్ ఒపీనియన్‌ని గవర్నమెంటుకు తెలి యకుండా తెప్పించుకున్నారు. గవర్నమెంటుకు తెలియకుండా ఇండస్ట్రీ సెక్రటరీ రాయకుండా ఎట్లా ఇస్తారు? డబ్బులు ఇప్పించి రాయించుకొచ్చారు. దానిని మా ఇంప్లిమెంటేషన్ సెక్రటేరియట్ సపోర్టు చేస్తారు. ఎన్ని ఉత్తరాలున్నాయంటే మీరు నవ్వుతారు. గవర్నమెంటు ఎంత గుడ్డిగా నడుస్తోందా అని. చీఫ్ సెక్రటరీ గారికి తెలియకుండా, ముఖ్యమంత్రి గారికి తెలియకుండా ఎన్ని జరుగుతున్నాయి?

MR.CHAIRMAN: Without giving a proper prior notice to the Chair, making sweeping remarks is against rules.

శ్రీ పాల్వాయి గోవర్ధన రెడ్డి : మేము ఇచ్చింది అదే. కాకపోతే ముఖ్యమంత్రి గారిక్కడ ఉన్నారు. అటువంటి అఫీషియల్సు మీద ఎంక్వయిరీ చేయించి, ఎవరైనా డెప్యుటేషన్‌లో ఉంటే అది క్యాన్సిల్ చేయించండి. చెవులు వినబడని వాళ్లు, కళ్లు కనబడని వాళ్లు రూ. 25 వేల నుంచి రూ. 50 వేల వరకూ జీతాలు తీసుకుంటున్నారు. ఎవరి తాత సొమ్ము? నేను ఒకటే ముఖ్యమంత్రి గారిని కోరేది, మీరు దయచేసి ఆ ఫ్యాక్టరీని టేకోవర్ చేయండి. దేశంలో మొత్తం షుగర్ ఫ్యాక్టరీలు అన్నింటిలో కంటే ఇక్కడ తక్కువ. రూ. 250 కి ఉత్పత్తి అవుతోంది. మిగతా ఫ్యాక్టరీలో రూ. 550. తెలుగుదేశం పార్టీ వాళ్లు వాళ్ల తాత సొమ్మునిచ్చినట్లు ఇచ్చేశారు.

(తెలుగుదేశం పక్షం నుంచి అభ్యంతరాలు)

అత్త సొమ్ము అల్లుడు ధారపోసి నట్లు ఇచ్చేశారు. ఎవరి తాత సొమ్ము? ఎవరి అబ్బ సొమ్ము? సిగ్గు లేదు మాట్లాడటానికి. రైతులకు ఇంతకంటే ద్రోహం మరొకటి లేదు అధ్యక్షా.

( అంతరాయం)

నిజాం షుగర్ ఫ్యాక్టరీ ఎప్పుడూ రైతులను ప్రొటెక్టు చేసేది. ప్రైస్ ఫిక్సప్ అయ్యేక రాష్ట్రంలో అన్ని షుగర్ ఫ్యాక్టరీలలో రేట్సు ఫిక్సప్ అయ్యేది. చంద్రబాబు నాయుడు మిగతా షుగర్ ఫ్యాక్టరీస్‌తో

కుమ్మక్కు అయి, దీనిలో నష్టాలు లేకున్నా ఉన్నట్లు చూపించారు. ఎన్ఎస్ఎఫ్ రూ. 10 కోట్లు అడిగితే 20 శాతం వడ్డీతో తెచ్చారు. తర్వాత, ఎన్ఎస్ఎఫ్ భవనాన్ని కూడా కుదువ పెట్టుకున్నారు. వాళ్ల చేసిన అన్యాయాలు, అక్రమాలూ ప్రజలకు తెలియాలి. ఈ సభ ద్వారా మీ ద్వారా తెలియాలి ప్రజలకు. ఎన్ని కుంభకోణాలు, ఎన్ని దుర్మార్గాలు చేశారు? వాస్తవాలు చెబితే ఎందుకు వాళ్లకు ఏడుపు?

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, పెద్దలు గోవర్ధనరెడ్డి గారు ఆవేశంతో ఎక్కువ మాట్లాడేరు. తాత సొమ్మా, వాళ్ల సొమ్మా అన్నారు. ఆయన పెద్దలు కాబట్టి పట్టించుకోను. ముఖ్యమంత్రి గారు కూడా ఇక్కడున్నారు. ఆనాడు మేము సరైన నిర్ణయం అనుకుని తెలుగుదేశం ప్రభుత్వం చేసింది. మీరు కాదన్నారు. ఆనాడు కూడా అభ్యంతరం పెట్టారు. మీరు వచ్చి 4 సంవత్సరాలు అయింది. ఇంకా మరొక సంవత్సరం ఉంది. దీనిని టేకోవర్ చేయండి. మేము కాదనడం లేదు. మీ విధానం ఏమిటో ప్రకటించి, ఇంకా ఏం చేయాలో, చేయండి. గవర్నమెంటు టేకోవర్ చేయాలంటే, మేము తీసు కున్న నిర్ణయానికి మీరు వస్తే, ఎంత త్వరగా తీసుకుంటే అంత మంచిది. రోజూ మమ్మల్ని తిట్టు కుంటూ కూర్చుంటే ప్రయోజనం ఏముంది?

శ్రీ మహ్మద్ ఫరీదుద్దీన్ : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పినట్లు హౌస్ కమిటీ రిపోర్టు 346 పేజీలతో ఇచ్చింది. చాలా డీటెయిల్డుగా పరిశీలన చేసి, హౌస్ కమిటీ రిపోర్టు ఇవ్వడం జరిగింది. 28 సిఫారసులు ఉన్నాయి. వాటి గురించి, ఇమీడియెట్‌గా నిర్ణయం తీసుకోవాలంటే సాధ్యపడని విషయం.

మ.12.00

(అంతరాయం)

అధ్యక్షా, గత శాసన సభలో నిజాం షుగర్ అమ్మేతామంటే, శాసన సభ స్తంభింప చేయడం జరిగింది. మొత్తం రైతుల శాపం మీకు తగులుతుంది, ఇటువంటి కార్యక్రమాలు చేయకండి, ప్రభుత్వ పరంగా కొనసాగించండని ఎంతమొరపెట్టుకున్నా, వాళ్లు తెగనమ్ముకున్నారు. ఇప్పుడు ఏమో మాట్లాడుతున్నారు. అసలు నిర్వాకం చేసింది వాళ్లు, సమాధానం మేము ఇవ్వాల్సి వస్తుంది. ఏది ఏమైనా, దీంట్లో నిర్ణయాలు తీసుకోవాలంటే a lot of technicalities and legalities are involved. లీగల్ ఒపీనియన్ తీసుకున్న తరువాత......(మైక్ కట్ అయ్యింది)

డా.కె.నాగేశ్వర్: పాలసీ ప్రకటించండి, నిర్ణయం తరువాత చెప్పవచ్చు.

శ్రీ మహ్మద్ ఫరీదుద్దీన్: పాలసీ గురించి చెప్పాలంటే, నేను ఒక సెంటెన్స్ చదువుతాను అధ్యక్షా, 'the NSL vide its letter dated 26th November, 2007 informed the NDCL that the Government has recently decided to reject the auction notice for transfer of equity shares in NDCL" అంటే వాళ్లు ఇచ్చిన అమౌంట్ మేము రిటన్ చేశాము. రెండు చెక్కులు కూడా వాళ్లకు రిటన్ చేశాము, తీసుకోలేదు, కాబట్టి లీగల్ ఒపీనియన్ వచ్చిన తరువాత నిర్ణయం తీసుకుందామనే ఆలోచనతోనే వాళ్లు ఇచ్చిన అమౌంట్‌ను రిటన్ చేశాము.

(అంతరాయం)

శ్రీ చెరుపల్లి సీతారాములు: అధ్యక్షా, మంత్రిగారి సమాధానం తరువాత నేను మాట్లాడతాను.

(అంతరాయం)

శ్రీ మహ్మద్ ఫరీదుద్దీన్ : వాళ్లు మనకు కట్టాల్సి న డబ్బులు కడితే మనం తీసుకోలేదు, రిటన్ చేసినాము. వారు వేరే అకౌంట్‌లో పెట్టి అట్లానే ఉన్నాయి. ఎందుకు తీసుకోలేదంటే, మనం నిర్ణయం తీసుకోబోతున్నాం. మన ఇంటెన్షన్ తీసుకోవాలనే ఇంటెన్షన్ ఉన్నది కాబట్టి ఆ అమౌంట్ తీసుకోలేదు.

**2. 311 వ నియమం క్రింద సభ దృష్టికి తేబడిన అంశము**
**విషయం: చేనేత కార్మికుల స్థితి గతుల గురించి**

MR.CHAIRMAN: Now matter Under Rule 311 conditions of Handloom workers.

శ్రీమతి పి. సబితారెడ్డిః అధ్యక్షా, చేనేత రంగం గ్రామీణ చేతి వృత్తుల వారికి (నేతకారులకు) శాశ్వత ఉపాధిని కల్పించడంలో అధిక సామర్ధ్యం కలిగి ఉన్నందున, గౌరవ ముఖ్యమంత్రి డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డిగారి నాయకత్వంలోని ఈ ప్రభుత్వం, చేనేత రంగానికి అధిక ప్రాధాన్యతను ఇస్తున్నది. ఈ చేనేత రంగం అనుబంధ వృత్తులు, మార్కెటింగు కేంద్రాల ద్వారా అనేక మందికి పరోక్షంగా ఉపాధిని కల్పిస్తున్నది. ప్రభుత్వం మొత్తం పరిస్థితిని సమీక్షించి, చేనేత కారుల సంక్షేమం, అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ఈ క్రింది పేర్కొన్న కార్యక్రమాలను చేపట్టడం జరిగింది.

1) 2003-04 సంవత్సరంలో చేనేత జౌళి శాఖ బడ్జెటు రూ.39.71 కోట్లుగా వుంది. ఆ మొత్తాన్ని మూడు రెట్లు పెంచి 2007-08 సంవత్సరంలో రూ.150.94 కోట్లకు పెంచడం జరిగింది.
2) ఆంధ్ర ప్రదేశ్‌లో ప్రప్రథమంగా ప్రభుత్వం, "అపరెల్ అండ్ టెక్స్‌టైల్ ప్రమోషన్ పాలసీ (2005-2010)" ని ప్రారంభించింది.
3) ప్రభుత్వం, వ్యవసాయ రైతుల ఆత్మహత్యల మొత్తాలతో సమానంగా, వెనుకటి తేదీ నుండి వర్తించే విధంగా 01-04-97 తేదీ నుండి 2007 వరకు 215 మంది మృతుల కుటుంబాలకు రూ.1.5 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియాను మంజూరు చేసింది. అంతేగాక, ప్రత్యేక కేసుగా పరిగణించి, ముఖ్యమంత్రి సహాయనిధి నుండి 114 మంది కుటుంబాలకు రూ.25,000/- ల చొప్పున ఎక్స్‌గ్రేషియాను మంజూరు చేయడమయింది.
4) వృద్ధాప్యపు పింఛన్లు ఇచ్చేందుకోసం నేతకారులకు వయో సడలింపు 65 సంవత్సరాల నుండి 50 సంవత్సరాలకు తగ్గించడమయింది. దేశంలో ఏరాష్ట్రం కూడా ఈవిధంగా చేయలేదనేది మీ దృష్టికి తీసుకువస్తున్నాను. 87,805 మందికి పెన్షన్స్ మంజూరు చేయడమయింది. అంతేగాక, అర్హులైన నేతకారులందరికీ ఇందిరమ్మ కార్యక్రమాన్ని వర్తింపజేయడమయింది. ఈ 87,805 మందికి పెన్షన్స్ ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ఇవ్వడం జరిగింది. అంతకుముందు ఉన్న 30 వేల మందికి పెన్షన్స్ కూడా రూ.75 నుండి రూ.200 చేసి ఇవ్వడం జరుగుతుంది.

5) ప్రభుత్వం, ఒక్కొక్క సొసైటీకి వాటా మూలధన విరాళం రూ.2 లక్షలతో 87 కొత్త సొసైటీల నేతకారుల సహకార సంఘాలకు మంజూరు చేయడమైయింది. ఈ 87 సొసైటీలు కూడా ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత క్రొత్తగా ఏర్పాటుచేయడం జరిగింది.
6) గత సంవత్సరం ఆప్కో విక్రయాలు 2007, జనవరిలో (జనరల్, లైవరీ, యార్న్) రూ.100.9 కోట్లుగా వుంటే 2008 జనవరి నాటికి ఆప్కో రూ.110.1 కోట్ల స్టాకును విక్రయించింది.
7) ప్రభుత్వం సమిష్టి విక్రయ కేంద్రాలను చేపట్టింది. ఇప్పటి వరకు వివిధ ప్రదేశాలలో 20 విక్రయ కేంద్రాలు తెరిచింది. ఇది పేరుకుపోయిన వస్త్ర నిల్వల లిక్విడేషనుకు దోహదమయ్యాయి. అంతేగాక, 9 నేత బజార్లను ప్రారంభించడమయింది. ప్రాథమిక నేతకారుల సహకార సంఘాలకు మార్కెటింగు మద్దతుగా జిల్లా స్థాయి ఎగ్జిబిషన్లను కూడా నిర్వహించడమవుతున్నది.
8) ప్రభుత్వం, 187 చేనేత కార్మికుల సహకార సంఘాలలోని మగ్గాలను ఆధునీకరించేందుకోసం రూ.5.18 కోట్ల మొత్తాన్ని మంజూరు చేసింది.

9) ప్రభుత్వం, సమగ్ర చేనేత అభివృద్ధి పథకం క్రింద, ఒక్కొక్క క్లస్టరుకు గరిష్టంగా రూ.60.00 లక్షల పెట్టుబడి వ్యయంతో, 25 చేనేత అభివృద్ధి క్లస్టర్లను అభివృద్ధి పరుస్తున్నది. వీటికితోడు, గత సంవత్సరం ప్రకాశం జిల్లా చీరాలలో, కడప జిల్లా మాధవరంలలో ఒక్కొక్క దానికి రూ.200 కోట్ల పెట్టుబడి వ్యయంకాగల కేంద్ర సహాయంతో రెండు క్లస్టర్లను అభివృద్ధి పరచడమవుతున్నది.
10) ప్రభుత్వం 34,386 ఇళ్లను మంజూరు చేసింది. అంతేగాక, అర్హులైన నేతకారులందరికీ ఇందిరమ్మ కార్యక్రమాన్ని వర్తింప జేయడమవుతున్నది. ఇందిరమ్మ కార్యక్రమంలో ఇందిరమ్మ ఇళ్లతోబాటు వర్క్ షెడ్ వేసుకోవడానికి రూ.20 వేలు అదనముగా కూడా నేతకారులకు ఇవ్వడం జరుగుతుంది.

11) అంత్యోదయ అన్న యోజన (ఎఎవై) క్రింద, ప్రభుత్వం ప్రతి నెలా 4,000 మంది వికలాంగ నేతకారులకు ఉచితంగా 25 కిలోల బియ్యాన్ని పంపిణీ చేస్తున్నది.
12) ప్రభుత్వం, ఆర్టిజన్ క్రెడిట్ కార్డు పథకం క్రింద, రూ.7,183.21 లక్షల పరపతి సౌకర్యంతో 42,404 మంది నేతకారులకు సహాయం అందించింది.
13) మహాత్మగాంధీ బంకర్ బీమాయోజన పథకంలో 1,00,644 మంది నేతకారులను చేర్చడమయింది. ఈ పథకం పాలసీదారులకు ఆర్థిక సహాయాన్ని అందించడంతోపాటు, 9 నుండి 12 తరగతి వరకు చదువుకొంటున్న నేతకారుల కుటుంబాలలోని పిల్లలకు స్కాలర్‌షిప్పులను అందజేస్తున్నది.
14) హ్యాండ్‌లూమ్ మార్క్ స్కీం అనే పథకాన్ని ప్రారంభించడం జరిగింది. ఆంధ్ర ప్రదేశ్‌లో ప్రప్రథమంగా పోచంపల్లి ఇక్కట్ బ్రాండ్ జియోగ్రాఫికల్ ఇండికేషన్ చట్టం క్రిందకి రిజస్ట్రరు చేయడమయింది.
15) ప్రభుత్వం, నేతకారుల సహకార సంసఘాలకు ఆప్కోకు వడ్డీ సబ్సిడీని ఏర్పాటు చేస్తున్నది. నేతకారులకు వడ్డీ భారాన్ని తగ్గించేందుకోసం రూ.2120.76 లక్షల మొత్తాన్ని విడుదల చేయడమయింది.

16) డిటిహెచ్‌పిపై మార్కెటింగ్ ప్రోత్సాహకం క్రింద, 515 ప్రాథమిక నేతకారుల సహకార సంఘాలు, ఆప్కో ఎపిహెచ్‌డిసిలకు రూ.2398.74 లక్షల మొత్తాన్ని విడుదల చేయడమయింది.
17) ఒకే పర్యాయం 10 శాతం రీ–ఇంబర్స్‌మెంటు పథకం క్రింద 315 ప్రాథమిక నేతకారుల సంఘాలకు, ఆప్కోకు రూ.1625.31 లక్షల మొత్తాన్ని విడుదల చేయడమయింది.
18) ఇంటిగ్రేటెడ్ హ్యాండ్లూమ్ ట్రెయినింగ్ ప్రాజెక్టు (ఇహెచ్‌టిపి) క్రింద, 198 శిక్షణా కార్యక్రమాలను నిర్వహించి, ఇప్పటి వరకు 3960 నేతకారులకు శిక్షణ ఇవ్వడమయింది.
19) ప్రభుత్వం ఇటీవల తీసుకున్న కొన్ని ముఖ్యమైన చర్యలుః–

ప్రభుత్వం, చేనేత కారుల ఆరోగ్య బీమా పథకం క్రింద ఒక్కొక్క నేతకారునికి రూ.89.13 పైసలు ప్రీమియంను మంజూరు చేసి, ఈ పథకం 1,50,000 మంది నేతకారుల కుటుంబాలకు వర్తింపజేసేందుకు సంవత్సరానికి రూ.1.34 కోట్ల మొత్తాన్ని విడుదల చేసింది. ఇది వీవర్ భరించాల్సింది ప్రభుత్వం భరించడానికి నిర్ణయం తీసుకోవడం జరిగింది.

ప్రభుత్వం సంవత్సరానికి రూ.7.50 కోట్ల పెట్టుబడి వ్యయంతో ప్రాథమిక నేతకారుల సహకార సంఘాలకు యార్న్, డైస్, కెమికల్స్ కొనుగోళ్లపై 10 శాతం సబ్సిడీని కూడా మంజూరు చేయడమైయింది.

ప్రభుత్వం 1-4-2008 నుండి "ఆర్టిజన్ క్రెడిట్ కార్డ్ వీవర్స్ గ్రూపుల క్రిందకి వచ్చే నేతకారుల సహకార సంఘాలకు నేతకారులకు, "పావలా వడ్డీ " పథకాన్ని అమలు పరుస్తుంది.

మ.12.10

శ్రీ చేరుపల్లి సీతారాములు:-అధ్యక్షా, మంత్రిగారు చాలా సుధీర్ఘమైన వివరణ ఇచ్చారు . అయితే నాకున్నటువంటి అభిప్రాయం ఏమిటంటే అసలు ఆకలి అయితుంది అమ్మా అంటే బొట్టు పెట్టుకో, కాటుక పెట్టుకో, పౌడర్ రాసుకో అన్నట్టున్నది. పాయింట్ ఏమిటంటే మౌలికమైన విషయాలు పరిష్కారం కాకుండా చేనేత కార్మికుల బ్రతుకుల్లో మార్పు రాదు. గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రమాణ స్వీకారం చేసే రోజున నా హయాంలో ఆత్మహత్యలు అంటూ ఉండవు, అని అన్నారు. రైతులు, చేనేత కార్మికులకు సంబంధించిన ఫైలు మీద మొదటి సంతకం పెట్టాడు, చాలా సంతోషం . దాని మీద అందరు అనుకున్నది కూడా ఏమిటంటే వీరి ప్రభుత్వంలో ఆత్మహత్యలు జరుగవు అని . కానీ అధ్యక్షా, మా నల్లగొండ జిల్లాలోనే 39 మంది చచ్చిపోయారు . మొత్తం రాష్ట్రంలో 540 మంది ఆత్మహత్యలు చేసుకున్నారు . దీనికి ఎక్స్‌గ్రేషియా మా జిల్లాలో 29 మందికి ఇచ్చారు . మిగతా వాళ్లకు ఇవ్వలేదు . ఆ ఇచ్చింది కూడా రీయింబర్సుమెంటు రాలేదని మా కలెక్టరు గారు అంటున్నారు. అసలు దీనికి కారణం ఏమిటి? ఆత్మహత్యలు లేకుండా నివారించేటటువంటి చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది . ఇంకొక ముఖ్యమైన అంశం అధ్యక్షా, చేనేత, జౌళి రంగాల విషయంలో మేకను తోడేలును ఒక్క దగ్గర కట్టేసిన విధానం అనుసరిస్తుంది ఈ ప్రభుత్వం . దానివల్ల చేనేత బడ్జెట్ జౌళి రంగానికి ఎక్కువ పోతుంది . అందువల్ల చేనేత రంగానికి ఒక ప్రత్యేక బడ్జెట్ ఇవ్వాలి . ఇప్పుడు చేనేతకు, జౌళికి కలిపి plan, non-plan క్రింద 157 కోట్లు అధ్యక్షా . మేం అడుగుతున్నది చేనేతకు

సెపరేట్ బడ్జెట్ ఇచ్చి కనీసం 300 కోట్లు కేటాయించమని . రెండున్నర లక్షల మంది నేత కార్మికులు ఉన్నారని ప్రభుత్వం గుర్తింపు కార్డులు ఇచ్చింది . ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పుననైనా ఇవ్వాలి కదా బడ్జెట్‌లో? అసలు బడ్జెట్ కేటాయింపులోనే చేనేత కార్మికులను నిర్లక్ష్యం చేసిన పరిస్థితి ఉన్నది . ఇంకొక ముఖ్యమైన విషయం అసలు కూలీ పెంచడం లేదు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కూలీ పెరగడం లేదు అధ్యక్షా, కూలీ రేట్లు ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి రెవ్యూ చేసి చట్టంలో అమలు చేయాలి . కానీ ఆరు, ఏడు, ఎనిమిది సంవత్సరాలు అయినా రెవ్యూ చేయడం లేదు, కూలీ పెరగడం లేదు . దాని వల్ల చేనేత కార్మికుల ఇండ్లకు తాళాలు పెట్టి ఉపాధి హామీ పథకం క్రింద పనులకు పోతున్నారు అధ్యక్షా . వలసలు పోతున్నటువంటి పరిస్థితి . అందువల్ల మెయిన్ పాయింటు ఏమిటంటే కూలీ పెంచాలి, కూలీ పెంచితే వాళ్లు మగ్గం మీద ఆధారపడి బ్రతకడానికి అవకాశం ఉంటుంది . ఇది చెప్పకుండా, కూలీ పెంచకుండా పై పై చర్యలు చేయడం వల్ల ప్రయోజనం లేదు అధ్యక్షా . అందువల్ల ఈ విషయంలో సభలో గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు కూడా ఉన్నారు . ఇది చాలా ముఖ్యమైన విషయం, ఈ విషయంలో చొరవ చూపాలని కోరుతున్నాను . తర్వాత సహకార సంఘాలకు అన్నింటికీ పని చెప్పడం లేదు . పది శాతం సభ్యులకు కూడా పని చెప్పడం లేదు . సహకార సంఘాలన్నీ దివాలా తీశాయి . సహకార సంఘాలకు ఇవ్వవలసినటువంటి ప్రభుత్వ రాయితీలు పది సంవత్సరాల నుంచి రానటువంటి కూడా ఉన్నాయి . గతంలో తెలుగుదేశం ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం ఇచ్చినటువంటి నిధులను సహకార సంఘాలకు ఇవ్వకుండా ప్రభుత్వం వాడుకున్న పరిస్థితి ఉన్నది . వాటికి వ్యతిరేకంగా ఫైట్ చేశాము . ఆ ఫైట్‌లో గౌరవ ముఖ్యమంత్రిగారు పాల్గొన్న పోచంపల్లి సభలో ఉన్నారు. నేను కూడా ఆ సభలో ఉన్నాను, ఇది చాలా తప్పు అని వారు కూడా చెప్పారు . కానీ ఈరోజు బడ్జెట్‌లో తగిన కేటాయింపు లేక పోవడం చాలా బాధాకరమైన విషయం . అందుకని దివాలా తీసిన సహకార సంఘాల క్యాన్సిరేటు రద్దు చేయాలి, ఫ్రెష్‌గా క్యాన్సిరేట్ ఇవ్వాలని మేము కోరడం అనేది జరుగుతుంది. అదే విధంగా సహాకార సంఘంలో ఉన్నటువంటి స్పిన్నింగు మిల్లులు మూత పడ్డాయి, non-co.operative కు కానీ co-operative కు గానీ గవర్నమెంటు నుంచి ఎంకరేజ్‌మెంటు లేదు . యార్న్‌లను తయారు చేయడం లేదు . చేనేత కార్మికులకు యార్న్‌లు ఇవ్వడం లేదు . ప్రైవేటుకు అమ్ముకుంటున్నారు . మిల్లులకు అమ్ముకుంటున్నారు . మిల్లుల పోటీకి చేనేత తట్టుకోవడం లేదు . దానివల్ల 22 రకాల రిజర్వేషను అన్నారు . 11 చేశారు . 11 కూడా అమలు జరగడం లేదు. అందుకనే పవర్‌లూమ్ పోటీని తట్టుకోలేక పోవడం వల్ల ఇది దివాలా తీసే పరిస్థితి ఉంది. ఈ విషయంలో కూడా ప్రభుత్వం ఆలోచన చేయాల్సిన పరిస్థితి ఉంది అధ్యక్షా. ఇంకొక విషయం ఏమిటంటే టెక్స్‌టైల్ రంగానికి ప్రభుత్వం ఎక్కువ priority ఇస్తున్నది. మాకు అభ్యంతరం లేదు కానీ హ్యాండ్లూమ్ పార్కులకు అవకాశం ఇవ్వండి . ఒక్కొక్క పార్కు పెడితే రెండు వేలు మూడు వేల మగ్గాలకు అవకాశం ఉంది, కూలీ పెంచడానికి అవకాశం ఉంది . కానీ హండ్లూమ్ పార్కులకు ఎక్కువ అవకాశం ఇస్తే ఉపయోగం జరుగుతుంది అనేది నాకు ఉన్నటువంటి అభిప్రాయం అధ్యక్షా . పావలా వడ్డీ సమస్య కూడా ఉంది . ఒక్కొక్క మగ్గానికి నేరుగా లక్ష రూపాయల చొప్పున పావలా వడ్డీ ఇవ్వండి . అది కొంత ఉపయోగం జరుగుతుంది . నేరుగా మగ్గం నేసే కార్మికుడికి అందే అవకాశం ఉంది . చివరి విషయం ఏమిటంటే గౌరవ ముఖ్యమంత్రిగారే దీనికి ఒక మీటింగు ఏర్పాటు చేసి ఈ చేనేత రంగంలో ఉన్నటువంటి ప్రముఖులను, అన్ని రాజకీయ పార్టీలను మన MLC ల్లో ఈ రంగం మీద అభిమానం ఉన్న వారిని అదే విధంగా ఈ రంగంతో సంబంధం ఉన్నటువంటి వారందరినీ కూడా పిలిచి ఒక మీటింగు పెడితే

చాలా విషయాలు చర్చించుకొని చేనేత కార్మికుల సమస్యలను శాశ్వతంగా పరిష్కారం చేయడానికి ఒక ప్రయత్నం చేయడం మంచిదని నాకు ఒక అభిప్రాయం ఉంది . గౌరవ ముఖ్యమంత్రిగారు స్వయంగా సభలో ఉన్నారు కాబట్టి ఈ విషయంలో చొరవ తీసుకొని చేనేత కార్మికుల కంటి నీళ్లను తుడిచే బాధ్యత తీసుకోవాలని నేను ఈ సందర్భంగా విజ్ఞప్తి చేస్తున్నాను .

శ్రీమతి పి. సబితా ఇంద్రారెడ్డి:- అధ్యక్షా, వాస్తవంగా ముఖ్యమంత్రి గారు పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత రైతాంగం తర్వాత బాగా చితికి పోయిన రంగం చేనేత రంగం అని గ్రహించి చాలా చర్యలు తీసుకుంటున్నాం అధ్యక్షా. రోశయ్య గారు నిపుణుల కమిటీ వేసి suggestions తీసుకోవడం జరిగింది . అసలు ఎక్కడ సమస్య ఉంది, ఆ సమస్యను ఏ విధంగా పరిష్కరించాలి అన్నప్పుడు నిపుణులైన వారిని అడిగి, ఆ రంగానికి సంబంధించిన వారిని అడిగి 32 సిఫార్సులు చేస్తూ దాంట్లో 30 ఆమోదించి అమలు చేస్తున్నాము అధ్యక్షా . ఇవన్నీ అంచెల వారీగా అమలు చేస్తున్నప్పుడు వాళ్లు ఆర్థికంగా వృద్ధి చెందడానికి అవకాశం ఉంది అని చాలా చర్యలు తీసుకుంటున్నాం అధ్యక్షా . మొదట్లో అధికారంలోకి రాగానే గౌరవ ముఖ్యమంత్రిగారు కేంద్రం దృష్టికి 9% excise duty ని మాఫీ చేయమని మొదటి ప్రయత్నంగా చేసి దాన్ని మాఫీ చేయించడం వల్ల నిజంగా ఎంతో మందికి మేలు జరిగింది . తర్వాత బడ్జెట్ అనేది రూ.39 కోట్ల నుండి రూ.150 కోట్లకు పెంచామంటేనే ఈ రంగం పట్ల ఈ ప్రభుత్వానికి ఉన్న చిత్త శుద్ధి ఒకసారి గమనించాలని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను అధ్యక్షా. ఇదే కాకుండా ఆత్మహత్య చేసుకున్న వీవర్సుకు అందరికీ కూడా రైతాంగానికి ఇస్తున్నట్లు 1 లక్ష 50 వేలు ఇవ్వాలని అది కూడా 1997 సంవత్సరం నుంచి ఆత్మహత్యలు చేసుకున్న వాళ్లందరినీ కూడా, 2004 సంవత్సరం నుంచే కాకుండా తెలుగు దేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఆత్మహత్యలు చేసుకున్న వీవర్సుకు కూడా ఎంక్వైరీ చేసి ఇవ్వమని చెప్పడం జరిగింది అధ్యక్షా . ఆ విధంగా 1997 నుండి ఆత్మహత్యలు చేసుకున్న వాళ్లందరినీ ఎంక్వైరీ చేస్తే 401 మంది ఆత్మహత్యలు చేసుకున్నట్లుగా ఫిర్యాదులు వచ్చాయి. దీంట్లో అధ్యక్షా ముఖ్యంగా 260 ఆత్మహత్యలేమో పవర్‌లూంకు సంబంధించినవి అని, 141 హ్యాండ్లూం సెక్టార్‌కు సంబంధించినవి అని రావడం జరిగింది. జిల్లా స్థాయిలో, డివిజన్ స్థాయిలో కమిటీలు ఇప్పటి వరకు అక్కడి నుండి స్క్రీన్ చేసి పంపిస్తుంటారు అధ్యక్షా . 369 కేసులు ఆ విధంగా స్క్రీన్ చేసి పంపించిన వాటికి ఎక్స్‌గ్రేషియా ఇవ్వడం జరిగింది . ప్రత్యేకంగా నల్లగొండ గురించి ప్రస్తావించారు . అక్కడ 18 death cases ఇంకా పెండింగులో ఉన్నాయి అని ఇన్‌ఫర్‌మేషన్ మా దగ్గర ఉంది అధ్యక్షా . కానీ జిల్లా నుండి రిపోర్టు రావలసిన అవసరం ఉన్నది . దాన్ని తెప్పించుకొని వీలైనంత తొందరలో వాటిని కూడా solve చేస్తామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను .

వీవర్సుకు కూలీ పెంచడం ద్వారానే వాళ్లు ఆర్థికంగా ఎదగడానికి అవకాశం ఉంది అనేది గౌరవ సభ్యులు తెలియజేస్తున్నారు అధ్యక్షా . వీవర్సుకు కూలీ అంటే సహకార రంగంలో ఉన్న వాళ్లందరికీ కూడా అధ్యక్షా. అప్పును ఈ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆ అప్పును వెంటనే strengthen చేయాలనే ఆలోచనతో ముఖ్యమంత్రిగారు ప్రత్యేకంగా ఈ విషయంలో చొరవ తీసుకున్నారు . చేనేత కార్మికులకు సంబంధించిన సొసైటీలో ఉన్న వాళ్లందరికీ కూడా 10% నుండి 30% వరకు wages పెంచడం జరిగింది . కాబట్టి సహకార సంఘంలో ఉన్న వాళ్లందరికీ కూడా ఆ విధంగా పెంచి ఇవ్వడం జరుగుతుంది . ముఖ్యంగా ఈ విధంగా ఆప్కోను strengthen చేసినప్పుడే నేత కార్మికులకు

సంబంధించిన పని కల్పించడం కానీ లేకపోతే వాళ్ల నేసిన బట్టను సేల్ చేయడానికి మార్కెటింగు చేయడంలో గానీ ఇబ్బంది ఉండదు అనే ఉద్దేశ్యంతోనే ముఖ్యంగా ఆప్కోకి రూ.50 కోట్లు మార్జిన్ మనీ మంజూరు ఇప్పించడం జరిగింది . అది కూడా 20% సబ్సిడీతో ఇప్పించడం జరిగింది . అదే కాకుండా ముఖ్యంగా వేరే డిపార్టుమెంట్సు అన్నీ కూడా ఆప్కో ద్వారానే బట్టలు తీసుకోవాలని కూడా గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రత్యేకంగా ఆదేశించడం జరిగింది . 2000 సంవత్సరం నుంచి ఆప్కోకి బాకీ ఉన్న డిపార్టుమెంట్లు అన్నీ కూడా బకాయిలు చెల్లించే విధంగా చర్యలు తీసుకున్నాము అధ్యక్షా .

మ.12.20

ఆప్కో వస్త్రాలు సేల్ చేయడంలో కానీ మార్కెటింగ్ చేయడంలోకాని, ఇబ్బంది వుండదనే ఉద్దేశంతోనే ముఖ్యంగా ఆప్కోకు యాభై కోట్ల మార్జిన్ మనీ మంజూరు ఇప్పించడం జరిగింది. అది కూడా ఇరవై శాతం సబ్సిడితో ఇప్పించడం జరిగింది. అదే కాకుండా ముఖ్యంగా వేరే డిపార్టుమెంట్లు అన్ని కూడా ఆప్కో ద్వారానే క్లాత్ తీసుకోవాలని గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రత్యేకంగా ఆదేశించడం జరిగింది. 2000సంవత్సరం నుండి ఆప్కో కు బాకీ వున్న అన్ని డిపార్టుమెంట్లు కూడా బకాయిలు చెల్లించేటట్లు కూడా చొరవ తీసుకున్నాము. 2000 సంవత్సరం నుండి అప్పుగా తీసుకున్న బకాయిలను తిరిగి అన్ని డిపార్టుమెంట్లు ఆప్కోకు చెల్లించే విధంగా నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఆప్కో వస్త్రాలను అరువుపై కొనుగోలుకు ప్రభుత్వోద్యోగులకు ప్రత్యేకంగా పండుగ అడ్వాన్సు పథకాన్ని కూడా పునరుద్దరించడం జరిగింది. ఇవే కాకుండా ముఖ్యంగా దేవాదాయ శాఖకు సంబంధించిన దేవాలయాలుగాని, పోలీసు డిపార్టుమెంటు గాని, మెడికల్ అండ్ హెల్త్ డిపార్టుమెంటు గాని, సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంటు గాని, ఆప్కో ద్వారానే అన్ని డిపార్టుమెంట్లు క్లాత్ తీసుకోవాలని ప్రత్యేకమైన ఆదేశం ప్రభుత్వం ఇవ్వడం జరిగింది. ఈ విధంగా పని కల్పించి వాళ్ల దగ్గర వున్న క్లాత్ కూడా కొనుగోలు చేయడానికి ప్రత్యేకమైన చర్యలు తీసుకోవడం కూడా జరిగిందని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. తరువాత పార్కుల విషయంలో హ్యాండ్లూమ్స్ అండ్ టెక్స్‌టైల్స్ పార్కులు ఏర్పాటు చేయడంలో అభ్యంతరం లేదు. చేనేత పార్కులు ఏర్పాటు చేయడంలో చొరవ తీసుకొమ్మని చెబుతూ వున్నారు. ఇవే కాకుండా నూలు సరఫరా చేయడంలో కూడా చాలా శ్రద్ధతీసుకోవడం జరిగింది. ఈ డిపార్టుమెంట్లు ఇంతకు ముందు వున్న డిపోల కన్నా 58 ఎక్కువ డిపోలు పనిచేసేటట్లు చొరవ తీసుకోవడం జరిగింది. ఇవే గాక యార్న్ డిపోలు కూడా ఇంకా ఎక్కువ ఏర్పాటు చేసి యార్న్ కూడా సరఫరా చేయడం జరుగుతుంది. ముఖ్యంగా యార్న్‌పైన పదిశాతం సబ్సిడి, దేశంలో ఏ రాష్ట్రంలో పది శాతం సబ్సిడిగాని, పావలవడ్డిపై ఋణాలు గాని ఇప్పటి వరకు ఇంప్లిమెంట్ చేయలేదు. గౌరవ ముఖ్య మంత్రి గారు తీసుకున్న ఈ రెండు నిర్ణయాల వల్ల దేశంలోనే ఇలాంటి నిర్ణయం ఏ రాష్ట్రంలో తీసుకోలేదు. మిగితా రాష్ట్రాలను కూడా ఇలాంటి నిర్ణయాలు తీసుకోండి అని కేంద్ర ప్రభుత్వం ప్రతి రాష్ట్రానికీ ఉత్తరాలు వ్రాయడం జరిగింది. ప్రత్యేకంగా ఆంధ్ర రాష్ట్రం తీసుకున్న ఈ రెండు చర్యల వల్ల వీవర్స్‌కు మేలు కలుగుతుంది. సాధ్యమైనంత వరకు వీవర్సుకు అండగా నిలబడాలని ఈ రాష్ట్ర ప్రభుత్వం చాలా నిర్ణయాలు తీసుకుంటోంది. ముఖ్యంగా ఈ చేనేత క్లస్టర్స్ అభివృద్ధి పథకం . పోయిన సంవత్సరం రెండు క్లస్టర్స్ అభివృద్ధి చేస్తే, ఈ సంవత్సరం 25 క్లస్టర్స్ అభివృద్ధి చేస్తున్నాం . దీంట్లో సహకార రంగంలో లేని వాళ్లు, సహకారేతర రంగంలో ముఖ్యమంత్రి గారిని కలిసినపుడు వారు ఎప్పుడు మాకు అదే చెబుతూ వుంటారు. చేనేత వీవర్స్ అనగానే మనం ఏది తీసుకున్నా గూడా సహకార రంగంలోని వీవర్స్ మాత్రమే బెనిఫిట్

అవుతున్నారు. సహకారేతర రంగంలో వున్న వీవర్స్ కూడా బెనిఫిట్ అయ్యేటట్లు చూడాలని చెప్పినపుడు, ఈ క్లస్టర్స్ విషయంలో ప్రత్యేకంగా కూడా శ్రద్ధ తీసుకోవడం జరిగింది.ఇవి 25 క్లస్టర్స్ క్రొత్తగా కూడా వీటిని అభివృద్ధి చేస్తున్నాం . ముఖ్యంగా మర మగ్గాల గురించి చెప్పాను. ఈ మరమగ్గాల ఆధునీకీకరణకు కూడా ఇంతకు ముందుచెబుతున్నట్లు చిన్న తరహా, మరియు సహకార రంగంలో మరమగ్గాల ఆధునీకీకరణ, ఉత్పాదన, నాణ్యతను, మజూరి మరియు ఆదాయపు స్థాయిని పెంచి స్థానిక మరియు అంతర్జాతీయ మార్కెట్లలో మరమగ్గాల కార్మికుల పోటీకి తట్టుకునేటట్టు మరమగ్గాల ఆధునీకీకరణనుకూడా ప్రవేశపెట్టడం జరిగింది. దీంట్లో కార్మికునికి ప్రభుత్వం ద్వారా పది వేల రూపాయల చొప్పున రెండు మరమగ్గాలకు సబ్సిడిని కూడా ఇవ్వడం జరిగింది. అదే కాకుండా ముఖ్యంగా సంక్షోభంలో వున్న ఈ మరమగ్గాల యూనిట్లకు ఉపశమనం కల్పించే నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ చార్జీల సబ్సిడీని రాయితీ పథకాన్ని ప్రవేశ పెట్టడం జరిగింది. ప్రభుత్వం ఈ పథకం క్రింద యూనిట్ ధర యాభై శాతం రాయితీ అనగా రూ. 1.74 పైసల నుండి రూ. 0.87 పైసలకు తగ్గించడం జరిగింది. ప్రభుత్వం ఈ పథకం క్రింద ఆంధ్రప్రదేశ్ ట్రాన్స్‌కో వారికి విద్యుత్‌శక్తి చార్జీల క్రింద నష్టం భర్తీ నిమిత్తం 2001 నుండి 2006-07 సంవత్సరంలో రూ. 18.50 లక్షలు మంజూరు చేసింది. ఈ 50% సబ్సిడి క్రింద, ఈ పథకం క్రింద ప్రతి సంవత్సరం నలభై వేల మరమగ్గాలకు లబ్ధి జరుగుతుంది. 2007-08 వ సంవత్సరములో ఆరు కోట్ల రూపాయల బడ్జెటును కేటాయించడం జరిగింది. దీనికిగాను, ఇప్పటికే రూ. 2.61 లక్షలను విడుదల చేయడం కూడా జరిగింది. ఈ మొత్తం యాభై శాతం కాబట్టి, ఆంధ్రప్రదేశ్ ట్రాన్స్‌కో కు జమ చేయడం జరుగుతుందని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. చేనేత వర్గానికి ఈ విధంగా సహకారం అందిస్తూ ఆంధ్ర రాష్ట్రంలోనే చేనేత, జౌళి, మరమగ్గాలు, దుస్తుల తయారీలో అసంఘిటిత కార్మికులు ముఖ్యంగా నిరుద్యోగ యువత, ముఖ్యంగా స్త్రీలకు స్థిరమైన జీవనోపాధి కల్పించుట కొరకు అప్పరల్ పార్కులు, టెక్స్‌టైల్స్ పార్కులు స్థాపించడం జరుగుతోంది. ఈ రంగంలో వారికి శిక్షణనిచ్చి వారికి కావల్సిన మౌళిక సదుపాయాలు ఏర్పాటు చేసి తగినటువంటి జీవనాధారం కల్పించాలని ప్రభుత్వ ముఖ్యోద్దేశం . దీనిలో భాగంగానే ఇంతకు ముందు నేను చెప్పినట్లు టెక్స్‌టైల్స్ మరియు అప్పరల్ ప్రమోషన్ పాలసీ 2005 పేరున ఒక విధానం ప్రకటించింది. దీని ద్వారా ....

శ్రీ దాడి వీరభద్రరావు: Sir, మంత్రి గారు కొంచెం బ్రీఫ్ చేస్తే, మళ్లీ బడ్జెట్‌పై చర్చ వుంది.

శ్రీమతి పి.సబితా ఇంద్రా రెడ్డి: చాలా చేస్తున్నాను చెప్పాలంటే , important రంగం కదండి.

(అంతరాయం)

MR. CHAIRMAN: He is very selfish. Veerabhadra Rao garu, You are very selfish. మంత్రి గారు ఈ సారి ఎవ్వరూకూడా ప్రశ్నలు వేయకుండా చెబుతున్నారు.

శ్రీమతి పి.సబితా ఇంద్రా రెడ్డి: అధ్యక్షా, ఇప్పటి వరకు మూడు అప్పరల్ పార్కులు, పది టెక్స్‌టైల్స్ పార్కులు ఉన్నాయి. ఈ పాలసీ ద్వారా మూడు అప్పరల్ పార్కుల పనులు కూడా మొదలైనాయి. చేసిన పనులు చాలా వున్నాయి. ఇవన్నీ సభ్యులకు చెప్పాలి. ఇంకొంచెం టైమ్ కావాలి. మూడు అప్పరల్ పార్కులు, పది టెక్స్‌టైల్స్ పార్కులు ముఖ్యంగా నాలుగు చేనేత పార్కులు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. దేశంలో మొట్టమొదటి సారి చేనేత పార్కులు

ఏర్పాటు చేసింది మన రాష్ట్రములోనే అని మాత్రం చాలా గర్వంగా చెప్పగల్గుతున్నాము. గౌరవ సభ్యుల దృష్టికి ఒక విషయం తీసుకురావాలి. చేనేత పార్కులలో ఒకటి పోచంపల్లిలో ఉంది. ప్రాజెక్టు కాస్టు రూ.18 కోట్లు. దీంట్లో కేంద్ర ప్రభుత్వం వాటా, రాష్ట్ర ప్రభుత్వం వాటా అన్ని మొత్తం కలిపి 18 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టడం జరుగుతుంది. ఇక్కడ ఐదు వేల మగ్గాలు పెట్టినారు. వాళ్లే వీవర్స్ పెట్టుకోవడం జరిగింది. నిజంగా ఇది దేశంలో మొదటి పార్కు. సీతారాములు గారికి బాగా idea ఉంటుంది ఇది. కాబట్టి ఇప్పుడు అక్కడ లూమ్ కూడా మొదలు అయింది. ఐదు వేల మందికి ఉపాధి కూడా కల్పిస్తున్నాం . చేసిన పనులు ఇవన్ని. ఇంకొక మూడు చేనేత పార్కులను ఏర్పాటు చేస్తున్నాం . చీరాల చేనేత పార్కు ఒకటి. గద్వాల చేనేత పార్కు రెండవది, మూడవది వెంకటగిరి చేనేత పార్కు . ఇవే కాకుండా ముఖ్యంగా ఈ పావల వడ్డి స్కీము. దీని గురించి ఒక నిమిషం చెప్పాలి. మీ సలహాలు కూడా ఇవ్వవచ్చుండి. పావల వడ్డి అనేది నిజంగానే ఈరోజు మొదటగా ముఖ్యంగా ముఖ్య మంత్రి గారి దృష్టికి ఒకటి తీసుకెళ్లాం . అది పావల వడ్డి స్కీము. ఆరోజు డిసైడ్ చేసిన రోజు, చేనేత సహకార సం ఘాలకు సంబంధించి మాత్రమే పావల వడ్డి స్కీము వర్తించేటట్లు ఆరోజు మేము డిపార్టుమెంటు తరుపున నిర్ణయం తీసుకోవడం జరిగింది. కాని గౌరవ ముఖ్య మంత్రి గారు మళ్లీ పిలిచి సహకార రంగంలో వున్న వారికే పావల వడ్డీ ఇస్తే సహకారేతర రంగంలో బయట వున్న వాళ్లకు ఎలా, వాళ్లకూ ఇబ్బంది ఉంది అని చెప్పి, immediate గా మళ్లీ పిలిచి Artisan Credit Cards అందరికి కూడా దాదాపు ఒక లక్షా యాభై వేల మందికి క్రెడిట్ కార్డ్స్ ఇచ్చి వాళ్లందరికి కూడా పావలవడ్డీ వర్తించేటట్లు నిర్ణయం తీసుకొమ్మని ఆ విధంగా బడ్జెటులో అమౌంట్ అలాట్ చేసిన ముఖ్య మంత్రి గారికి ధన్యవాదాలు చెబుతున్నాను. దాదాపుగా రూ. 36 కోట్లకు సంబంధించి ఉంది. అదే కాకుండా యార్న్ సబ్సిడి కూడా అందరికి ఇచ్చేటట్లు దాదాపు ఒక లక్షా యాభై వేల మందికి యార్న్ సబ్సిడి ఆప్కో ద్వారా స్పెషల్‌గా డిపోలు ఏర్పాటు చేసి ఇవ్వమని కూడా చెప్పడం జరిగింది. ఇవి ఈ ప్రభుత్వం చేనేత వర్గానికి తీసుకుంటున్న చర్యలు. ఇంకా ఏమన్నా సలహాలు సూచనలు వుంటే తప్పకుండా వాటిపై చర్యలు తీసుకొవడం జరుగుతుంది.

మిస్టర్ ఛైర్మన్: సితారాములు గారు మరల రీ ఒపెన్ చేస్తే, నాలుగు పేజీలు వస్తుంది.

శ్రీ సి.హెచ్.సీతారాములు : అధ్యక్షా, మంత్రి గారు హ్యాండ్‌లూమ్స్ పార్కుల విషయం చెప్పారు. ఐదు వేల మందికి మగ్గాలు ఏర్పాటు చేశారని చెప్పారు. ఉద్దేశం వుండొచ్చు. కాని ఇప్పటికి 25, 30 మగ్గాలకన్నా ఎక్కువగా start కాలేదు. మొదలు అయ్యిందన్న మాట మాత్రం వాస్తవమే. అయితే అదే విధంగా హ్యాండ్‌లూమ్స్ పార్కులు ఎక్కువ పెడితే బెటర్ అని మా అభిప్రాయం . రెండవది ఏమంటే, మా జిల్లాకు అరవై లక్షల రూపాయలు నాలుగేళ్ల క్రితం ఇచ్చింది. కేంద్ర ప్రభుత్వం నిధులు ఏవి కూడా పవర్ లూమ్స్ మాడర్నైజేషన్ స్కీము క్రింద నాలుగేళ్ల నుంచి నిధులు ఖర్చు పెట్టడంలేదు. హ్యాండ్‌లూమ్స్ ఏ.డి.ఇ. వారి దగ్గర డబ్బులు మురిగిపోతున్నాయి. ఆ విషయము మీద ఏమి చర్యలు తీసుకుంటారనేది మొదటి విషయము. రెండవది గౌరవ ముఖ్య మంత్రి గారు ఇక్కడే వున్నారు కాబట్టి, ఈ పవర్ లూమ్స్‌కు సబ్సిడి అంటే హ్యాండ్‌లూమ్స్ మరియు టెక్స్‌టైల్స్ డిపార్టుమెంటు ద్వారా సబ్సిడి ఇస్తున్నారు. దాని వల్ల ఏమవుతుందంటే ఆ డిపార్టుమెంటు ద్వారా సకాలంలో డబ్బులు చెల్లించకపోతే కరెంటు వాళ్లు కరెంటు డిస్‌కనెక్టు చేయడానికి నోటీసులు ఇస్తున్నారు. నా అభ్యర్థన ఏమంటే ఆ సబ్సిడిని ప్రభుత్వమే టేక్ అప్ చేస్తే, వాళ్లకు ప్రతిసారి ఇబ్బంది

లేకుండా శాశ్వతమైనటువంటి పరిష్కారం కలుగుతుంది. ఆ డిపార్టుమెంటుకు లింకు చేయటం ద్వారా డిపార్టుమెంటు వారు సకాలంలో డబ్బులు చెల్లించకపోవడం వల్ల పవర్ లూమ్స్ వాళ్లకు నష్టం జరుగుతుంది. వారు అభద్రతాభావానికి గురవుతున్నారు. ఈ విషయములో గౌరవ ముఖ్య మంత్రి గారికి నేను ఒక మెమోరాండం కూడా ఇవ్వడం జరిగింది. సిరిసిల్ల వాళ్లు, నల్లగొండ వాళ్లు, ఇతర జిల్లాలకు సంబంధించిన వాళ్ల విషయములో మెమోరాండం ఇచ్చాం . ఈ విషయములో కూడా ఒక నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నాం . ఫైనల్‌గా ముఖ్య మంత్రి గారు ఒక మీటింగ్ ఏర్పాటు చేసి కొన్ని సమస్యలు పరిష్కారం చేయడానికి ఆలోచిస్తున్నారు. కాని మౌళికమైనటువంటి ఇష్యూస్ కొన్ని వున్నాయి. దాన్ని మరింత లోతుగా చర్చించి పరిష్కారం చేయాలి. గౌరవ మంత్రి రోశయ్య గారు 32 అంశాల మీద నివేదిక ఇచ్చారు. టెక్స్‌టైల్ రంగానికి ఎక్కువ చాన్స్‌లు ఇచ్చారు. ఎక్కువ రాయితీలకు ప్రపోజల్స్ పెట్టారు. హ్యాండ్‌లూమ్స్ రంగాన్ని నిర్లక్షం చేయడమనేది జరిగింది. ఆ విషయాలు కూడా గౌరవ ముఖ్య మంత్రి గారు ఒక మీటింగ్‌ను ఏర్పాటు చేస్తే మంచిదని నేను భావిస్తున్నాను.

మ.12.30

శ్రీ బి. రాధాకృష్ణయ్య : అధ్యక్షా, చేనేత వారి పరిస్థితులు ఆత్మవంచనకు వెళ్లి గత 1997 నుంచి ఆత్మహత్యలు జరుగుతున్నాయి. ఈ పరంపర కొనసాగుతున్న తరుణంలో గౌరవ రాజశేఖర రెడ్డి గారి నాయకత్వంలో ప్రభుత్వం ఏర్పడింది. అప్పటి వరకూ చేనేత వారి పరిస్థితులు టోటల్‌గా అగమ్య గోచరంగా అయిపోయి, అదే కనక రాజశేఖర రెడ్డి గారు రాకపోయి వుంటే 300 కాదు 3 వేలు, 4 వేలు ఆత్మహత్యలకు వెళ్లిపోయే పరిస్థితులుండేవి. అటువంటి పరిస్థితులలో ఈ ప్రభుత్వం వచ్చి ఆదుకుంది. ఇప్పుడు చూడండి, గుంటూరు జిల్లాలో 50 కోఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్సు ఉన్నాయి. 11 కోఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్సు ఉంటే గత ప్రభుత్వం వాటిని కూటి నీళ్లకు అమ్మేసినట్టు అమ్మేసింది. ఇది ఫ్యాక్టు.

మిస్టర్ ఛైర్మన్ : తెలిసిన విషయాలు చెప్పడం ఎందుకు? కొత్తగా చెప్పేదేమిటి దీనిలో?

శ్రీ బి. రాధాకృష్ణయ్య : చేనేత కార్మికులకు పర్మనెంట్ రెమిడీ కావాలి. మంత్రి గారు చెప్పి నట్లు చాలా బెనిఫిట్సు ఇచ్చారు. చాలా పథకాలు పెట్టారు. అవి తాత్కాలికంగానే ఉపయోగపడతాయి. కాని పర్మనెంట్ రెమిడీ చేనేత కార్మికులకు కావాలి. ఇప్పటికే 80 శాతం చేనేత పనిని వదిలిపెట్టి పక్కకు వెళ్లారు. 20 శాతం మాత్రమే ఇందులో ఉన్నారు. How to retain them అనేది మెయిన్ సబ్జెక్టు. వాళ్లను రీటెయిన్ చేసుకోవాలంటే పర్మనెంటుగా వాళ్లకు లైఫ్ గ్యారంటీ ఇవ్వాలి. రూ.200 పెన్షను ఇస్తున్నారు సంతోషమే. చిన్న చిన్న పథకాలకు 10 శాతం రిబేట్ ఇస్తున్నారు. ప్రావిడెంట్ ఫండ్ గాని, ఇ.ఎస్.ఐ. గాని వాళ్లకు తీసుకువచ్చి, పర్మనెంట్ వెల్ఫేర్ బెనిఫిట్స్ వారికివ్వాలని, ఎగ్జామిన్ చేస్తారా అని కోరుతున్నాను.

శ్రీమతి పి. సబితా ఇంద్రారెడ్డి : అధ్యక్షా, మరమగ్గాల విషయంలో ట్రాన్స్‌కో చెల్లించవలసినది డిలే అయితే ఇబ్బంది అవుతోందని అన్నారు. అది మేము గ్రహించాము. కాబట్టే ఖచ్చితంగా ట్రాన్స్‌కో టైము లోపల రిలీజు చేయాలని ముఖ్యమంత్రి గారు చెప్పడం జరిగింది. డిపార్టుమెంటు తరపున కేర్ తీసుకుంటాము. నల్గొండ జిల్లా పవర్‌లూమ్ ఆధునికీకరణకు మంజూరు అయిన ఎమౌంటు కలెక్టరు

వద్ద ఉన్న మాట వాస్తవం. నేను వచ్చేక మళ్లీ ఎంక్వయిరీ చేయించాను. అక్కడ నుంచి కలెక్టరు రిపోర్టు రాలేదు. నిబంధనల మేరకు కొనుగోలు చేయనిపక్షంలో ఆ విధంగా ఉంటుంది. రీఎంక్వయిరీ చేయించమని చెప్పడం జరిగింది. మళ్లీ ఒకసారి ఎగ్జామిన్ చేసి డబ్బులు అక్కడే ఉన్నాయి కాబట్టి, ఇది చేస్తాము. మీరు చెప్పినట్లు కార్మికులకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలనే ఉద్దేశ్యంతో 3 చేనేత పార్కులు తీసుకురావడం జరిగింది. పోచంపల్లిలో ఇంకా కొన్ని మగ్గాలు పెట్టారు. ఇంకా కొన్ని మగ్గాలు ప్రిపేర్ అయి, త్వరలోనే స్టార్టు అవుతాయని మీకు తెలియజేస్తున్నాను. ఈ రోజు పవర్ లూమ్ మగ్గాల సంఖ్య 30 వేల నుంచి 55 వేల వరకూ పెరగడం జరిగింది. తర్వాత పవర్‌లూమ్ టారిఫ్ కింద బడ్జెటులో ఎమౌంటు ప్రత్యేకంగా పెట్టడం జరిగింది.

అలాగే పెద్దలు రాధాకృష్ణయ్య గారు చెప్పింది ఎగ్జామిన్ చేస్తాము. మళ్లీ ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువెడతామని తెలియజేస్తున్నాను.

## సభా సమక్షములో ఉంచిన పత్రము

MR.CHAIRMAN: All the papers are deemed to have been laid on the Table of the House.

"A Copy of the 24th Annual Report for the year 2002-2003 pertaining to Andhra Pradesh State Housing Corporation Limited under Section 619-A(3) of the Companies Act, 1956."

## 2008-2009 సంవత్సరం సాధారణ బడ్జెట్‌పై చర్చ (కొనసాగింపు)

శ్రీ దాడి వీరభద్ర రావు : అధ్యక్షా, ఇందాకా మేము మౌనం పాటించినపుడు గౌ.ఛైర్మన్ గారు, గౌ.ముఖ్యమంత్రి గారు, గౌ. డెప్యూటీ ఛైర్మన్ గారు, ప్రతిపక్ష మిత్రులు, నాయకులు మాకు తగిన సమయం కేటాయించాలని కోరారు. తమరు కూడా తగిన న్యాయం చేస్తామని చెప్పినందుకు ధన్యవాదాలు. నిన్న జరిగిన సంఘటన విషయానికొస్తే కష్టపడి తయారు చేసుకుని, మెంటల్‌గా ప్రిపేర్ అయ్యాక మధ్యలో ఆపు చేయమని మాకు చెప్పడం జరిగింది. దురదృష్టకరమైన సంఘటన. దానికి మేము కూడా చింతిస్తున్నాము. అటువంటి సంఘటనలు మరోసారి జరగ కూడదని, అధ్యక్షులు మాకు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ ప్రారంభిస్తున్నాను. ముఖ్యమంత్రి గారు నిన్న చెప్పారు, భవిష్యత్తులో మధ్యాహ్నం గం.1.30 లకు పూర్తయ్యేలా చూడాలని, పెద్దలు చాలా మంది ఉన్నారని అన్నారు.

మిస్టర్ ఛైర్మన్ : అందరూ కోఆపరేట్ చేయాలి. చెబుతారు గాని చేయడం లేదు. వాళ్లవరకూ వచ్చేసరికి ఇంకొక్క నిముషం అంటారు.

శ్రీ దాడి వీరభద్ర రావు : అధ్యక్షా, నేను 1.30 గంటలకు క్లోజ్ చేస్తాను. మనకు బడ్జెటులో పబ్లిక్ డెట్ గురించి ఇవ్వడం జరిగింది. రుణాలు 1995 కి రూ.17 వేల కోట్లు రాష్ట్రం తీసుకువచ్చింది.

రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా రిపోర్టు ప్రకారం 2007-08 నాటికి రూ.1 లక్షా 19 వేల కోట్లు అవుట్ స్టాండింగ్ డెట్ ఉంది. కాంగ్రెసు ప్రభుత్వ హయాములో చెన్నారెడ్డి గారు వరల్డు బ్యాంకు నుంచి నిధులు తీసుకురావడం ప్రారంభించారు. వారి టైములో మొత్తం రూ.17 వేల కోట్లు తెచ్చారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాములో 9 సంవత్సరాలలో రూ. 41 వేల కోట్లు తీసుకురావడం జరిగింది. ఈ 4 సంవత్సరాలలో కాంగ్రెసు ప్రభుత్వ హయాములో రూ. 61 వేల కోట్లు అప్పు తీసుకురావడం జరిగింది. ఈ విధంగా ఎనలైజ్ చేస్తే తెలుగుదేశం ప్రభుత్వం హయాములో సంవత్సరానికి రూ.4,500 కోట్లు ఏవరేజ్‌గా రుణాలు తీసుకువస్తే కాంగ్రెసు ప్రభుత్వం ఈ 4 ఏళ్లలో సంవత్సరానికి రూ.15 వేల కోట్లు చొప్పున అప్పులు తీసుకురావడం జరిగింది. ఇంతకు ముందు తెలుగుదేశం ప్రభుత్వ హయాములో ప్రపంచ బ్యాంకు నుంచి రూ.7 వేల కోట్లు గ్రాంటు కూడా తీసుకురావడం జరిగింది. ఇప్పుడే మైనా గ్రాంట్సు వచ్చాయో లేదో నాకు సమాచారం లేదు. ఈ విధంగా చూస్తే, గతంలో కామెంట్సు చేశారు తెలుగుదేశం ప్రభుత్వ హయాములో వారు స్నోలు, పౌడర్లు రాసుకోడానికి ఉపయోగించారని చెప్పడం జరిగింది. నేను అడుగుతున్నాను, తమ దృష్టికి తెస్తున్నాను ప్రభుత్వానికి తెలియజేయడానికి. ఆనాడు ప్రపంచబ్యాంకు నుంచి తెచ్చిన రూ.41 వేల కోట్లు ఈ రాష్ట్రంలో ఇన్‌ఫ్రాస్ట్రక్చరు క్రియేట్ చేయడానికి ఉపయోగించడం జరిగింది.

Mr. Chairman, Sir, I would further like to inform that a sum of Rs. 6,772.00 crores was allocated to the Irrigation Sector. అందులో ఎ.పి. ఎలక్ట్రానిక్ రీస్ట్రక్చరింగ్ ప్రాజెక్టుకు రూ.3,343 కోట్లు ఖర్చు పెట్టడం జరిగింది. ఎ.పి. ఇరిగేషన్‌కి రూ.2,201 కోట్లు, కె.సి. కెనాల్ ఆధునికీకరణకు రూ. 1107 కోట్లు, ఎ.పి.వెల్ ప్రాజెక్టుకి రు.73 కోట్లు, నేషనల్ హైడ్రాలజీకి రూ.46 కోట్లు, డిపెప్‌కి రూ.440 కోట్లు, ఎ.పి.ఆర్.ఆర్.పి. వెలుగుకు రూ.2,892 కోట్లు, ఎ.పి. ఫస్ట్ రిఫరల్ హాస్పిటల్స్‌కు రూ.608 కోట్లు తీసుకువచ్చి, బ్రహ్మాండంగా హాస్పిటల్సు కట్టడం జరిగింది. ఈవేళ హాస్పిటల్సు అన్నీ ఈ నిధులతో కట్టినవే.

మ. 12.40

స్టేట్ హైవేలను బాగుచేయాడానికి రూ. 1845 కోట్లు ఖర్చు చేయడం జరిగింది. పవర్ సెక్టర్ ఆధునికీకరణ కోసం, ఈ రోజు కరెంటు వస్తోందంటే, ఆనాడు, మెయిన్‌గా పవర్ సెక్టర్‌లో ప్రయోగాలు చేయడం వల్ల, ఆనాడు చేసిన ప్రయోగాల వల్ల రూ. 1040 కోట్లు ఈ గ్రాంటు నుండి ఖర్చు చేయడం వల్ల ఈ రోజు నిరంతరంగా విద్యుత్‌ని తీసుకురావడం జరిగింది. కాంగ్రేస్ ప్రభుత్వం వచ్చిన తరువాత విద్యుత్ ప్రొడక్షన్ ఏమీ లేదు. Economy Restructuring Project కి రూ.360 కోట్లు, Hazard mitigation Prljectకి రూ.265 కోట్లు, Technical Education కి రూ.99 కోట్లు, ఈ రకంగా మొత్తం మీద రాష్ట్రంలో కొంత ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ని క్రియేట్ చేయడం ద్వారా అభివృద్ధి కార్యక్రమాలు ఖర్చు చేశామే తప్ప ఏ విధంగా దుర్వినియోగం చేయలేదు. ప్రభుత్వం దగ్గర సమాచారం ఉంటే, వారు చెప్పినట్లు స్నో, పౌడర్లకు, పాండ్స్ కంపెనీకి, లక్మే కంపెనీలకి ఎంత ఇచ్చామో తెలియజేస్తే మేము కూడా తెలుసుకొంటాము. ఆనాటి ప్రభుత్వం ప్రపంచ బ్యాంకు నుండి ఋణం తీసుకువస్తున్నప్పుడు వీరు తీవ్రంగా వ్యతిరేకించారు. 'రాష్ట్రాన్ని ప్రపంచ బ్యాంకుకు తాకట్టు పెడుతున్న తెలుగుదేశం ప్రభుత్వాన్ని కట్టకట్టి ఏట్లో పడేయాలని' కాంగ్రేస్ వారు అన్నారు. రాజశేఖరరెడ్డిగారు ప్రపంచ బ్యాంకు షరతులకు తలొగ్గి, 'మేము రుణాలు తీసుకోము, అవసరమైతే ఇతర ఆర్థిక సంస్థల నుండి తీసు

కొంటామని' అన్నారు. అలాగే చంద్రబాబునాయుడు ప్రపంచ బ్యాంకుకి చీఫ్ ఎగ్జిక్యూటీవ్ ఆఫీసర్‌గా పనిచేస్తున్నారని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని చంద్రబాబు అప్పుల ఊబిలోకి నెట్టాడని, ఈవేళ రూ.44 వేల కోట్ల రూపాయల అప్పు ఉందని, జీవించే ప్రతి వ్యక్తికి, పుట్టబోయే ప్రతి పిల్లవాడికి రూ.7వేల చొప్పున అప్పు ఉంటుందని చెప్పడం జరిగింది. ప్రపంచ బ్యాంకు నిధులు తేవడాన్ని వ్యతిరేకించిన ఈ రాష్ట్ర ప్రభుత్వం, ఈ నాలుగు సంవత్సరాల్లో మా పిరియడ్‌ని అధిగమించి రూ. 61 వేల కోట్ల అప్పులు తీసుకురావడం జరిగింది. ఋణభారం పెరిగింది. ఈ రోజు, ప్రతి ఒక్కరిపై పసి పిల్లవాడి సహితంగా, ఋణ భారం సంవత్సరానికి రూ.11 వేలుగా ఉంది. That is the burden. తలసరి పన్నుల భారం చూస్తే, ప్రతి మనిషి చెల్లించే పన్ను, ఈ రోజు ఆవరేజ్‌గా ప్రతి ఒక్కరూ, రాష్ట్రం తాలుకు పన్ను భారం చూస్తే, ఒక్కొక్కరిపై రోజుకి ఐదు రూపాయల చొప్పున గతంలో 3.4.2004 లో భారం ఉంటే ఈ రోజు రోజుకి రూ 13 చొప్పున పన్ను భారం పడుతోంది. నెలకు రూ. 390 లు పన్ను భారం, సంవత్సరానికి రూ. 4680 లు పన్ను భారం పడుతోంది. ఈ విధంగా రాష్ట్రం తాలుకు అప్పులను పెంచిన క్రెడిట్ వీరికి దక్కింది. ఈనాడు ప్రపంచ బ్యాంకు నుండి అప్పులు ఎందుకు తీసుకువస్తున్నారని అడిగితే, ముఖ్యమంత్రి గారు అంటున్నారు, కొందరు ప్రపంచ బ్యాంకుని భూతంగా చిత్రీకరించారు. ప్రపంచ బ్యాంకు కావచ్చు, లేక దారినపోయే దానయ్య కావచ్చు, మంచి చెప్పినప్పుడు ఆచరించడంలో తప్పేముందని అన్నారు. వీరు త్రాగునీరిచ్చే కుళాయిలకు మీటర్స్ పెట్టడం జరిగింది. ఇది ప్రపంచ బ్యాంకు షరతు. వారు ప్రపంచ బ్యాంకు షరతులకు తలొగ్గకుండా తీసుకొంటామని చెప్పి, షరతులకు తలొగ్గి చేస్తున్నారు. విజయవాడ దగ్గర కొంత మంది ప్రజలు కుళాయిలకు మీటర్స్ పెట్టడమేమని అడిగితే, ప్రపంచ బ్యాంకు సిఫార్సులు మంచివే. కాబట్టే మేము అమలు చేస్తున్నామని ముఖ్యమంత్రి గారు చెప్పడం జరిగింది. ప్రపంచ బ్యాంకు నుండి అప్పులు తెస్తే తప్పేమీ లేదని, అప్పులు తెచ్చి ఆస్థులు కూడ బెడుతున్నామని, షరతులు లేని అప్పులు తెస్తున్నామని చెప్పారు. వారు అప్పులు తెచ్చినప్పుడు, ఉన్న షరతుల పత్రాలను సభ ముందు పెడితే అన్ని విషయాలు అందరికి అర్థమౌతాయని తెలియజేస్తున్నాను. మంచి నీటికి మీటర్స్ పెట్టారు. సాగు నీటికి మీటర్స్ పెడుతున్నారు. చెరుకు ఆయకట్టు దారుల నుండి ప్రపంచ బ్యాంకు నిబంధనలను అనుసరించి సెస్‌ను వసూలు చేయబోతున్నారు. మునిసిపాలిటీ రోడ్ల ప్రక్కన ఉన్న కాలువలు తీయడానికి, క్లీన్ చేయడానికి కూడా సర్వీస్ ట్యాక్స్‌లు వేయబోతున్నారు. ప్రపంచ బ్యాంకు షరతులు ఏవిధంగా ఉన్నాయంటే, నడవడానికి, కూర్చోడానికి, తినడానికి పడుకోడానికి పన్ను విధించే విధంగా ఉంటాయి. దీనికి సంబంధించి ప్రత్యేకంగా ఒక నోటీసు మీకు ఇవ్వడం జరుగుతోంది. ఈనాడు ప్రపంచ బ్యాంకుకి రాష్ట్రాన్ని తాకట్టు పెట్టే విధంగా వీరు అడుగులు వేస్తున్నారు. ఆనాడు ప్రపంచ బ్యాంకు ఋణాలు వద్దన్న వీరు, ఈనాడు దానిపైనే ఆధారపడి ప్రభుత్వాన్ని నడిపే విధానాన్ని మీ ద్వారా సభ దృష్టికి తీసుకువస్తున్నాము.

అధ్యక్షా, ప్రభుత్వ పరిపాలనలో అవినీతి విచ్చల విడిగా పెరిగింది. ఎక్కడ చూసినా మామూళ్లు విపరీతంగా పెరిగిపోయాయి. అధికారుల్లో అలసత్వం, అవినీతి, నిర్లక్ష్యం పెరిగిందని మనవి చేస్తున్నాను. ఏ స్థాయిలో అధికారులను చూసిన, క్రింది స్థాయి నుండి మండల స్థాయి వరకు, మండల స్థాయి నుండి జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయి వరకు డబ్బు తీసుకోవడం తప్పు కాదనే నిర్ణయానికి రావడం జరిగింది. ఎక్సైజ్ శాఖలో నెల వారీ మామూళు, మంత్రి ఏ విధంగా షాపుల నుండి వసూళ్లు చేస్తున్నారో అందరికి తెలిసిందే. బెల్ట్ షాప్స్ విచ్చల విడిగా నడవడానికి వీలుగా పర్మిషన్స్ ఇవ్వడంలో మామూళ్లు తీసుకొంటున్నారు. అర్ధరాత్రి నుండి తెల్లవారే వరకు బార్ల ను తెరిచి ఉంచడానికి మామూళ్లు తీసుకొంటున్నారు. Corruption is linked with these activities. Commercial

Taxes, Police Department, Revenue Department, Mines & Geology Department, Registration Dept, లలో అవినీతి విపరీతంగా ఉంది. మునిసిపాలిటీల్లో, హుడా లో ప్లాన్స్ అప్రూవల్ విషయాలో అవినీతి, ప్రజలను వేదిస్తున్న సమస్యలు కనిపిస్తున్నాయి. వీటి విషయమై అధికారులను అడిగితే, మేము ట్రాన్స్‌ఫర్స్ కోసం, ఖర్చు చేసుకోవాల్సి వస్తోందని అంటున్నారు. ఇక్కడ పని చేయడానికి గాను మా పైన ఉన్న రాజకీయ నాయకులకు డబ్బు ఇవ్వాల్సి వస్తోందని వారు చెప్పడం జరుగుతోంది. అవినీతి అనేది ఒక మూలమైన ఆయుధంగా చేసుకొని ఈ ప్రభుత్వం రావడం జరిగింది. ప్రజలు కూడా అలవాటు పడే పరిస్థితి వచ్చింది. డబ్బు ఇస్తే గానీ పని జరుగదు, ఏ పని కావాలంటే, ఆ పనిని ఈ కాంగ్రేస్ ప్రభుత్వంలో డబ్బిచ్చి చేసుకోవచ్చనే అభిప్రాయానికి ప్రజలు రావడం జరిగింది. అభివృద్ధికి ఎంత కృషి చేసినా, అవినీతి రూపు మాపకపోతే ప్రజలు క్షమించని పరిస్థితి ఉంటుందని తెలియజేస్తున్నాను. గ్రామీణ వ్యవస్థ చిన్నాభిన్నమైంది. గ్రామాలకు వెళ్లే రోడ్లు ఏమైపోయాయి? రోడ్ల గుంటలు పూడ్చడానికి ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయడం లేదే? సంవత్సరం వారిగా ఇచ్చే మెయింటెనెన్స్ ఛార్జీలను కూడా మీ ప్రభుత్వం రిలీజ్ చేయడం లేదు. జిల్లా పరిషత్‌లో ఉన్న రోడ్లు, మండల రోడ్లు బాగు చేసే పరిస్థితి కనిపించడం లేదు.ఆర్ అండ్ బి రోడ్లు కూడ అస్తవ్యస్థంగా ఉండడం జరిగింది. వేసిన రోడ్లకు బిల్లులు చెల్లించడానికి డబ్బు లేదు. రాబోయే రోజుల్లో కూడా శాంక్షన్ చేయడానికి నిధులు లేని పరిస్థితుల్లో రావడమన్నది జరుగుతోంది. తుఫానులు వస్తున్నాయి, వర్షాలు వస్తున్నాయి, రైతులు నష్టపోతున్నారు. తుఫానుల వల్ల నష్టపరిహారం మాట దేవుడెరుగు, ఉన్న రోడ్లన్ని పాడైపోయి ఇబ్బందులు పడాల్సి వస్తోందని రైతులు ఆవేదన రైతులు చెందుతున్నారు.

(మిస్టర్ డెప్యూటీ స్పీకర్ అధ్యక్ష స్థానం లోకి వచ్చారు)

గ్రామాల్లో వీధి దీపాల్లేని పరిస్థితి ఉంది. సర్పంచ్‌లకు కరెంట్ బిల్స్‌ని మీరు కట్టుకోండని చెప్పే పరిస్థితి వస్తోంది. విద్యా, వైద్యరంగాలు నేడు పూర్తిగా నిర్లక్ష్యం చేయబడ్డాయి. చాలా పాఠశాలల్లో టీచర్స్ లేరు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో డాక్టర్ల కొరత ఉంది. నర్సులు లేరు. నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరుగుతున్నాయి. ఎస్.సి. ఎస్.టి. బి.సి. మరియు మైనారిటీల సంక్షేమం పూర్తిగా నిర్లక్ష్యానికి గురికాబడుతోంది. ఏ విద్యార్థికి న్యాయం జరగడం లేదు. నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరగడం వల్ల సామాన్య మానవుడు దిక్కుతోచని పరిస్థితిలో కాలం వెళ్లబుచ్చుతున్నాడు. నిత్యవసర వస్తువుల ధరలను కంట్రోల్ చేయడానికి ప్రభుత్వం ప్రత్యేకమైన శ్రద్ధ వహించి చర్యలుచేపట్టాలని కోరుతున్నాను. ధరలను కంట్రోల్ చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. ప్రాంతీయ బోర్డులను వేస్తామన్నారు. అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామన్నారు. కానీ వీటికి కావాల్సిన నిధులు ఏవని ఛైర్మన్స్ అడుగుతున్నారు. నిధులు లేని ఈ బోర్డులకు మేము ఛైర్మన్స్‌గా ఉండమని వారు అంటున్నారు. అసలు ప్రాంతీయ బోర్డులు ఉన్నాయా, లేవా? ఉంటే వీటిని నడిపే నాథుడు ఎవరు? ఉంటే నిధులు ఎన్ని కేటాయిస్తున్నారు. మీరు కేవలం సలహా సంప్రతింపులని అంటున్నారే తప్ప నిధులు ఇచ్చే పరిస్థితిలో లేరు.

మ.12.50

పరిపాలన లేదు. పరిపాలన ఏ మాత్రం లేదని కాంగ్రెసు ఎమ్మెల్యేలే చెబుతున్నారు. ఎక్కడ ఉంది పరిపాలన? ఎక్కడ ఉంది అభివృద్ధి? మేము అడగటం కాదు, మీ ఎమ్మెల్యేలే ప్రశ్నిస్తున్న పరి

స్థితి. ప్రాజెక్టులలో ముఖ్యమంత్రికి, మంత్రులకు, జూనియర్ ఇంజనీర్లకు 15 శాతం కమిషన్లు మాకు మామూలే అని కాంగ్రెసు ఎం.పి. గారే ప్రకటన ఇచ్చిన పరిస్థితి మనం చూస్తున్నాం. ప్రభుత్వంపై తీవ్ర మైన వ్యతిరేకత వచ్చింది జాగ్రత్తగా చూసుకోండి అని దిగ్విజయసింగు గారే చెప్పడం జరిగింది. ప్రభుత్వంపై వ్యతిరేకత ఉంటే దానిని చూసుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఈ విధంగా చూస్తే రకరకాలైన ఆందోళనలు వస్తున్నాయి. ఏ శాఖలోనూ కూడా ప్రశాంత వాతావరణం పరిస్థితి లేదు. ఏ వర్గం చూసినా ఈ ప్రభుత్వం వల్ల అశాంతిని ఫేస్ చేసే పరిస్థితి.

ముఖ్యంగా రైతుల పరిస్థితి అధ్వాన్నంగా ఉంది. రాష్ట్రంలో రైతుల కుటుంబాలు 1 కోటి 20 లక్షలు ఉన్నాయి. అందులో సన్నకారు చిన్నకారు రైతులు 83.50 శాతం. అంటే చాలా చిన్న రైతులు ఒక ఎకరం, 3 ఎకరాలు ఉన్న వారు. వారి పరిస్థితి దిన దిన గండం నూరేళ్ల ఆయుష్షులా ఉంది. పెట్టు బడి పెట్టడానికి డబ్బులు ఉండటం లేదు. ఎరువులు వెయ్యడానికి డబ్బులు ఉండటం లేదు. నీరు, ప్రకృతి మీద ఆధారపడి, తుఫానులు వస్తే వాటికి బలై, కరువు వస్తే దానికి బలైపోయే పరిస్థితి. పంట ఇంటికి వచ్చేవరకు సెక్యూరిటీ లేని పరిస్థితి . ఇంతా ఖర్చు చేసి, వరదలు, ఉప్పెనలు దాటుకుని చివ రకు నాలుగు బస్తాలు ఇంటికి చేర్చుకోలేని పరిస్థితి. అప్పులు చేసి పాయకారీలు కట్టుకుంటున్నారు. ప్రకాశం వంటి జిల్లాలలో నష్టాల పరిస్థితి చూస్తే, కట్టిన డబ్బు కూడా వృధా అయ్యే పరిస్థితి. మళ్లీ తిరిగి అప్పులకు వెళ్లే పరిస్థితి. ముఖ్యమంత్రి గారు అన్నారు. నేను ముఖ్యమంత్రి నైతే ఒక్క రైతు కూడా ఆత్మహత్య చేసుకోకుండా చూస్తానని. చూసేది ఏముంది? రైతుల పరిస్థితి ఆ రకంగా అధ్వాన్నంగా ఉంది కాబట్టే 5 వేల మంది ఆత్మహత్యలు చేసుకున్నారు. ఈవేళ రైతులు ఆత్మహత్యలు చేసుకోకపో యినా, జీవచ్ఛవాలుగా ఉండే పరిస్థితి. రైతులు ఎంత దారుణంగా ఉన్నారంటే సంక్రాంతికి ఒక పంచో, తువ్వాలో కొనుక్కునే పరిస్థితి లేదు. పిల్లలను చదివించడానికి డబ్బు లేదు. పెళ్లిళ్లు చెయ్యడానికి, కట్న కానుకలు ఇవ్వడానికి డబ్బు లేదు. ఆ పరిస్థితిలో సన్న, చిన్నకారు రైతులు ఉన్నారు.

కాంగ్రెసు పార్టీ వారు చాలా హామీలు ఇవ్వడం జరిగింది. రైతులను ఉద్ధరిస్తామని చెప్పడం జరి గింది. అరచేతిలో స్వర్గం అన్నారు. ఖర్చు చేస్తున్నారు, డబ్బు ఖర్చు చేయడం లేదని అనడం లేదు. ఆదర్శ రైతులు 50 వేల మందికి వెయ్యి రూపాయల చొప్పున ఇచ్చారు. అధ్యక్షా, అవి నిజంగా సిన్సి యర్‌గా చూస్తే, రైతులకు దక్కాయా? కాంగ్రెసు కార్యకర్తలకు రైతుల పేరు మీద ఇచ్చారు. మాకు రావలసిన డబ్బు కాంగ్రెసు కార్యకర్తలు తీసుకున్నారని రైతులు ఆందోళన చెందుతున్నారు. దీనిని తప్పనిసరిగా పరిశీలన చేయాలి.

పురుగుల మందులు కల్తీ. ఎక్కడ చూసినా కల్తీయే. విత్తనాలు కల్తీ, ఎరువులు కల్తీ. ఏదైనా బ్లాకులో కొనుక్కునే పరిస్థితి. సాధారణంగా విత్తనాలు సరఫరా చేయలేని పరిస్థితి. రైతులు క్యూలో వెళ్లాల్సిన పరిస్థితి. వెడితే లాఠీలు, కాల్పులు జరిగాయి. కొన్ని మరణాలు జరిగాయి. ఈ విధంగా ఎం దుకు జరుగుతోందో ఆలోచన చేశారా? బ్యాంకులు చూస్తే అక్కడ పెద్దలకే ప్రాధాన్యత తప్ప, చిన్న రైతులకు ప్రాధాన్యత లేదు. బ్యాంకుల దృష్టిలో రైతులంటే అలుసు. వారికి చాలా తక్కువ సహాయం అందే పరిస్థితి.

మిగిలిపోయిన రైతులు గాని, ఫ్యామిలీ డివైడ్ అయినవారుగాని పాస్‌బుక్స్ కొరకు వెడితే పాతిక వేల రూపాయలు వసూలు చేస్తున్న ఎమ్మార్వోల గురించి ఎప్పుడైనా పరిశీలన చేశారా? పాస్ బుక్స్ కొరకు రూ.25 వేలు చెల్లించగల ఆర్థిక స్తోమతు రైతులకు ఎక్కడ ఉంది? రైతుకు తన పంట తనకే చాలదు. అందు వల్ల సంవత్సరం అంతా పని చేసే పరిస్థితి. అయినప్పటికీ ఖర్చులు కావాలి. అందుకోసం కొంత భాగాన్ని అమ్ముకునే పరిస్థితి.

ప్రభుత్వ స్కూల్సులో చదివించుకుందామంటే స్కూల్సు తీసివేస్తున్నారు. ప్రైవేటు స్కూల్సులో చదివించుకుందామంటే ఫీజు కట్టలేని పరిస్థితి. జ్వరం వచ్చి ప్రభుత్వ ఆసుపత్రికి వెడితే మందులు వుండవు. ఆరోగ్యశ్రీ ఉంది, అనారోగ్యం వచ్చి వెడితే, 40 మైళ్ల దూరంలో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఉంది, అద్దాల మేడ ఉంది, అక్కడ ట్రీట్‌మెంటు తీసుకోమంటున్నారు. నాకెందుకు బాబయ్యా, గవర్నమెంటు హాస్పిటల్‌లో మందులిస్తే చాలు. లేకపోతే ఇంట్లోనే చస్తాను అంటున్నాడు. ప్రైవేటు హాస్పిటల్సును బ్రతికించండి. కాని గవర్నమెంటు హాస్పిటల్సును చంపెయ్యకండి. గవర్నమెంటు హాస్పిటల్సును బ్రతికించండి. రైతుకు, ప్రజలకు, సామాన్యులకు అందుబాటులో ఉన్న విధానమిది. సెంటుమెంటు కూడా చూస్తాం. సాధారణంగా ఎ.సి. ఉన్న షాపుకి వెళ్లడానికి రైతు భయపడతాడు. అక్కడి బట్టల షాపుకు వెడితే ఏం టాక్సులు వేస్తారోనని. ఆ షాపు మనది కాదు అనుకుంటాడు. ఆ పక్కనే ఉన్న చిన్న షాపు, చౌకబారు షాపుకి వెడతాడు. అక్కడ న్యాయం జరుగుతుందనుకుంటాడు. అటువంటి వాళ్లకు ప్రభుత్వ హాస్పిటల్ చూపించండి. ప్రభుత్వ స్కూలు చూపించండి. ఎక్కడో హాస్పిటల్ ఉంది, డబ్బిస్తాం అక్కడకు వెళ్లండి అనడం జరుగుతోంది. ఏదైనా రాష్ట్ర ప్రభుత్వంలో నేను కోరేది, మంత్రులు గాని, ఎమ్మెల్యేలు గాని వారికి ఒక స్టాట్యుటరి ప్రావిజన్ పెడితే బాగుంటుంది. మంత్రుల తాలూకు పిల్లలని ప్రభుత్వ పాఠశాలల్లో చదివించేలా, తమ పిల్లలను ప్రభుత్వ హాస్పిటల్సులో ట్రీట్‌మెంటు తీసుకునే విధంగా తప్పనిసరి చేయాలి. ప్రైవేటు హాస్పిటల్సుకు, ప్రైవేటు స్కూల్సుకు వెళ్లకూడదనే నిబంధన విధిస్తే తప్ప, మంత్రులకు తగిన శ్రద్ధ రాదని నేను భావిస్తున్నాను అధ్యక్షా. పేద వారికి ఆ హాస్పిటల్సు, స్కూల్సు, మనకు పెద్ద హాస్పిటల్సు, స్కూల్సు అనే ఫీలింగు వారికి వుంది. You are not feeling its seriousness. పేదల తాలూకు బ్రతుకు ఏమిటని ఆలోచించడం లేదు. మనదంతా హైలెవెల్. ఎక్కడో మేఘాల మీద ప్రయాణం చేస్తున్న పరిస్థితి. అధికారులు ఇచ్చిన ప్రతిపాదనలు అమలు చేయడంలో ప్రాక్టికల్‌గా పేద ప్రజలు ఎందుకు నష్టపోతున్నారు, దీని మీద రియాక్షను ఏమిటి, అబ్జర్వ్ చేసే పరిస్థితిలో ఫీడ్ బ్యాక్ తీసుకోవడంలో విఫలం అవుతున్నారు.

పంట నష్టానికి వెడుతున్నారు. మంత్రి గారు చెప్పారు. నష్టపరిహారం ఇస్తామని. సంతోషం. చాలా ఎక్కువ ఇస్తున్నామని అన్నారు. హౌసులో చెప్పడం జరిగింది. ఎంత ఇస్తున్నారని కాదు. ఎవరికి ఇస్తున్నారు? మీరిచ్చేది నష్టపోయిన రైతుకు ఇస్తున్నారా అని అడుగుతున్నాను. కాని అది జరగడం లేదు. పంట నష్టం కోసం వెడితే నువ్వు ఏ పార్టీ వాడివి అని అడుగుతున్నారు. విత్తనాల కోసం వెడితే ఏ పార్టీ వాడివి అని అడుగుతున్నారు. అప్పు కోసం వెడితే ఏ పార్టీ వాడివని అడుగుతున్నారు. పశువు కావాలంటే ఏ పార్టీ వాడివని అడుగుతున్నారు. ఇళ్లు కావాలంటే ఏ పార్టీ వాడివని అడుగుతున్నారు. పెన్షను కావాలంటే ఏ పార్టీ వాడివని అడుగుతున్నారు. వీళ్లంతా ఏ పార్టీ వారు? వీరంతా ఏ పార్టీ వారో కాంగ్రెసు పార్టీ వారికి ఎన్నికల ముందు తెలియదా?

(ట్రెజరీ బెంచీల నుంచి అభ్యంతరాలు)

అధ్యక్షా, వీరు ప్రజల నుంచి ఓటు అడగటానికి వెళ్లారు. అందరూ నావారే అన్నారు. ప్రతి వారినీ ఓటు అడిగేరు. ఎవరు ఏ పార్టీ అని అడిగే పరిస్థితి ఈనాడు వచ్చిందా అధ్యక్షా? వారు మమ్మల్ని నిరాదరించి మీకు ఓటు వెయ్యబట్టే మీరు గెలిచారు. ఇక ఇప్పుడు కూడా మీరు ఎలాట్ చేసే టప్పుడు మీరు ఏ పార్టీ వారు అని అడిగే పరిస్థితి వస్తే ఏమని సమాధానం చెప్పుకోవాలి? రైతు ఏమని సమాధానం చెప్పుకోవాలి? అమ్మా, నేను మీకు ఓటు వేశాను, బాబూ నీకు ఓటు వేశాను అని చెప్పి, సాక్ష్యం ఏ రకంగా తేగలుగుతాడు?

మ.1.00

ఎవిడెన్స్ ఏరకంగా తీసుకురాగలగుతాడు అని అడుగుతున్నాను. అందుచేత, ప్రక్కించి కార్యకర్త ఇల్లు కట్టకపోయినా, ఇల్లు కట్టినట్లు డబ్బు తీసుకుంటున్నాడు. ప్రక్కింటి కాంగ్రెస్ కార్యకర్త నాలుగు దొంగ పేర్లతో పెన్షన్ తీసుకుంటున్నాడు. ఇవన్నీ రైతు చూస్తున్నాడు, సహిస్తున్నాడు, ఇదంతా నాకు జరుగుతున్న అన్యాయం, ఆ ప్రక్కనున్నవాడు ఈ రకంగా దోచుకుతింటున్నాడు అనే భావనతో ఈవేళ రైతులున్నారు. ఆనాడు పంచె కట్టుకొని తలపాగా చుట్టుకొని, రైతు వేషం వేసి, పాదయాత్ర చేసి, రైతును ఉద్ధరిస్తాను అనే మాటలు విని, రైతాంగం మోసపోయింది. నేను ఎంత మోసపోయాను అనిచెప్పి రైతులు చెప్పడం జరుగుతుంది.

(ట్రెజరీ బెంచీల నుండి అంతరాయం)

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డిః నకిలీ నాగలి పెట్టుకునేది చంద్రబాబునాయుడు, ఈరోజు ఢిల్లీలో వేషం వేసేంది చంద్రబాబునాయుడు.

శ్రీ వై.వి.బాబు రాజేంద్ర ప్రసాద్ః అంధ్రాలో పంచె, ఢిల్లీలో సూటు......

(ట్రెజరీ బెంచీల నుండి అంతరాయం)

శ్రీ దాడి వీరభద్రరావుః అధ్యక్షా, సభ్యులు నామీద ఆరోపణలు చేస్తున్నారు. ఇవాళ్లే మీ తాలూకు ఎం.ఎల్.ఏగారు స్టేట్మెంట్ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ వాళ్లందరూ దొంగలని మీ ఎం.ఎల్.ఏగారు మాట్లాడుతున్నాడు. వారికి సమాధానం చెప్పకుండా, నాకెందుకు సమాధానం చెపుతారు. వాళ్లందరినీ కూడా వారికి సమాధానం చెప్పమనండి.

(ట్రెజరీ బెంచీల నుండి అంతరాయం)

శ్రీ వై.వి.బాబు రాజేంద్ర ప్రసాద్ః ఆ మాట మేము అనడం లేదు, మీ వాళ్లే అంటున్నారు.

శ్రీ దాడి వీరభద్రరావుః అధ్యక్షా, 83 శాతం ఉన్న రైతుల గురించి, ఇవ్వాళ్ల మాట్లాడుతున్నామంటే, ఇవ్వాళ్ల రైతు తాలూకు పరిస్థితి ఏమిటంటే, నాకు పెన్షన్ వస్తదా? ఇల్లు వస్తదా? పొల్లొస్తదా అనే ఆలోచన వదిలేశాడు. ఇప్పుడు తనకు ఆ ఆలోచన లేదు. ఇప్పుడు అతనికి ఉన్న ఆలోచన ఏమిటంటే. మీరు సీరియస్‌గా తీసుకోండి, మీకు ఉపయోగపడుతుంది. మీకు ఉపయోగపడితే తీసుకోండి, లేకపోతే మానేయండి, వెళ్లిపోతారు, మా ప్లేస్‌లోకి మీరు వచ్చేస్తారు, మేము అక్కడికి వస్తాము, గాబరాపడకండి.

ఇప్పుడు రైతు ఆలోచన ఏమిటంటే, తనకు ఏమిస్తారనే ఆలోచన పోయింది. తనకున్నటువంటి భూమి ఎవరు ఎప్పుడు పట్టుకుపోతరో తెలియనటువంటి ఇరికిసం పొజీషన్‌లో ఇవ్వాళ ఉన్నారు. ఒక ఆందోళనలో ఉన్నాడు, భయంతో ఉన్నాడు. ఇందిరమ్మ పెన్షన్ నాకువద్దు తల్లీ, పెన్షన్ అక్కరలేదు, ఇల్లు అక్కరలేదు. నా బ్రతుకు నన్ను బ్రతకనివ్వండి. ఏ సెజ్ ఎప్పుడు వస్తుందో తెలియదు. ఏ పరిశ్రమ ఎప్పుడు వస్తుందో తెలియదు. ఏ ఫైవ్ స్టార్ హోటల్ వచ్చి నా భూమిలో ఇల్లు కట్టేసుకుంటారో తెలియదు.

అందుచేతను, భూమి ఇవ్వను అంటే లాఠీచార్జ్ చేస్తున్నారు. భూమి ఇవ్వనంటే కాల్పులు చేస్తున్నారు. అధికారులు వచ్చి నీ భూమి ఇస్తావా? చస్తావా? లేకపోతే నీ డబ్బులు రూపాయి ఇవ్వాల్సిన దానిని పావలా ఇచ్చి, మిగతాది కోర్టులో కట్టేస్తాను. నీవు చాలా సఫరవుదుగాని అని చెప్పే పరిస్థితి వస్తే, ఈవేళ రైతు బిక్కుబిక్కు మంటున్నాడు. అరచేతిలో మీరు స్వర్గం చూపించారు అంటున్నారు.

ఇవ్వాళ, మీరందరు బాగున్నారు. ఎం.ఎల్.ఏలు బాగున్నారు, మంత్రులు బాగున్నారు, అందరూ బాగున్నారు. ఇవ్వేళ్ల రైతు ఏమంటున్నాడు అంటే, బాబూ నా భూమిని నాకు ఇవ్వండి, నాకేమీ ఇవ్వక్కరలేదు. మీరు అడుగుతున్నారు పోలవరం ఇస్తాం, ఇచ్చంపల్లి ఇస్తాం, కరెంట్ ఇస్తాం అంటున్నారు. రైతు అంటున్నాడు, నాకు నీ ఇచ్చంపల్లీ అక్కర లేదు, పోలవరం అక్కర లేదు, నా భూమి నాకు ఇవ్వండయ్యా. నా భూమిలో నేను చచ్చేదాకా బ్రతికేలా నాకు అవకాశం ఇవ్వండి. నా భూమిని లాక్కోకుండా నాకు రక్షణ కల్పించడని అడుగుతున్నాడు.

ఇవ్వేళ, రైతుల తాలుకు పరిస్థితి చూస్తే ఇంకా ఏమి అడుగుతున్నాడంటే, నీవు ప్రాజెక్ట్ ఇస్తానంటున్నావు, నా భూమే పోయేటప్పుడు, ఎవరికి నీవు నీళ్లందిస్తావు అని అడుగుతున్నాడు. అంతేకాదు, రైతులకిస్తామని చెప్పిన ఈ ప్రాజెక్ట్‌ల నీరంతా కూడా, ఏ బ్రాహ్మణీ స్టీల్ ప్లాంట్‌కిచ్చేస్తారో తెలియదు, ఏ కోస్టల్ కారిడార్‌లో పరిశ్రమలకిచ్చేస్తారో తెలియదు. ఎవరికి ఏ పరిశ్రమలకు ఈ నీరెళ్లిపోతుందో, రైతుల పేరు పెడుతున్నాము తప్పా, రైతుకిస్తామని చెపుతున్న నీరంతా కూడా పరిశ్రమలకు ఇవ్వడానికి జి.వోలు విడుదల చేసిన పరిస్థితులున్నాయి. అందుచేత మీ అందరికీ చెపుతున్నా మరోసారి రైతును రక్షించండి, రైతును భక్షించకండని మీకందరికీ తెలియపరుస్తున్నాను.

మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్ః ఇక్కడ ఉన్న సమయం కన్నా అయిదు నిమిషాలు ఎక్కువ ఇచ్చాను. కంక్లూడ్ చేయండి.

శ్రీ దాడి వీరభద్రరావుః 1.30 వరకు టైము ఇచ్చారు సార్.

మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్ః కంక్లూడ్ చేయండి.

శ్రీ దాడి వీరభద్రరావుః అధ్యక్షా, రైతుకి మద్దతు ధర కావాలని ఇవేళ దేశమంతా గగ్గోలు పెడుతుంది. ఈ మద్దతు ధర తీసుకురావడంకోసమని చెప్పి, అందరు కూడా చంద్రబాబునాయుడుగారి సారధ్యం లో యు.పి.ఎన్.ఏ వారు కూడా తీవ్రమైన ప్రయత్నం చేయడం జరుగుతుంది. నిన్న మద్దతు ధర కోసం దేశ స్థాయిలోనే అక్కడ ఒక ఉద్యమాన్ని చేసేటువంటి కార్యక్రమం చేపట్టడం జరిగింది. మన ముఖ్యమంత్రిగారు కూడా మద్దతు ధరను తప్పనిసరిగా ఇప్పించండానికి మేమంతా ప్రయత్నం చేస్తామని, వారు కూడా అన్నారు.

ఇవ్వాళ్ళ, రైతులకి మద్దతు ధర ఇస్తేనే తప్పా, రైతు నిలబడనటువంటి పరిస్థితి వస్తుంది. స్వామినాధన్ కమీషన్ రిపోర్టు, ఆ కమీషన్ తాలూకు రిపోర్టులన్నింటినీ కూడా అమలు జరిపేటువంటి బాధ్యతను మేమే కాకుండా ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రిగారు శ్రద్ధ తీసుకొని, దీని మీద తగిన చర్య తీసుకుంటేనే తప్పా, రైతు బాగుపడే పరిస్థితులు ఎక్కడా కూడా కనబడడం లేదు. కాని ఆనాడు, ఈ ప్రభుత్వం వరికి మద్దతు ధర రూ.660 ఇస్తే చాలు అని ప్రభుత్వం నుండి ఒక లెటర్ వెళ్లినట్లు కూడా మాకు తెలిసింది. కాని ఇవ్వేళ దానిని సవరించుకొని తిరిగి వెయ్యి రూపాయలు ఇవ్వాలనేటువంటి నిర్ణయానికి రావడం సంతోషం. కాని ఇది వచ్చేవరకు పోరాడాలి.

మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్ః రూ.1050.

శ్రీ దాడి వీరభద్రరావుః అధ్యక్షా, చాలా సంతోషం వెయ్యి రూపాయల కంటే ఎంత ఇచ్చినా ఆనందించే పరిస్థితి ఉంటుంది. ఎందుచేతనంటే, ఐక్యరాజ్య సమితీ ఆహార మండలిలో కూడా 37 ఆసియా దేశాలలో ఆహార సంక్షోభం వచ్చే పరిస్థితి ప్రస్తుతానికి ఉంది. రేపు భారత దేశంలో కూడా ఆహార సంక్షోభం వచ్చేటి పరిస్థితి రాకూడదు అనేది రావడం జరుగుతున్నది. కాబట్టి దీనిని చూసినట్లయితే, తప్పనిసరిగా జాతీయ పంపిణీ వ్యవస్థ ఏదైతే ఉన్నదో. అందులో బియ్యాని కోటీ యాభై లక్షల టన్నుల సేకరణ చేస్తే, ఇందులో పంజాబ్ నుంచి 90 లక్షల టన్నులు, ఆంధ్ర ప్రదేశ్ నుంచి 50 లక్షల టన్నులు వెళ్లుతున్నాయి. అంటే, 90 శాతం తాలూకు ఈ బియ్యం అంతా కూడా కేవలం పంజాబ్, ఆంధ్రప్రదేశ్ నుంచి వెళ్లడం అనేది జరుగుతున్నది. కాబట్టి, ఈ భారత దేశం మొత్తం మీద వరికి మద్దతు ధర గురించి ప్రత్యేకమైన లాభం ఎవరికి దొరుకుతుంది అంటే, మన ఆంధ్రప్రదేశ్కి, పంజాబ్ రాష్ట్రానికి చెందిన రైతులకు చెందుతుంది.

మ.1.10

కాబట్టి దీని మీద ఏం పోరాటం చేసి అయినా సరే దీనిని సాధించాల్సిన అవసరం ఎంతైనా ఉంది . దీన్ని మనం తప్పని సరిగా తీసుకోవాలి . అంతే కాకుండా రైతులు అప్పుల పాలు కావడం జరిగింది . మన ముఖ్యమంత్రిగారు గతంలో అన్నారు రైతులు అప్పుల పాలు అయ్యారు అని.

అప్పుల పాలు అయినటువంటి రైతులను ఋణాల నుంచి విముక్తి కలిగించాలని చెప్పడం జరిగింది . ఇవ్వాళ మేము కూడా అదే డిమాండు చేస్తున్నాము . అప్పుల పాలు అయినటువంటి రైతులను ఋణ విముక్తులను చేయండి . ఋతాలన్నింటిని కూడా మాఫీ చేయండి. సహకార రంగాల తాలూకు బ్యాంకు ఋణాలన్నింటిని కూడా మాఫీ చేయండి. షెడ్యూల్డు బ్యాంకులద్వారా ఋణాలు మాఫీ చేయండి అని మేము డిమాండ్ చేయడం జరుగుతుంది . వారికి నిబంధనలు లేకుండా రూ.50 వేలా, రూ.60 వేలా అని నిబంధన లేకుండా రైతుకు ఎంత అయితే ఋణం ఉంటుందో ఆ ఋణాన్ని చెల్లించలేకపోతున్నారు . కాబట్టి ఆ ఋణాల నుంచి విముక్తి కలిగించాలని దానికి తగినటువంటి చర్యలు తీసుకోవల్సిందిగా కోరుతున్నాం . తర్వాత అది అయిపోయిన తర్వాత ఇంకా ముందుకు వచ్చినట్లయితే మీరు చెప్పారు in-put subsidy ఇస్తామన్నారు . ఇవ్వండి. కాదు అనడం లేదు . కానీ ముందు ఋణాలు మాఫీ చేయడానికి తగినటువంటి శ్రద్ధ తీసుకోవాలని చెప్పి ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరడం జరిగింది .

అధ్యక్షా, ఇవ్వాళ చూసినట్లయితే చాలా ప్రాజెక్టులు కడుతున్నాం . ప్రాజెక్టులలో నీరు వస్తుంది, రైతులకు అందరికీ ఉపయోగకరంగా ఉంటుంది అని చెప్పడం జరుగుతోంది అధ్యక్షా . అధ్యక్షా, కరెక్టే కానీ ప్రాజెక్టుల వెనుక ఎంత అవినీతి జరుగుతున్నది అన్నది కూడా ఆలోచన చేయాలి. ప్రాజెక్టుల వెనుక ఉన్నటువంటి అవినీతిలో ఎవరికి ఎంతెంత భాగం అనేది కూడా మీరు ఆలోచన చేయాలి . ఎక్కడైతే మనకు ప్రాజెక్టులు కడుతున్నారో ఆ ప్రాజెక్టులు డ్యామేజ్ అయ్యేటటువంటి పరిస్థితి వస్తే వాటి మీద చర్యలు తీసుకోవడానికి ప్రభుత్వం ఎందుకు వెనుకంజ వేస్తుంది? ఏ విధమైన చర్యలు ఎక్కడెక్కడ తీసుకున్నారు? ఏ ప్రాజెక్టులు డ్యామేజ్ అయితే ఆ మర్నాడు ఒక స్టేట్‌మెంటు అది చాలా చిన్న విషయం, దాని గురించి పెద్దగా పట్టించుకోవలసిన అవసరం లేదు అనేటటువంటి స్టేట్‌మెంట్సు వస్తున్నాయి తప్ప ఫలానా వాటి మీద చర్యలు తీసుకున్నాం, ఫలానా వాళ్లను సస్పెండు చేశాము, ఫలానా వాడిని డిస్మిస్ చేశాము, ఫలానా వాడి దగ్గర డబ్బులు రికవరీ చేశాము అనేటటువంటి స్టేట్‌మెంట్సు ఈ ప్రభుత్వం నుంచి రాలేదు అధ్యక్షా . కాబట్టి దీని మీద చిత్తశుద్ధి ఏ మాత్రం కనబడటం లేదు . రైతుల శ్రేయస్సు కంటే కేవలం ఇందులో ఉండే కమీషన్‌ల కోసమే ఈ ప్రాజెక్టులు take-up చేశారు అనేటటువంటి మాటను మీరు నిర్ధారణ చేస్తున్నారు అని చెప్పి నేను తెలియపరుస్తున్నాను . అధ్యక్షా, విజిలెన్సు డిపార్టుమెంటు వారు రిపోర్టు ఇవ్వడం జరిగింది . విజిలెన్సు డిపార్టుమెంటు వారు ఎన్ని ప్రాజెక్టులలో అవినీతి జరుగుతుంది అని వారు చెప్పడం జరుగుతోంది . కాగ్ నివేదికలో ఎన్ని ప్రాజెక్టులలో అవినీతి జరుగుతుందో మీకు చెప్పడం అనేది జరుగుతోంది . కాగ్ నివేదిక చూసినట్లయితే అధ్యక్షా, జలయజ్ఞం అంతా రూ.1.30 crores అయినట్లయితే మొబైల్స్ అడ్వాన్సెస్ కూడా ఇవ్వడం జరిగింది . దీన్ని చూస్తే 2005-2006లో కాగ్ నివేదిక ప్రకారంగా 14 కోట్ల రూపాయలు అవినీతి జరిగింది అని చెప్పడం జరిగింది . 2006-2007 కాగ్ నివేదిక ప్రకారంగా 451 కోట్ల రూపాయల అవినీతి జరిగిందని చెప్పడం జరిగింది . అంటే మొత్తం 465 కోట్ల రూపాయల అవినీతి చోటు చేసుకోవడం జరిగిందని చెప్పడం జరిగింది . ఆలీ సాగర్ కాంట్రాక్టులో 21 కోట్లు, గుప్తా కాంట్రాక్టులో పాయింట్ 32, దుమ్ముగూడెంలో వంద కోట్లు అవినీతి జరిగిందని చెప్పడం జరిగింది .

అధ్యక్షా, ఈ రకంగా చూసినట్లయితే శ్రీపాద సాగర్ కాగ్ నివేదిక చూసినట్లయితే 451 కోట్లు అంటే 26.73 73 శాతం అవినీతి జరిగినట్లుగా కాగ్ చెప్పడం జరిగింది .

శ్రీ పొన్నాల లక్ష్మయ్య:-అధ్యక్షా, మిత్రులు వీరభద్రరావుగారు తాను మాట్లాడితే నాకు బాధ కల్గుతుంది . ఎందుకంటే ప్రభుత్వంలో ఉండి మంత్రిగా బాధ్యతలు నిర్వహించిన మిత్రుడు ఈ సభ ద్వారా ఈ రకమైన వ్యాఖ్యలు చేయడం చాలా బాధాకరంగా ఉంది . బాధాకరమే కాదు ఆశ్చర్యకరంగా కూడా ఉంది . ఎందుకంటే మొదలు మిమ్మల్ని అవకాశం ఇవ్వమని అడిగితే మీరు అవకాశం ఇవ్వలేదు అధ్యక్షా .

(అంతరాయం)

ఎందుకంటే CAG గురించి మాట్లాడుతున్నారు . తర్వాత రైతుల గురించి మీరు మా కాంగ్రెస్ పార్టీనా లేక తెలుగుదేశం పార్టీనా అని అడిగి నష్ట పరిహారం ఇస్తామంటున్నారు . ఈ ప్రభుత్వం కనుక ఏ పార్టీ వారు అని చూసి నష్ట పరిహారం కానీ సంక్షేమ పథకాలు కానీ చేసినట్లయితే ఇప్పుడు ఉదాహరణకు పార్టీ అని కానీ కులం అని కానీ , గ్రామం అని కానీ, ప్రాంతం అని కానీ లేకపోతే మతం అని కానీ ఆలోచన చేయకుండా ఇవ్వాళ చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలలో ముఖ్యంగా రేషన్ కార్డ్స్ 82 శాతం ఉన్నాయి . అదే విధంగా పెన్షన్స్, హౌజింగు, SC, ST, Minority, BC స్టూడెంట్లకు స్కాలర్‌షిప్స్ సాచురేషన్ మీద .....................

(అంతరాయం)

శ్రీ దాడి వీరభద్రరావు:- సార్, జలయజ్ఞంలో చూసినట్లయితే, కాగ్ నివేదిక ప్రకారం చూసినట్లయితే 26.73 శాతం అవినీతి ఉందని వారు స్పష్టంగా చెప్పడం జరిగింది . అందుచేత దీన్ని మనం average గా చూసినట్లయితే, మొత్తాన్ని చూసినట్లయితే, జలయజ్ఞం మొత్తం ప్రాజెక్టును take-up చేసినట్లయితే, కాగ్ నివేదికను ఆసరాగా తీసుకున్నట్లయితే 34,749 కోట్లు అవినీతి ఉంటుందని నిర్ధారణకు రావలసిన పరిస్థితులు కనిపిస్తున్నాయి . కాబట్టి ఇవ్వాళ కాగ్ ఎందుకు వచ్చింది, ఏం చేసింది అని తోసిపుచ్చేయడం కాదు, దానికి మీరు ఒక రిపోర్టు ఇవ్వండి. నేను మొన్న కూడా చెప్పడం జరిగింది దాన్ని మీరు ఖండిస్తూ ఒక ATR తీసుకు రండి సార్ . అందులో ఎంత వరకు నిజం ఉంది, ఎంత వరకు అబద్ధం ఉంది అని మీరు తీసుకు వస్తే మేము సంతోషిస్తాం కానీ ఏదీ లేకుండా చేస్తే మాత్రం కాదు, un-black గా దాన్ని తోసేసి అవన్నీ అబద్ధాలు, సత్యదూరాలు అని చెప్పి తోసేస్తే కాదు మరి ఆనాడు కాగ్ గతంలో కూడా వచ్చినప్పుడు ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి గారు చంద్రబాబు నాయుడు గారికి చెప్పడం జరిగింది . కాగ్ నివేదిక కరెక్టే అనీ చంద్రబాబునాయుడు గారిని రాజీనామా చేయమని చెప్పడం జరిగింది . మేమేం రాజీనామా చేయమని అనలేదే. కనీసం ఆ విషయాలు మీరు పరిగణలోనికి తీసుకోవాలి . తప్పని సరిగా మీరు అవినీతి కోసమే ఈ ప్రాజెక్టులు చేపట్టారు అనేది కాగ్ వారు తెలియపర్చారు . సార్, ఇప్పుడు లోకాయుక్త చూసినట్లయితే ప్రాజెక్టులు డ్యామేజ్ జరిగాయి. ఆ డ్యామేజ్ జరిగినటువంటి వాటిని మరి ఏరకంగా రిప్లేస్ చేస్తున్నారు . యల్లంపల్లి ప్రాజెక్టు జరిగింది . లోకాయుక్త వారు యల్లంపల్లి ప్రాజెక్టు గురించి ఒక నివేదిక ఇవ్వడం జరిగింది . హైకోర్టు వారు ఒక తీర్పు ఇచ్చారు . This court noted that M.A.Suresh Kumar, lok-a-yukta advocate had produced two sealed envelops that he had stated that the same contained report prepared by the lok-a-yukta, Andhra Pradesh. Since the report of the Hon'ble Lok-A-Yukta is ready and it kept in a sealed cover, it shall in accordance with section 12(1) of the Act of 1983 be forwarded to the

competent authority forthwith. అంటే ఏదైతే రిపోర్టు సీల్డు కవర్‌లో ఉందో దాన్ని కాంపిటెంట్ అథారిటీకి అంటే who is the competent authority? Government is the competent authority. ప్రభుత్వానికి దీన్ని వెంటనే forthwith పంపించాలని హైకోర్టు వారు ఉత్తర్వులు ఇచ్చి ఇప్పటికీ, ఒక నాలుగు నెలలు అయినా దాన్ని గురించి పట్టించుకోవడం లేదు అని అంటే మిమ్మల్ని ఏమని అనుకోవాలి అని అడుగుతున్నాను. మీ నిజాయితీని ఏరకంగా నమ్మగలం అని అడుగుతున్నాము . మిమ్మల్ని శంకించే పరిస్థితిలోనే ప్రభుత్వం ప్రవర్తిస్తోంది. అందులో ఏ మాత్రం కూడా సందేహం లేదు . అంతే కాదు ఎందుకు జరుగుతుందంటే ఈ జలయజ్ఞం నిండా కాంట్రాక్టర్లు ఎవరు అంటే కేంద్ర మంత్రులు, రాష్ట్ర మంత్రులు, MLA లు, MP లు ఉన్నారనేది చాలా స్పష్టం అవుతుంది . కాబట్టే వారి మీద మీరు చర్యలు తీసుకోవడం లేదు అని చెప్పి తెలియపరుస్తున్నాను . ఇందులో పేర్లు ఉన్నాయి. ఈ యొక్క పేర్లు నేను చదవదల్చుకోలేదు అధ్యక్షా . సార్, న్యాయ విచారణ చేశారు గతంలో కూడా. ఆ న్యాయ విచారణలన్నింటి మీద ముఖ్యమంత్రిగారు చాలా కమిటీలు వేశారు, వెయ్యండి కాదనడం లేదు.

మ.1.20 P.M.

శ్రీ దాడి వీరభద్రరావు: అది సకాలంలో ఆ ఎంక్వయిరీ పూర్తి అయ్యేలా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద వుంది. వాళ్లు రిపోర్టు సబ్ మిట్ చేసిన తరువాత దానిమీద మీరు ఏమి చర్యలు తీసుకున్నారో ART ఈ శాసన సభకు తెలియపర్చాల్సిన అవసరం కూడా ఈ ప్రభుత్వానికి వుందని మీకు తెలియపరుస్తూ వాటి అన్నింటి మీద కూడా మీరు సమాధానం చెబితే నేను సంతోషిస్తాను. అంతేగాకుండా, ఇవాళ భూగర్భ సంపద వుంది. ఖనిజ సంపద వుంది. ఈ సంపదనంతా కూడా మీరు పూర్తిగా అమ్మేస్తున్నారు. పూర్తిగా ఒక transparency లేదు. ఖనిజ సంపదేదైతే వుందో transparency లేదు. ఇందాక మన సోదరులు చెప్పారు, షుఘర్ ఫ్యాక్టరీని అమ్మివేశారని, అది ఎవరి బాబు సొమ్మని. కానీ మేము ఆ భాష వాడం . కాని ఇవాళ మేము అడుగుతున్నాం . ఈ ప్రభుత్వ భూమి, ఈ ప్రభుత్వ తాలుకూ భూమి అంటే నా భూమి, నీభూమి, ఈ భూమి అందరి భూమి. దాన్ని ఆ భూమి మొత్తం అంతా తీసుకుపోయి, మీ చిత్తం వచ్చినట్లుగా కొండలు, ఇసుకలు, ఖనిజాలు, భూములు, ఏది మిగల్చడం లేదు. చివరకు ఏంటంటే మనం next time వస్తామో, రామో, ఈ మొత్తం భూమి అంతా ఇచ్చి పారేస్తె రేపు చంద్రబాబు నాయుడు వస్తే ఒక ఎకరా కూడా లేకుండా చేసేద్దాం అనేటువంటి భయాందోళన కల్గింది.

(అంతరాయం)

అంతేకాకుండా ఇవాళ వున్నటువంటి ప్రభుత్వం ఒక సెక్రటేరియట్ కట్టడానికి గాని, ఒక కౌన్సిల్ బిల్డింగ్‌ను కట్టడానికిగాని, ఒక అసెంబ్లి ఎక్స్‌టెన్షన్ కట్టడానికి గాని, సెక్రటేరియట్ ఆఫీసు ఎక్స్‌టెన్షన్ కట్టడానికి గాని, లేదా ఒక కళ్యాణ మంటపం కట్టడానికి గాని, ఈ ప్రభుత్వం దగ్గర ఒక ఇంచి భూమి కూడా మిగిల్చే పరిస్థితి కనబడడంలేదు. ఈ సంవత్సర కాలంలో మీరేదో ప్రీ పోల్‌అవుతాయి ఎలక్షన్లు అని అందరూ అంటున్నారు, కాని మీరు ప్రీ పోల్ చెయ్యకండి. సంవత్సర కాలాన్ని ఎందుకు వదులుకుంటారు? everyday collections అంతాగూడాను. ప్రతిరోజు కూడా ఆదాయమే కదండి ? అందుచేతను మొత్తం అంతా తీసుకుని ఈ పరిస్థితిలో చూసినట్లయితే మనకు తప్పని సరిగా మేము మిమ్ములను కోరుతున్నాను. ఈ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. తప్పని సరిగా మీరందరూ కూడా ఈ ప్రభుత్వ భూములను కాపాడండి. ప్రభుత్వ భూములను రక్షించండి

అని కోరుతున్నాను. కొండలని కాపాడండి, ప్రభుత్వ భూములను కాపాడండి., మీరు ఏమైనా అత్యవసరమైనటువంటి వాటికి ఇవ్వండి, కాని అది ట్రాన్స్‌పరెన్ట్‌గా ఉండాలి. ట్రాన్స్‌పరెంటు గా వున్న వాటిని మీరు అమ్మండి. అంతేగాక, భూగర్భ ఖనిజ సంపద విషయంలో కూడా ఒక ట్రాన్స్‌పరెన్సీ ఉండాలి. ఒక విధానం మీద పాలసీలు మార్చండి. పాత పాలసీలు, బూజుపట్టినటువంటి పాత పాలసీల విధానాల వల్ల మనకు రాబడి తగ్గి పోతుంది. ఆ విధానాలను దయచేసి రివైజ్ చేయండి. ఆ విధానాలను మార్పు చేయండి. ముఖ్య మంత్రి గారు తలచుకుంటే మార్పు చేయగలరు. కాని మరి తలచుకోవడానికి ఏమి అడ్డం వస్తున్నాయో, ఏమి ఇంటరెస్టులు అడ్డుకుంటున్నాయో మాకు తెలియడం లేదు. కాబట్టి ఇవి మీరు ఏమి చేయ్యలేదు కాబట్టి, ఎన్ని అవినీతి ఆరోపణలు చేసినా, ఎన్ని ఆరోపణలు చేసినా, ఎన్ని ల్యాప్‌సెస్ గురించి తెలియపరచినా, మీరు ఏమి స్పందన లేకుండా చక్కగా చిరునవ్వు నవ్వి, పెద్దగా నవ్వి వదిలేస్తారు. కాబట్టి మేము మీ నిజాయితీని శంకించాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. నేను నిజాయితీపరుడుని అని చెబితే ప్రయోజనం లేదు. మీరు మేము చేసినటువంటి ఆరోపణల మీద మీ నవ్వు సమాధానంగా వస్తుంది తప్ప వేరే సమాధానం లేదు. కాబట్టి మీరు చర్యలు తీసుకుంటే, ఆ ముఖ్య మంత్రి గారు చర్యలు తీసుకున్నారూ, అయన నిజాయితీపరుడయ్యా, మనం తప్పుగా ఆరోపణలు చేస్తున్నాం అని సవరించుకోవడానికి అవకాశం వుంటుంది. కానీ, మా ఆరోపణల మీద పో, పో, ఆరోపణలు చేస్తే చేసుకొండి, ఏంటి, ఈనాడు పేపరోడు వ్రాశాడా, దాన్ని చూడకండి, ఆంధ్రజ్యోతిలో వ్రాశాడా, దాన్ని కూడా చూడకండి. ఈటీ విలో వచ్చిందా, దాన్ని చూడకండి, అంటే, ఏంటి ఇది మీరే చెప్పండి. మిమ్ములను అనుమానిస్తున్నాం . మీ మీద మేము అనుమానపడేటటువంటి పరిస్థితులను మీరే సృష్టిస్తున్నారు. మేమేమి సృష్టించడం లేదు. మీరు ట్రాన్స్‌పరెంట్‌గా వుండండి. మేము చేసినటువంటి ప్రతి ఆరోపణను మీరు టేక్ అప్ చేసి విచారణ చేసి దానిమీద చర్యలు తీసుకోండి. అప్పుడు మేమంటాం . రాజశేఖరరెడ్డి గారి తప్పు లేదు. ఆయన బాగానే చేస్తున్నారు అని చెబుతాం . ఆ పరిస్థితిని సృష్టించండి.

(అంతరాయం)

శ్రీ దాడి వీరభద్రరావు: ముఖ్య మంత్రి గారు మాకు కూడా ఇందాక అడ్వయిజ్ చేశారు. ప్రతిరోజు మధ్యాహ్నం 1.30 గంటలకు కంప్లీట్ చేసుకుని వెళ్లిపోండయ్యా బాగుంటుంది, అని వారు చెప్పారు. ఇందాక వారికి ధన్యవాదాలు చెప్పడం కూడా జరిగింది. కాబట్టి ఏలాగు మనం ఈ ఐదు నిమిషాలు ఇంకొకరిని మాట్లాడిస్తే ఏమి వుండదు కాదా అనే ఉద్దేశంతో నేను మాట్లాడుతాను. థ్యాంక్యు, థ్యాంక్యు సార్. అధ్యక్షా, మనకు ఈ భూములు ఇవన్నీ కూడా చూసినట్లయితే ఆ భూముల్ని రక్షించమని కోరుతున్నాం . DOT క్రింద పెట్టారు. నేనదేమంటే,మీరు యక్ట్స్ అన్ని కూడా సక్రమంగా క్రింద జరుగుతున్నాయని మీరు అనుకోవచ్చు. కాని సక్రమంగా జరగడంలేదు. DOT అనేటటువంటి పేరును మీరు ఉపయోగించుకొని, పట్టణాల్లో, అత్యంత విలువైనటువంటి కూడానుకూడలిలో వున్నటువంటి భూములను కూడా, ఆఫీసులను కూడా అమ్మేసేటటువంటి, ప్రైవేటు వ్యక్తులకు అమ్మేసేట టువంటి పరిస్థితులు రావడం జరుగుతుంది. ఎప్పుడో ముప్పై ఏండ్లకు మేము ఇస్తాం, తరువాత మేము తీసుకుంటమని చెబితే ప్రజలు నమ్మేటటువంటి పరిస్థితిలో లేరు. ఆ రకమైనటువంటి ప్రైవేటీకీకరణను ఎవరూ అంగీకరించరు. ఎక్కడైనా పనికి రానటువంటి భూమి ఉందనుకోండి, ఏ కార్యాలయానికి ఉపయోగపడనటువంటి భూమిని అమ్మండి. మాకేమి అభ్యంతరం

లేదు. DOT చేస్తామనుకుంటే DOT చేయండి. కాని ప్రధాన కూడలిలో విలువైనటువంటి భూములను మాత్రము దయచేసి DOTలో దాన్ని ప్రైవేటీకరణ చేసి మీరు అప్రతిష్టపాలు కావద్దని నేను ఈ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. దానివల్ల ప్రజలల్లో కూడా చాలా వ్యతిరేకత మీమీద రావడం జరుగుతుంది. దయచేసి అన్ని పేపర్లు ప్రక్కన పెట్టుకోకుండా మేము చేసే ఆరోపణలు కొన్ని మీరు గమనించండి. అందులో ఏమి నిజాలు వున్నాయో, ఆ నిజాలను మీరు ఎంక్వయిరీ చేయండి. తగినటువంటి చర్య తీసుకొండి. ఇవాళ చూసినట్లయితే SEZల పేరుతో లేదా పరిశ్రమల పేరుతో రైతులు రోడ్డు మీద పడేటటువంటి పరిస్థితి రావడమనేటటువంటిది జరుగుతుంది. రైతుకు ఆందోళనకరంగా వుండే పరిస్థితి కనబడుతుంది. ఏరోజు తన భూమి పోతుందన్న ఆందోళనతో రైతు వుండడం జరుగుతుంది. అందుచేత తప్పనిసరి పరిస్థితిలో ఎక్కడైనా మీరు అక్విజిషన్ చేసినట్లయితే ఆ అక్విజిషన్ చేసినపుడు కూడా మీరు ఆ రైతుకు ల్యాండ్ అక్విజిషన్ ప్రకారంగా మీరు ఇవ్వడం కాదు. ఆ ల్యాండ్ అక్విజిషన్ కూడా ఎపుడో బ్రిటీష్ కాలంలో తయారు చేసినటువంటి చట్టం, ఆనాడు మేము కూడా, ఎందుకు సార్ చట్టాలు మార్చమని మేము సభ్యులుగా డిమాండ్ చేయటం జరిగింది. ఇవాళ మీరు కూడా ఆ పని చేయ్యండి. ల్యాండ్ అక్విజిషన్ యాక్టును అమెండ్ చేయండి. ఈనాటి పరిస్థితులకు అనుగుణంగా అమెండ్‌మెంట్సును తీసుకుని వచ్చి రైతుకు న్యాయం జరిగేటటువంటి రేట్స్‌ని ఏ రకంగా ఫిక్స్ చేయాలనేటటువంటిది మీరు ఆలోచన చేసి ఆ రైతుకు మీరు న్యాయం చేసెటటువంటి విధానాన్ని అమలు పరచండి. రైతుకు ఎట్టి పరిస్థితుల్లో కూడా అన్యాయం జరుగకుండా చూడాలి. రైతు భూమిని రైతుకు వదలిపెట్టండి. రైతు స్పష్టంగా చెబుతున్నాడు. బాబూ నాకు ఏమి అక్కర్లేదు. నీ ఇందిరమ్మ అక్కర్లేదు, నీ ప్రాజెక్టులు అక్కర్లేదు, నా భూమిలో నేను బ్రతికివున్నంతవరకు కూడా మరి ఉండేలాగా చేయండి. నా భూమి నాకు ఉంచండి అని రైతు అడుగుతున్నాడు కాబట్టి రైతును మీరు కాపాడండి అని చెప్పి నేను తెలియపరుస్తున్నాను. మరి సంక్షేమమేదైతే వుందో, మరి సంక్షేమం కొరవడింది. ఎందుచేతనంటే షెడ్యూల్డు కులాలను, వెనుకబడిన కులాలను, షెడ్యూల్డు తెగలను, మైనారిటీలను ఈ ప్రభుత్వం నిర్లక్ష పరిచింది అనేటటువంటి భావన చాలా మందికి రావడం జరిగింది. అలానే ఫిజికల్ హ్యాండిక్యాప్డ్ ఎవ్వరైతే వున్నారో, వాళ్లందరూ కూడా ఇవాళ ఆందోళన చేసేటటువంటి పరిస్థితి వుంది. దీన్ని ఒక్క సారిగా బ్రాకెటుగా కొట్టిపారేయకండి. మీరు అందరూ ఎంతవరకు నిజాలు వున్నాయని ఆలోచన చేయండి. ఇవాళ అందులో కూడా మీరు చేసినటువంటి అలోకేషన్స్ చాలా తక్కువగా వున్నాయి. పర్సంటేజిల ప్రకారం ఇవాళ బి.సి.లు 52% వున్నారని అంచనా వేస్తున్నాం . కాని దాని ప్రకారం గాకుండా మీరు దానికి అలాట్‌మెంట్ at least reasonable allotment చేసేటటువంటి పరిస్థితి లేదు. గతంలో నాలుగు సంవత్సరాలల్లో కూడా వాళ్లకు అన్యాయం జరిగింది. ఈ సంవత్సరం అయినా న్యాయం చేయండి. ఆ గిరిజన సంక్షేమము అవ్వనివ్వండి. మిగిలినటువంటి షెడ్యూల్డు కులాల సంక్షేమం అవ్వనివ్వండి, వెనుకబడిన కులాల సంకేమమువ్వనివ్వండి, వీళ్లందరికి కూడా తగినటువంటి నిధులు కేటాయించాలి . అంతే కాదు. నిధులను కేటాయించడంతో సరిపోదు. దాన్ని ఖర్చు పెట్టడం లేదు. మీ అధికారులుఅవ్వనివ్వండి, మంత్రి అవ్వనివ్వండి, క్రింది స్థాయిలో మీరు కేటాయించిన నిధులను ఖర్చు పెట్టలేని స్థితిలో వుంటే దాన్ని మీరు ఎప్పుడైనా రివ్యూ చేస్తున్నారా అని అడుగుతున్నాను. దాన్ని సకాలంలో రివ్యూ చేసి ఎందుకు మీరు ఖర్చు పెట్టడం లేదని రివ్యూ చేసి దాన్ని ఆ సంక్షేమ నిధులకు ఖర్చు పెట్టెటువంటి పరిస్థితి వస్తే, ఇది కొంతవరకు ఆశలు కల్గే పరిస్థితి రావడం జరుగుతుంది. ముఖ్యంగా విద్యార్థులెవరైతే వున్నారో, గతంలో వెనుకబడిన విద్యార్థులకు సుమారు రెండు వందల

కోట్ల రూపాయలు స్కాలర్‌షిప్పులు చెల్లించలేదు. వారందరికి బకాయిలు ఉండడం జరిగిపోయింది. ఆనాడు మీరు అందరికి తప్పని సరిగా స్కాలర్‌షిప్పులు ఇస్తారని ఆశించాం . వెనుకబడిన కులాలకు అందరికి కూడాను. కాని ఇవాళ మీరు దాన్ని సవరించుకున్నారు. last time question వేసి కౌన్సిల్ సమావేశాల్లో కూడా అడిగి డిమాండ్ చేశాము. ముఖ్య మంత్రి గారిని, సార్, రెండు వందల కోట్ల రూపాయలకు దగ్గర, దగ్గర అరియర్స్ వున్నాయి. వాటిని చెల్లించండి అని అడుగడం జరిగింది. ఆనాడు కూడా మీరు స్పందించలేదు. ఇవాళైనా కూడా మిమ్ములను మేము అడుగుతున్నాం . ఆ పాత బకాయిలను దయచేసి చెల్లించడానికి మీరు ప్రొవిజన్ పెట్టండని కోరుతున్నాం . అంతేగాకుండా ఎవరైతే వెనుకబడిన కులాలుగాని, షెడ్యూల్డు కులాలుగాని, షెడ్యూల్డు తెగలుగాని, మిగితా ఎవరైతే వున్నారో, వారిలో eligible persons అందరికి కూడా, without any selection, అర్హులైనటువంటి పేద విద్యార్థులందరికి కూడా మీరు స్కాలర్‌షిప్పులు ఇచ్చేటటువంటి పద్ధతిని తీసుకురావల్సిందిగా మిమ్మ లను కోరుతున్నాను. అధ్యక్షా, చాలా సంతోషం . మరి ఇవాళ ఈ నా ఉపన్యాసానికి ముఖ్య మంత్రి గారు కూడా వచ్చారు. వారు అన్నిటికి కూడా టోటల్‌గా కొట్టిపారేసేటటువంటి విధానం గాకుండా, దయచేసి ముఖ్యమంత్రిగా విధానాలనుకొంచెం మార్చుకోవల్సిందిగా కోరుతున్నాం . నవ్వే సమాధానంగా కాదు. నవ్వే సింగారం అందులో ఏ మాత్రం అభ్యంతరం లేదు. కాని అదే మన సమాధానం కారాదు. బ్రిటీష్ గవర్నమెంటులో కూడా అపోజిషన్ పార్టీలకు చాలా విలువ వుండేటటువంటి పరిస్థితి ఉంది. అపోజిషన్ పార్టీలు ఎందుకుంటున్నాయి? వారు point out చేసేటటువంటి విషయాల్ని గమనించి మనం రెక్టిఫై చేసుకునేటటువంటి విధానం మనకు వుంది. దానిని మీరు వినియోగించుకుంటే మంచిది. చంద్రబాబునాయుడు గారు చెప్పారు కాబట్టి నేను నమ్మను, దాడి వీరభద్రరావు చెబుతున్నాడు కాబ ట్టి నేను నమ్మను అనేటటువంటి పరిస్థితికి వస్తే, నష్టపోయేది మేము కాదు, మీరే నని తెలియపరుస్తున్నాను. దాని వల్ల నష్టాన్ని భరించేది మీరే. అందుచేత తప్పని సరిగా విమర్శలని మాత్రం స్పష్టంగా మీరు కాగ్నిజెన్స్ లోకి తీసుకోవాలని కోరుతున్నాను. మా ఆరోపణలపై విచారణ చేయవలసినదిగా కోరుతున్నాను. ప్రజలకు న్యాయం చేయవల్సినదిగా కోరుతున్నాను. ధన దుర్వినియోగం జరుగకుండా ఈ రాష్ట్ర సంపదను కాపాడవల్సిందిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

Mr. Chairman: Now the House is adjourned to meet again at 10.00 A.M. tomorrow.

(The House then adjourned at 1.30 P.M. to meet again at 10.00 A.M. on Thursday, the 28th of February, 2008).